ఈనాడు
వికారాబాద్

ఆదివారం 7 జనవరి 2018 | 16 పేజీలు



క్రీడోత్సాహం..!

స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా తాండూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అఖిల భారత విద్యార్థి పరిషత్, రవిశంకర్ స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడాకారులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచారు.

– న్యూస్‌టుడే, తాండూరు

ఇక కాలుష్య భూతం పరారు

- ☛ త్వరలో దుమ్ము, ధూళికి రాంరాం
- ☛ తాండూరులో రూ.110 కోట్లతో రోడ్ల పనులు

అత్యధిక కాలుష్యంతో సతమతం అవుతున్న దేశ రాజధాని దిల్లీని మించిన కాలుష్యం వికారాబాద్ జిల్లాలో వాణిజ్య పట్టణమైన తాండూరులో తరచూ నమోదవుతోంది. పురపాలక సంఘానికి సమీపంలో సిమెంటు కర్మాగారాలు ఉండటం, ప్రతిరోజూ దాదాపు ఇరవై వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుండటం, చెత్తను కాలుస్తుండటంతో వాతావరణం పాడవుతోంది. తొలుత వాహనాల నుంచి విముక్తి కలిగించడానికి ప్రభుత్వం ఏకంగా రూ.110 కోట్లతో మూడు ప్రత్యామ్నాయ రోడ్లను నిర్మించనుంది. వీటిలో రెండింటికి ఇప్పటికే టెండర్లు పూర్తవగా... మూడో దానికి నిధుల మంజూరు లభించింది. ఇవీ వివరాలు...



పూర్తిగా సిమెంటుతో నిర్మించనున్న తాండూరులో తారు రోడ్డు ఇదే

న్యూస్‌టుడే, తాండూరు

వికారాబాద్, కొడంగల్, కోట్‌పల్లిలను ముంబయి, బెంగళూరు జాతీయ రహదారులకు అనుసంధానం చేసే రోడ్లు తాండూరు పట్టణం మీదుగా వెళుతున్నాయి. ఈ రోడ్లపై ప్రతిరోజు సుమారు పది వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అన్నీ పట్టణం మీది నుంచే ప్రయాణిస్తుండటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. ఇవి చాలవన్నట్లు పట్టణంలో అన్నిర కాల వాహనాలు కూడా 15 వేల వరకు ట్రిప్పులు తిరుగుతుంటాయి. ఇలా వాహనాల తాకిడి అధికమవడంతో ప్రధాన రోడ్ల వెంట ఉండే దుమ్ము గాలిలో విపరీతంగా కలుస్తోంది. ధూళి రేణువుల కారణంగా వాతావరణ కాలుష్యం పెరుగుతోంది. ఫలితంగా తాండూరు పట్టణ ప్రజలు ఊపిరితిత్తులు, చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. ఈ సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.78 కోట్ల వ్యయంతో ప్రతిష్ఠాత్మకంగా 12 కిలోమీటర్ల పొడవైన బైపాస్ రోడ్డును నిర్మించేందుకు సమ్మతించి, టెండరు ప్రక్రియ సైతం పూర్తి చేసింది. కొడంగల్ రోడ్డు మార్గంలోని యాలాల మండలం రసూల్‌పూర్, కోకట్, రాజీవ్ స్వగృహ, తాండూరు మండలం అంతారం, గౌతాపూర్, అంతారంతండా, చెంగోల్ గ్రామాల మీదుగా ఈ బైపాస్ రోడ్డును వేస్తారు. దీనికి 2017 ఫిబ్రవరి 4న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. రోడ్డు నిర్మాణం కారణంగా 99.28 ఎకరాల భూములు కోల్పోనున్న రైతులకు ప్రభుత్వం ఇప్పటికే పరిహారం ప్రకటించింది. పనులు దక్కించుకున్న గుత్తేదారు ఈఏడాది వేసవిలో పనులు చేపట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పనులు ప్రారంభమైన నాటి నుంచి 18 నెలల్లో పూర్తి చేయాలి. నిర్మాణం పూర్తయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్య, కాలుష్యం తగ్గుముఖం పట్టనున్నాయి.

సిమెంట్ రోడ్డుకు రూ.7.50 కోట్లు

తాండూరు పట్టణంలో స్థానిక పోలీస్ ఠాణా నుంచి చందుమహారాజ్ విగ్రహం వరకు రూ.7.50 కోట్ల వ్యయంతో కిలోమీటరు పొడవున 80 అడుగుల వెడల్పుతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి టెండరు పూర్తయింది. వర్షాలు కురిసిన ప్రతిసారీ ఈ తారురోడ్డుపై అడుగులోతు నీళ్లు నిలిచేవి. ఫలితంగా చాలాచోట్ల గుంతలు పడేవి. సంబంధిత శాఖ సిబ్బంది స్పందించి బాగు చేసేవరకు వాహనదారులు నానా అవస్థలు పడేవారు. పలుమార్లు ప్రమాదాల బారిన పడేవారు. పట్టణంలో ఇది ప్రధాన రోడ్డు కావడంతో శీతాకాలం, వేసవి కాలాల్లో భారీ వాహనాల రాకపోకలతో దుమ్ములేచి వాతావరణ కలుషితం అవుతోంది. సమస్యను పరిష్కరించడానికి ప్రస్తుతం 40 అడుగుల వెడల్పుతో ఉన్న రోడ్డును 80 అడుగులకు వెడల్పు చేసి విస్తరించనున్నారు. ఏకంగా రెండు దశాబ్దాల వరకు రోడ్డు కుంగిపోకుండా మొత్తం సిమెంటుతో రోడ్డును పక్కాగా నిర్మించనున్నారు. మధ్యలో విభాగినులు, పూలమొక్కలు, ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేయనున్నారు. రోడ్డు పనులు వేసవిలో ప్రారంభం కానున్నాయి. వర్షాకాలంలోపు వాహనదారులకు ఈ రహదారి అందుబాటులోకి రానుంది.

జిన్‌గుర్తి-తట్టేపల్లి రోడ్డుకు రూ.25 కోట్లు

తాండూరు మండలం జిన్‌గుర్తి క్రాస్ రోడ్డు నుంచి పెద్దేముల్ మండలం తట్టేపల్లి వరకు ఉన్న 25 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25 కోట్లను మంజూరు చేసింది. తాజా ఉత్తర్వుల నేపథ్యంలో రోడ్లు, భవనాల శాఖ ఇంజినీర్లు రోడ్డు పొడవునా ఎక్కడెక్కడ కల్వర్టుల నిర్మించాలి. ఎంత మందం ఉండాలనే వివరాలు, వ్యయ అంచనాలతో కూడిన సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించే పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ రహదారి ..మిగతా 7లో

ప్రయాణ ప్రాంగణాల్లో వసతులు



ప్రసంగిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, వేదికపై పాలనాధికారి ఒమర్‌జలీల్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తదితరులు

పరిగి, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈమేరకు ఆర్టీసీ అభివృద్ధి నిధులు నుంచి వచ్చిన రూ.28.58 లక్షలు, ఎమ్మెల్యే ఏసీడీపీ నుంచి రూ.28.58 లక్షలతో ఇస్తున్న పరిగి ప్రయాణ ప్రాంగణం విస్తరణ, అభివృద్ధి పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్ డిపోలు ఉండగా 93 లక్షల మంది ప్రయాణికులు నిత్యం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారన్నారు. రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా బడ్జెట్లో రూ.1000 కోట్లు కేటాయించిందన్నారు. పరిగిలో ఆర్టీసీ దుకాణ సముదాయాలను పేదలకే అప్పగిస్తామని హామీ ఇచ్చారు. సంక్రాంతి తర్వాత పరిగిలోని 220 కేవీ విద్యుత్తు ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ... పరిగి ప్రాంతంలో రైతులు పండించిన ..మిగతా 7లో

ఈతరం క్లబ్

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో మంచి వక్తగా మారండి!.. ప్రత్యేక శిక్షణ ... వివరాలు 3లో

నమోదైతేనే శాలసిద్ధి

- ప్రభుత్వ పాఠశాలలకు గుర్తింపు
- 10 వరకు గడువు పొడిగింపు



బురాన్‌పూర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాల

న్యూస్‌టుడే, బొంరాస్‌పేట

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే క్రమంలో స్థానిక అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, బోధనను మరింత మెరుగుపరిచేందుకు 'శాలసిద్ధి' పథకానికి కేంద్రం శ్రీకారం చుట్టింది. పాఠశాలల్లోని స్థితిగతులను పక్కాగా గుర్తించి అందుకు తగ్గట్లుగా నిధులివ్వడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. మొదట డిసెంబరు 31 వరకు వెబ్‌సైట్‌లో పాఠశాల వివరాలు నమోదు చేయటానికి గడువు విధించారు. వివిధ కారణాలతో ఇప్పటికీ నమోదు చేసుకోని వారిని దృష్టిలో పెట్టుకున్న ఉన్నతాధికారులు ఈనెల 10వ తేదీ వరకు గడువును పొడిగించారు. పాఠశాలలకు సంబంధించిన పూర్తిస్థాయి సమాచారాన్ని యూ-డైస్ ద్వారా వెబ్‌సైట్‌లో నమోదు చేస్తే దాని ఆధారంగా నిధులు మంజూరుచేసే విధానం తీసుకొస్తున్నారు. ఇప్పటివరకు పాఠశాల నుంచి వచ్చిన సమాచారంతో మండలస్థాయి, మండలాల నుంచి అందిన సమాచారంతో జిల్లాస్థాయిలో విద్యా సమగ్ర సమాచారం రూపొందించేవారు. ఇకపై 'శాలసిద్ధి'ని అమలు చేయటానికి అధికారులు జిల్లాస్థాయిలో ఇప్పటికే ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని 18 మండలాల్లో 748 ప్రాథమిక, 118 ప్రాథమికోన్నత, 154 ఉన్నత పాఠశాలలుండగా ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక, ప్రైవేట్ పాఠశాలల్లో సైతం అమలు చేయటానికి నిర్ణయించారు. గదుల కొరత, తాగునీరు, ప్రహరీలు, వంటగది ఇలాంటి సమస్యలను పాఠశాల కొచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులకు అడుగుతున్నా నిధులు మంజూరు కావటంలేదని విద్యాకమిటీల సభ్యులు, ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితులకు ప్రభుత్వం స్వస్తి పలికి ప్రాధాన్యతా క్రమంలో సదుపాయాలు కల్పించడానికి కేంద్రప్రభుత్వం కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది.

నమోదు లేకుంటే నిధులకు గండం

- బొంరాస్‌పేట మండలంలో 80 పాఠశాలలు ఉండగా 61 పాఠశాలల వివరాలను 'శాలసిద్ధి'లో నమోదు చేశారు. పదింటి సమాచారం ప్రోగ్రెస్‌లో ఉండగా తొమ్మిది పాఠశాలల సమాచారం నమోదు ప్రారంభించలేరు.
- కుల్కచర్ల మండలంలో 103 పాఠశాలలుండగా 73 పాఠశాలల సమాచారం ..మిగతా 7లో

వీధికో దుకాణం.. కోరినంత మద్యం

మర్పల్లి, మోమిన్‌పేట, వికారాబాద్ గ్రామీణ, న్యూస్‌టుడే:

★ మోమిన్‌పేట మండలం ఎన్కతల గ్రామంలో అయిదు మద్యం దుకాణాలు ఉన్నాయి. ఆ గ్రామంలో రాత్రి పగలు తేడా లేకుండా మద్యం విక్రయిస్తూ ఉంటారు. మండలంలో ఏ గ్రామంలో రాత్రి వేళలో దొరకకున్నా ఆ గ్రామంలో ఉంటుందని మద్యం ప్రియులకు తెలుసు. అందుకే అర్ధరాత్రి అయినా ఆ గ్రామానికి వెళ్లి మద్యం తాగుతారు.

★ ఆరు నెలల క్రితం మోమిన్‌పేట మండలానికి చెందిన ముగ్గురు మద్యం తాగి పొరుగు గ్రామం బూర్గుపల్లి నుంచి ద్విచక్రవాహనంపై వస్తున్నారు. ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొని ముగ్గురూ మృతి చెందారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ముగ్గురు యువకులు తిరిగి రాని లోకాలకు వెళ్లడం వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది.

★ రెండు నెలల క్రితం బూచన్‌పల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు పని నిమిత్తం మర్పల్లికి వెళ్లారు. ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో రావులపల్లి గ్రామానికి చెందిన ఓ ఆటో చోదకుడు మద్యం తాగి ఎదురుగా వస్తున్న యువకుడి ఢీకొట్టాడు. దీంతో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. వైద్యానికి రూ.4 లక్షలు ఖర్చు అయ్యాయి. యువకుడి కుటుంబం అప్పుల ఊబిలో కూరుకుపోయింది.

గ్రామాల్లో మద్యం అక్రమ విక్రయాలు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. అధికారుల పర్యవేక్షణ, పోలీసుల తనిఖీలు లేక గొలుసు దుకాణాల్లో మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మేస్తున్నారు. అబ్కారీ పోలీసుల కన్నుసైగల్లోనే ఈ గొలుసు దుకాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో పోలీసులు దాడులు చేసి గొలుసు దుకాణాల నిర్వాహకులపై కేసులు నమోదు చేసి బైండోవర్ చేసే వారు. గత కొన్ని నెలలుగా పోలీసులు ఆయా దుకాణాల వైపు కన్నెత్తి చూడటం లేదు. వికారాబాద్ నియోజకవర్గంలోని వికారాబాద్, ధారూర్, మర్పల్లి, మోమిన్‌పేట, బంట్వారం, కోట్‌పల్లి మండలాల్లోని మద్యపానం నిషేధించిన గ్రామాలు మినహా మిగతా గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోంది. గ్రామాల్లో గొలుసు దుకాణాలను దర్జాగా ఏర్పాటు చేసి ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాల్లో మాత్రమే మద్యం విక్రయించాలి. అయితే అబ్కారీ, పోలీసులు మామూళ్లకు అలవాటు పడి గొలుసు దుకాణాలను పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.



వీధి వీధినా..

వికారాబాద్ నియోజకవర్గంలో మోమిన్‌పేట, మర్పల్లిల్లో రెండేసి, ధారూర్, బంట్వారం, కోటపల్లి ల్లో ఒక్కో మద్యం దుకాణాలు న్నాయి. వీటి పరిధిలో ఏకంగా 200 పైగా గొలుసు దుకాణాలు కొనసాగుతున్నాయి. వికారాబాద్- 36, బంట్వారం - 22, మర్పల్లి - 39, కోటపల్లి - 35, ధారూర్ - 45, మోమిన్‌పేటలో 35 పైగా గొలుసు దుకాణాలు ఉన్నాయి. ఆయా గొలుసు దుకాణాల్లో ఒక్కో బీరు సీసాకు రూ.10, క్వార్టర్ సీసాకు రూ.10 నుంచి రూ.15 వరకు అదనంగా తీసుకుంటున్నారు. మద్యం విక్రయదారులు రోజుకు రూ.500 నుంచి 1000 వరకు ఆర్జిస్తుండటంతో గ్రామాల్లో పుట్టగొడుగుల్లా అక్రమ మద్యం దుకాణాలు వెలుస్తున్నాయి. ఇంటి పక్కనే మద్యం దొరుకుతుండడంతో బానిసలుగా మారుతున్న వారి కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాయి. ఆయా కుటుంబాల్లో తరచూ గొడవలు చోటుచేసుకుంటున్నాయి. అబ్కారీ, పోలీసులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎక్కడికక్కడ కూర్చోబెట్టి..

గ్రామాల్లో ఎక్కడ పడితే సిట్టింగ్ రూంలు అనధికారికంగా కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల పోలీసులు ఏకంగా వైన్స్ సిట్టింగ్ రూంల వద్ద వాహనాలు తనిఖీ చేసి, బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు చేసి కేసులు చేస్తున్నారు. దీంతో మందుబాబులు ప్రధాన మద్యం దుకాణాలను వదిలి గ్రామాల బాట పడుతున్నారు. కొత్త మద్యం పాలసీ ప్రకారం మద్యం విక్రయాలకు అనేక నిబంధనలున్నాయి. ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు చేపట్టాలి. నిల్వ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలి. కంప్యూటరైజ్ స్కానింగ్ చేయాల్సి ఉంటుంది. దీంతో ఏ

- ఇష్టారాజ్యంగా విక్రయాలు
- పట్టించుకోని అబ్కారీ, పోలీసులు
- ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

రకం ఎక్కడి నుంచి ఎంత మొత్తంలో విక్రయించిదీ తెలుసుకునే అవకాశం ఉంటుంది. పెద్దమొత్తంలో ఒకేసారి మద్యం విక్రయాలు చేస్తే సంబంధిత దుకాణంపై నిఘా ఉంచుతారు. అయితే జిల్లాలో ఈ నిబంధనలేవీ పట్టించుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. మద్యం గొలుసు దుకాణాల్లో మద్యంతో పాటు నీటి ప్యాకెట్లు, ప్లాస్టిక్ గ్లాసులు సైతం విక్రయిస్తూ అక్కడే మద్యం తాగేలా ప్రోత్సహిస్తున్నారని వాపోతున్నారు.

వాహనాలపై హల్‌చల్..

గ్రామాల్లో మద్యం విక్రయాల ప్రభావం యువతపై ఎక్కువగా ఉంటోంది. అవకాశం చిక్కినప్పుడల్లా మద్యం తాగి ద్విచక్రవాహనాలపై హల్‌చల్ చేస్తున్నారు. ఇది వారి ప్రాణాలకే కాకుండా ఇతరులకు ప్రమాదంగా మారుతోంది. పోకిరీల చేష్టలతో చిన్నారులు, మహిళలు రోడ్డుపైకి రావాలంటేనే జంకుతున్నారు. చదువులపై దృష్టి పెట్టాల్సిన యువత విందుల పేరుతో విచ్చలవిడిగా మద్యం తాగి బానిసలుగా మారుతున్నారని గ్రామాల్లో ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం

-వర ప్రసాద్, సూపరింటెండెంట్, అబ్కారీ శాఖ

జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా గొలుసు దుకాణాలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చు. మాకు ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత దుకాణంలో తనిఖీలు నిర్వహించి మద్యం విక్రయించినట్లు తేలితే చర్యలు తీసుకుంటాం. అనుమతి లేకుండా సిట్టింగ్ ఏర్పాటు చేయకూడదు. దీనిపై దృష్టి సారిస్తాం.

మా దృష్టికి రాలేదు

- కిష్టయ్య, సీఐ, అబ్కారీ, మర్పల్లి

మద్యం గొలుసు దుకాణాలకు జిల్లాలో ఎక్కడా అనుమతి లేదు. అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తాం. గ్రామాల్లో గొలుసు దుకాణాలు ఉన్నట్లు ఫిర్యాదులు ఏమీ అందలేదు.

పెళ్లి సంబంధాలు వెతుకుతున్నారా...

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వధూవరుల ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం నేడు



ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అన్ని కులాల అవివాహితులైన యువతీ, యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తిగల యువతీ/యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకొనేందుకు 07వ తేదీ ఆదివారం ఉదయం 9 గం॥ ల నుంచి సాయంత్రం 5 గం॥ ల వరకు దిగువ చిరునామాలో సంప్రదించగలరు.

★ **చిక్కడపల్లి** : ఈనాడు కార్యాలయం, 1వ అంతస్తు, దత్తసాయి కాంప్లెక్స్, సప్తగిరి థియేటర్ ఎదురుగా, ఫోన్ : 9121178841, 040-49051234. ★ **తార్నాక** : ప్లాట్ నెం. 203, 2వ అంతస్తు, పావని అనసూయ కాంప్లెక్స్, సుదర్శన్ రెడ్డి స్వీట్ హౌజ్ దగ్గర, హుడా కాంప్లెక్స్ ఎదురుగా, ఫోన్ : 8008426161, 040-27017789. ★ **దిల్‌సుఖ్‌నగర్** : ఈనాడు ఆఫీస్, 1-71/2, ప్లాట్ నెం. 21, 1వ అంతస్తు, భావన బిల్డింగ్, జి.వి.ఆర్. హస్పిటల్ ప్రక్కన, చైతన్యపురి, ఫోన్ : 9000257146. ★ **అమీర్‌పేట్** : షాప్ నెం. 13, 1వ అంతస్తు, యాసిన్ కాంప్లెక్స్, మార్గదర్శి చిట్‌ఫండ్ బిల్డింగ్ ఎదురుగా, ఫోన్ : 8008550137.

★ రిజిస్ట్రేషన్ కోసం వచ్చునప్పుడు వధువు/వరుడు Biodata, ID Proof (Aadhar / Passport / Driving Licence / Voter ID) & Photo వెంట తీసుకురాగలరు లేదా మా WhatsApp Number : 8008550212 కు పంపగలరు. ★ నిరంతరం ప్రత్యక్ష సేవలు, సమాచారం కోరువారికి నిర్ణీత రుసుంతో ప్యాకేజీలు లభ్యమవుతాయి. ★ రిజిస్ట్రేషన్లు ఆన్‌లైన్‌లోనూ చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

హన్మాపూర్ సర్పంచి అరెస్టు

పెద్దేముల్, న్యూస్‌టుడే: గ్రామంలో పంచాయతీ పెట్టి ఓ యువకుడి మరణానికి కారణమయ్యారనే ఆరోపణలపై హన్మాపూర్ గ్రామ పంచాయతీ లొంక నర్సిములును పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గత నెలలో అశోక్ అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆయన అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమించారు. వీరి ప్రేమను కుటుంబ సభ్యులు అంగీకరించలేదు. దీంతో గ్రామంలో పంచాయతీ నిర్వహించారు. రూ.2 లక్షలు లేదా రెండు ఎకరాల పొలం అమ్మాయి వారికి ఇవ్వాలని సర్పంచి ఒత్తిడి తెచ్చారు. దీంతో ఏం చేయాలో అర్థంకాక యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని అన్న రమాకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీఎస్పీ రామచంద్రుడు కేసు నమోదు చేసి విచారణ జరిపారు. శనివారం సర్పంచి నర్సింలుతో పాటు రాములు అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



నర్సిములును అరెస్టు చేస్తున్న పోలీసులు

గీత దాటితే.. జరిమానా..!

వికారాబాద్, న్యూస్‌టుడే: పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, సిగ్నళ్ల దగ్గర ఏర్పాటు చేసిన గీతలను అతిక్రమించిన వాహనదారులకు జరిమానా విధిస్తామని వికారాబాద్ పట్టణ పోలీసు వలయాధికారి మాగంటి వెంకటరామయ్య స్పష్టం చేశారు. శనివారం మధ్యాహ్నం పట్టణంలోని బీజేఆర్ చౌరస్తా కూడలిలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఎర్రలైటు వెలిగితే వాహనాలు ఆగేలా గీతలను ఆయన ఎస్ఐ సురేష్‌తో కలిసి వేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రమాదాలను నియంత్రించడంతో పాటు సాఫీగా ప్రయాణం కొనసాగేలా చూడటానికే సిగ్నళ్లు ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలు పాటించడం వాహనదారులు అలవర్చుకోవాలన్నారు. చౌరస్తాల వద్ద ఎర్రలైటు వెలిగినా వాహనదారులు ఖాతరు చేయకుండా వెళ్తున్నారని, ఇకపై ఇలాంటి ఉల్లంఘనలు కుదరదని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనం సంఖ్య నమోదు చేసుకొని చలాన్ ఇంటి చిరునామాకు పంపిస్తామన్నారు. సిగ్నళ్ల వద్ద పోలీసులను ఏర్పాటు చేసి నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారుల చిత్రాలను తీయిస్తామని, రెండోసారి ఉల్లంఘనకు పాల్పడితే చోదక అనుమతి రద్దుకు సిఫార్సు చేస్తామన్నారు. వాహనాలను ఇతరులకు ఇచ్చేటప్పుడు ట్రాఫిక్‌కు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పాలన్నారు. లేకుంటే వారు చేసిన పొరపాట్లకు జరిమానాలను వాహన యజమానులు చెల్లించాల్సి వస్తుందన్నారు. ఇన్నాళ్లు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం నడుచుకునేలా అవగాహన కోసం అవకాశమిచ్చామని, ఇకపై ప్రతి సిగ్నల్ దగ్గర నిశితంగా గమనించి నిబంధనలు అతిక్రమించిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. అధిక వేగం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలను కట్టడి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చరవాణిలో మాట్లాడుతూ వాహనం నడపడం, ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించకపోవడం వంటి వాటికి జరిమానాలు తప్పవని పేర్కొన్నారు.



బీజేఆర్ చౌరస్తాలో..

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలి

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులందరికీ కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సాయిబాబా ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో సుందరయ్య కళానిలయం ఎదుట తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభలు ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు జరిగే మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన మున్సిపల్ కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ... ఈఎస్ఐ, పీఎఫ్‌లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండు చేశారు. 2015 సంవత్సరంలో కార్మికుల హక్కుల సమ్మెలో పాల్గొన్న 1600 మందికి నిలిపివేసిన నాలుగు నెలల వేతనాలు చెల్లించాలన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాడే కార్మిక సంఘాల నేతలపై ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఖమర్ అలీ అధ్యక్షత వహించగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సీఐటీయూ రాష్ట్ర, నగర అధ్యక్షుడు జె.వెంకటేష్, ఎస్. రమ, చుక్కా రాములు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాయిబాబా

- కూరగాయల ధరలపై సర్కారు దృష్టి
- సాగు తీరుతెన్నులను పరిశీలిస్తున్న వైనం
- ప్రతి వారం వివరాలతో నివేదిక


పందిరి విధానంలో కాకర సాగు

ఎందుకిలా అవుతోంది..!!

న్యూస్‌టుడే, వికారాబాద్ కలెక్టరేట్

ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి రైతులు పంటలు పండిస్తున్నారు. బ్యాంకర్ల రుణాలు ఇవ్వకపోయినా అప్పులు చేసి పెట్టుబడి పెడుతున్నారు. దిగుబడి చేతికి వచ్చేసరికి మాత్రం నష్టాలు తప్పడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభిస్తుందనే నమ్మకం ఉండటం లేదు. విపణిలో ఆశించిన స్థాయిలో ధర లేకపోవడంతో చేసిన అప్పులు తీర్చలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. దిగుబడులు ఒక్కసారిగా విపణికి వచ్చినప్పుడు ధరలు తగ్గడం, దిగుబడి తక్కువగా ఉన్నప్పుడు ధరలు పెరగడం సర్వసాధారణం అయింది. దీంతో రైతుల శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదు. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి సారించింది. రైతులు ఏ పంటలు పండిస్తున్నారు, ఎంతెంత దిగుబడులు సాధిస్తున్నారు, అందరూ ఒకే పంట పండిస్తున్నా.. ఇలా పలు అంశాలపై ఆరా తీస్తోంది. ఈ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం.

పెరిగిన కూరగాయల వినియోగం

వికారాబాద్ జిల్లాలో వికారాబాద్, నవాబుపేట, తాండూరు, పరిగి, పెద్దేముల్, మోమిన్‌పేట మండలాల్లో కూరగాయల సాగు అధికంగా ఉంటుంది. కొంతమంది సంప్రదాయ పంటలతో పాటు కూరగాయలు సాగు చేస్తున్నారు. జిల్లాలోని 18 మండలాల్లోని రైతులు స్థానికంగా నిర్వహించే సంతల్లో కూరగాయలు విక్రయించడంతో పాటు రాష్ట్ర రాజధానిలోని రైతు బజార్లకు తరలించి భారీ మొత్తంలో కూరగాయలు విక్రయిస్తుంటారు. నగర జనాభాకు అవసరమైన కూరగాయల్లో 80 శాతం ఉమ్మడి రంగారెడ్డి ప్రాంతంలోనే పండిస్తుంటారు. ఏటా ఖరీఫ్ సీజన్‌లో నిత్యం 660-780 టన్నులు, యాసంగిలో 1400-2000టన్నుల వరకు జిల్లా నుంచి కూరగాయలు హైదరాబాద్‌కు చేరుతుంటాయి. కూకట్‌పల్లి, మూసాపేట, బోయిన్‌పల్లి, ఎర్రగడ్డ విపణుల్లో విక్రయిస్తుంటారు. వికారాబాద్ జిల్లా కేంద్రం ఏర్పాటుకావడంతో జిల్లాలో సైతం జనాభా క్రమేణా పెరుగుతోంది. దీంతో ఇక్కడా కూరగాయల అవసరాలు అధికమవుతుంది. దీంతో జిల్లాలో పెద్దఎత్తున కూరగాయల సాగు పెంచాలని అధికారులు భావిస్తున్నారు.


పంటలను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారులు


తరలించేందుకు సిద్ధంగా టామాట

జిల్లాలో ప్రధాన కూరగాయల సాగు (ఎకరాల్లో) ఇలా..

రకం	ఖరీఫ్	రబీ
ఉల్లి	552	738
ఆలుగడ్డ	--	350
టమాటా	1,298	97

ప్రతి వారం సమాచారం నివేదిక

జిల్లాలోని వికారాబాద్, పరిగి, తాండూరు నియోజకవర్గాల్లోని వివిధ మండలాల్లో ఖరీఫ్‌లో 1755 ఎకరాల్లో, యాసంగిలో 37వేల ఎకరాల్లో కూరగాయలు సాగు చేస్తుంటారు. సాధారణంగా టమాట, ఆలు, ఉల్లి తదితర రకాల్లో హెచ్చు తగ్గులు అధికంగా ఉంటున్నాయి. వీటినే అత్యధికంగా ప్రజలు నిత్యం వినియోగిస్తుంటారు. నెల రోజుల పాటు వీటి ధరలు ఆకాశాన్నంటుతాయి. దీంతో ధరలు బాగా ఉన్నాయని రైతులు ఆయా పంటల సాగుకు ప్రాధాన్యం ఇస్తారు. దిగుబడి చేతికంది మార్కెట్‌కు తెచ్చే సరికి ధరలు పడిపోతున్నాయి. దీంతో కొన్ని సందర్భాల్లో పండించిన కూరగాయలను పొలాల్లోనే వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఆయా పంటల సాగుకు సంబంధించిన వివరాలను ప్రతి వారం నివేదికలు పంపాలని ఉద్యానవన అధికారులకు ఉద్యాన కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయి. ప్రతి వారం ఈ మూడు పంటలకు సంబంధించిన వివరాలను జిల్లా కమిషనర్ కార్యాలయానికి పంపుతున్నారు. ఈ నివేదికల ఆధారంగా పంట ఉత్పత్తులు, ధరల ఏ విధంగా ఉంటాయో సమాచారానికి మార్గం సులభం కానుంది. ఇందుకు అనుగుణంగా రైతులు, వినియోగదారులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

రైతులకు అవగాహనతోనే మేలు

పంటల సాగు విషయంలో రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం అవుతోంది. ఏ సమయంలో ఏ రకం వేస్తే ఆశించిన లాభాలు వస్తాయో రైతులకు తెలియడం లేదని ఉద్యాన శాఖ అధికారులు పేర్కొంటున్నారు. రైతులందరూ ఒకే సారి ఒకే రకం పంటలను సాగు చేయడం వల్ల దిగబడులు విపణిని ముంచెత్తి ధర తగ్గిపోతోంది. ఒకేసారి విపణి వచ్చే దిగుబడులు తగ్గి ధరలు పెరిగిపోతున్నాయని పేర్కొంటున్నారు. ఇలాంటి విషయంలో రైతులకు గుర్తించేలా సంబంధిత అధికారులు ముందుగానే చర్యలు తీసుకోవడం ద్వారా రైతులకు మేలు కలుగుతుంది. వారికి ఉన్న పొలాల్లో కూరగాయలను ఓ క్రమ పద్ధతిలో పండిస్తే లాభం ఉంటుందని చెబుతున్నారు.

నివేదికలు పంపుతున్నాం

– సంజేయ్‌కుమార్, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి

జిల్లాలో కూరగాయల పంటల సాగు వివరాలను ప్రతి వారం ఉద్యాన కమిషనర్ కార్యాలయానికి పంపుతున్నాం. రైతులు మెరుగైన దిగుబడి సాధించేందుకు తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నాం. ఒక గ్రామంలో ఒకే పంట కాకుండా వివిధ పంటలు సాగు చేయడం ద్వారా మంచి లాభాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఈ విషయంపై అవగాహన కల్పిస్తున్నాం.


పని ప్రాంతంలో ఉయ్యాల వద్ద తల్లి

ఇటు బాధ్యత.. అటు పని..!

పని చేయకపోతే కడుపు నిండదు... మరోవైపు కన్న కొడుకునూ కంటికి రెప్పలా కాపాడుకోవాలి. ఈ రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు మహిళా కూలీలు. బషీరాబాద్ మండలం జీవన్గీ వంతెన నిర్మాణ పనుల్లో 12 మంది మహిళలు పిల్లర్ల నిర్మాణ పనులు చేస్తున్నారు. కొందరు క్రేన్ నడపడంతో పాటు వివిధ పనుల్లో నిమగ్నమవుతున్నారు. నల్గొండ జిల్లా నుంచి వచ్చిన ఈ మహిళలు తమ పిల్లలను ఇలా క్రేన్ వెనుక చీరతో ఉయ్యాల కట్టి నిద్రపుచ్చుతున్నారు.

– న్యూస్‌టుడే, బషీరాబాద్


ఊయలలో నిద్రపోతున్న చిన్నారి


సిద్ధంగా పాల డబ్బా..

మహిళల సంక్షేమమే ముఖ్యమంత్రి లక్ష్యం

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మహిళల అభివృద్ధే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో బషీరాబాద్, పెద్దేముల్ మండలాల్లోని కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల లబ్ధిదారులకు శనివారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి మహిళను ఆదుకోవాలని సీఎం ఆకాంక్షిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే 18 ఏళ్లు నిండిన ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఒంటరి మహిళలకు, వితంతువులు, వృద్ధులకు రూ.1000 చొప్పున పింఛను అందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం బషీరాబాద్ 20, పెద్దేముల్ 58 మందికి రూ.52.7లక్షలు విలువైన కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందచేశారు. తాండూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 1260 మంది మహిళలకు రూ.6.42కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. చెక్కులు అందని వారు ఏ మాత్రం ఆందోళన చెందవద్దన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రం చేపట్టని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు, పెద్దేముల్ ఎంపీపీ వాణిశ్రీ, రెడ్డి ఘనపూర్ సర్పంచి శిరీష, తహసీల్దారు రాములు తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న మంత్రి

అంగన్‌వాడీల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు

వికారాబాద్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని ఖాళీలు భర్తీకి అర్హులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి జోత్స్న తెలిపారు. జిల్లాలో 20 అంగన్‌వాడీ కార్యకర్తలు, 64 ఆయా, 17 మినీ అంగన్‌వాడీ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 11 వరకు గడువు ఉందని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారు కులం, ఆదాయ ధ్రువపత్రంతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ఇంటి కోడలైన వారు అర్హులని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన పోస్టులకు వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

గుండుమాల్, కోస్గి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గుండుమాల్ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆర్‌బీఎస్‌కె వైద్య బృందం ఈ మేరకు విద్యార్థులను పరీక్షించారు. ఎత్తు, బరువు, ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తగిన సూచనలు, సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బ్యూలా, వైద్యులు హరీశ్‌చంద్ర, హబాబు నిస్సా, ఏఎన్ఎంలు పార్వతి, చంద్రకళ, లలితాబాయి తదితరులు పాల్గొన్నారు.

పరిగి

అంబేడ్కర్ భవన నిర్మాణం కోసం దీక్ష

అంగడిచిట్టంపల్లి(పూడూరు): మండల పరిధిలోని అంగడిచిట్టంపల్లిలో అంబేడ్కర్ భవన నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఆదివారం నుంచి నిరాహార దీక్షలు చేస్తున్నట్లు స్థానిక జైభీమ్ యూత్, అంబేడ్కర్ స్టూడెంట్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. స్థానిక అంబేడ్కర్ కూడలిలో ఉదయం 9 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని చెప్పారు. మండలంలోని వివిధ దళిత సంఘాల నాయకులు తరలివచ్చి మద్దతు తెలపాలని వారు కోరారు.

చిన్న సమస్యలు.. పరిష్కరిస్తే ప్రయోజనం

నిరుపయోగంగా ట్యాంకు

చెరువుముందలితండా, కుల్కచర్ల గ్రామీణం: చెరువుముందలితండాలో మినీ ట్యాంకు నిరుపయోగంగా మారింది. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. సమస్య కొన్ని రోజులుగా ఉన్నా గ్రామ స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. సమస్య ఇలాగే ఉంటే వేసవిలో తండా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ముందస్తుగా ట్యాంకును వినియోగంలోకి తీసుకురావాలని పలువురు తండా ప్రజలు కోరుతున్నారు.



వృథాగా ఇలా..

చర్యలు చేపట్టాలి

పటేల్‌చెరువుతండా, కుల్కచర్ల గ్రామీణం : పటేల్ చెరువు తండాలో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. తీగలను బిగించే సమయంలో సక్రమంగా అమర్చక పోవడంతో అవి వదులుగా మారాయి. దీంతో అవి ఎప్పుడు తెగిపోతాయోనని తెలియని పరిస్థితి నెలకొంది. విద్యుత్తు అధికారులు మాత్రం సమస్యను పట్టించుకోవడం లేదని గిరిజనులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు పేర్కొంటున్నారు.



పటేల్‌చెరువు తండాలో..

మరమ్మతులు చేపట్టండి

కుల్కచర్ల, కుల్కచర్ల గ్రామీణం : కుల్కచర్ల గ్రామంలోని అంగడి బజార్‌లో ఉన్న మురుగు కాలువల పరిస్థితి అధ్వానంగా మారింది. మురుగు కాలువలకు సరైన విధంగా మరమ్మతులు చేపట్టకపోవడంతో మురుగు నీరు సక్రమంగా పారడం లేదు. మురుగు నీరు నిలిచిపోతే దోమలు వ్యాపించే అవకాశం ఉంది. అధికారులు స్పందించి మురుగు కాలువల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.




కుల్కచర్లలో అధ్వానంగా మురుగు కాలువ

తీగలు సరిచేయాలి

కామన్‌పల్లి, కుల్కచర్ల గ్రామీణ : కుల్కచర్ల నుంచి కామన్‌పల్లి గ్రామానికి వెళ్లే దారిలో పంట పొలాల్లో విద్యుత్తు తీగలు వేలాడుతున్నాయి. ఎవరైనా వస్తే ప్రమాదం చోటు చేసుకునే అవకాశం ఉంది. కొన్ని నెలలుగా తీగలు వేలాడుతూ కనిపిస్తున్నా విద్యుత్తు సిబ్బంది పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్తు అధికారులు స్పందించి పంట పొలాల దగ్గర విద్యుత్తు తీగలను సరి చేయాలని పలువురు కోరుతున్నారు.



కామన్‌పల్లిలో వేలాడుతూ...



హలో ఈనాడు

పరిగి	:	8008573272
దోమ	:	8008573274
కుల్కచర్ల	:	8008573275
పూడూరు	:	8008573276
కుల్కచర్ల గ్రామీణ	:	7093981580

పూడూరు, న్యూస్‌టుడే:

సమస్య: గ్రామంలోని హనుమాన్ మందిరం సమీపంలో రోడ్డుపై గుంత ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి.

– జంగయ్య, సోమన్‌గుర్తి

సమాధానం: త్వరితగతిన మరమ్మతులు చేయించి సమస్యను తీరుస్తాం.

– సాయమ్మ, సర్పంచి

సమస్య: ఇళ్ల మధ్య వీధుల్లోని ఖాళీ ప్రదేశాల్లో చెత్తా చెదారం తెచ్చి పారవేస్తున్నారు. అపరిశుభ్రతగా మారి దుర్వాసన వస్తుంది.

– లక్ష్మమ్మ, నిజాంపేట్ మేడిపల్లి

సమాధానం: ఎక్కడ పడితే అక్కడ చెత్తవేయకుండా అవగాహన కల్పించి సమస్యను తీరుస్తాం.

– పెంటమ్మ, సర్పంచి

పాఠశాలల బలోపేతానికి కృషి

పరిగి, న్యూస్‌టుడే: పాఠశాలల బలోపేతానికి యాజమాన్య కమిటీలదే కీలకపాత్ర అని ఇన్‌ఛార్జి మండల విద్యాధికారి అంజిలయ్య అన్నారు. శనివారం ఇండోర్ స్టేడియంలో ఎస్ఎంసీ ఛైర్మన్లకు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం నిర్వహించే సమావేశాలకు హాజరు కావాలని సూచించారు. పాఠశాలలను తరచుగా సందర్శించి ఉపాధ్యాయుల పనితీరును అడిగి తెలుసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆందోళన



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు

కుల్కచర్ల, న్యూస్‌టుడే: మరికల్ గ్రామాన్ని కుల్కచర్ల మండలంలో కలపాలని గ్రామస్థుల నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శనివారం స్థానికంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఇరవై రోజులుగా గ్రామస్థులు నిరసన కార్యక్రమాలను చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని వారు వాపోయారు. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉంటామన్నారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థుల స్వచ్ఛభారత్



పాఠశాల ఆవరణలో శుభ్రం చేస్తున్న విద్యార్థులు

పూడూరు: మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవరణలోని చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. హరితహారంలో భాగంగా పాఠశాల లో ఇరువైపులా నాటిన చెట్ల మధ్యన పిచ్చిమొక్కలను తొలగించారు. వ్యాయామ ఉపాధ్యాయులు గోపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాల పరిశుభ్రతకు తమవంతుగా కృషి చేస్తున్నారని చెప్పారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న తెరాస నాయకులు

మీర్జాపూర్(పూడూరు): మీర్జాపూర్‌లో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక తెరాస నాయకులు అశోక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ. 4లక్షల వ్యయంతో బీసీ వాడలో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టామని చెప్పారు.

గౌరవగృహ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

కుల్కచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే: గౌరవగృహ నిర్మాణాల పనుల్లో వేగం పెంచాలని కుల్కచర్ల ఎంపీడీవో తారిక్ అన్వర్ తెలిపారు. శనివారం బొంరెడ్డిపల్లి, బండవెల్కిచర్ల గ్రామాలలో గౌరవ గృహ నిర్మాణాలను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల నుంచి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాల వివరాలను సేకరించడంలో నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శి నరేష్, ఉపాధిహామీ క్షేత్ర సహాయకులకు మెమోలు జారీ చేశారు. వీటికి సంబంధించిన వివరాలను మూడు రోజుల్లో తెలియపరచాలని వారికి సూచించారు. ఎంపీడీవో మాట్లాడుతూ...గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మార్చడానికి ప్రభుత్వం ఇంటింటికీ శౌచాలయ నిర్మాణాలు చేపట్టడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే గ్రామ స్థాయిలో మనందరి కృషి అవసరం అని చెప్పారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఈ నిర్మాణాలపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ స్థాయి అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. బండవెల్కిచర్ల గ్రామంలో శ్మశాన వాటికకు వెళ్లే దారిలో రోడ్డు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిద్ధు, బండవెల్కిచర్ల సర్పంచి రామలింగం, ఉప సర్పంచి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బండవెల్కిచర్లలో పంచాయతీ కార్యదర్శితో మాట్లాడుతున్న ఎంపీడీవో

కుల్కచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే: ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కుల్కచర్ల ఎంపీడీవో తారిక్ అన్వర్ అన్నారు. మండల పరిధిలోని బండవెల్కిచర్ల బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాల, రాంనగర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల్లోని పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పాఠాలను బోధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారిస్తూ విద్యార్థులందరు పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని తెలిపారు. పట్టిక ప్రకారం భోజనం అందించాలని ఉపాధ్యాయులకు చెప్పారు. కార్యక్రమంలో బండవెల్కిచర్ల బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ వరలక్ష్మి, రాంనగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సాయి మందిరంలో ఆరోగ్య పరీక్షలు

పూడూరు: మండల పరిధిలోని సాయి మందిరం ఆవరణలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నేత్రాలకు సంబంధించి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి మందులు పంపిణీ చేస్తామని చెప్పారు. గురువారం నిర్వహించిన శిబిరంలో కంటికి శస్త్ర చికిత్సలు అవసరమున్న 18 మందిని గుర్తించామని పేర్కొన్నారు. ఇందులో కొందరిని ఇప్పటికే నగరానికి తీసుకువెళ్లగా మిగిలిన వారిని ఆదివారం ప్రత్యేక వాహనంలో నగరానికి తీసుకువెళ్తామని చెప్పారు. శిబిరం ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

తిమ్మాయిపల్లి, కోస్గి: గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ పూజారి అమరేశ్వర్‌స్వామి తెలిపారు. ఈ మేరకు భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి పూజల్లో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు. కొత్త ఏడాదిలో వచ్చిన తొలి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పరిగి

వసతిగృహ నిర్మాణాన్ని పూర్తిచేయాలి

అంగడిచిట్టంపల్లి(పూడూరు): అంగడిచిట్టంపల్లిలో అసంపూర్తిగా మారిన ఎస్సీ బాలుర వసతిగృహ పక్కాభవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని తెరాస నాయకులు బండల విఠలయ్య కోరారు. పనులు చేపట్టి సుమారు ఏడేళ్లు కావస్తున్నా ఇప్పటికి పూర్తి చేయలేదని చెప్పారు. నిర్మాణం పూర్తయితే ఇందులో పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం గురుకుల పాఠశాల ఏర్పాటుకు సౌకర్యంగా ఉంటుందన్నారు. సమీపంలోని గ్రామాలకు చెందిన ఎంతో మందికి ఉపయోగం కలుగుతుందని పేర్కొన్నారు.



చెరువుల పునరుద్ధరణకు కృషి

మిట్టకోడూరు(పరిగి), న్యూస్‌టుడే: జిల్లాలో రూ. 480 కోట్ల వ్యయంతో ఇప్పటివరకు 1260 చెరువులను పునరుద్ధరించినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. మిషన్ కాకతీయ పథకం కింద శనివారం మండలంలోని మిట్టకోడూరు పెద్ద చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మిషన్ కాకతీయ పథకం ఆయకట్టుదారులకు వరంగా మారిందని చెప్పారు. పరిగి నియోజకవర్గంలో రూ. 39 కోట్లతో 169 చెరువులను పునరుద్ధరించి 17వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే టి. రామ్మోహన్‌రెడ్డి, పాలనాధికారి ఒమర్ జలీల్, తెరాస నాయకులు కె. మహేష్‌రెడ్డి, కె. నాగారెడ్డి, కె. శ్యాంసుందర్‌రెడ్డి, విపణి ఛైర్మన్ ఆర్. ఆంజనేయులు, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణరెడ్డి, క్రిష్ణ, నీటి పారుదల శాఖ డీఈఈ రామార్జున్, గ్రామ సర్పంచి జగదీశ్వర్, రైతు సంఘం నాయకులు బాబయ్య పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.


కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

పరిగి, న్యూస్‌టుడే: రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి శనివారం స్థానిక వ్యవసాయ విపణిలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఆయన వెంట ఎమ్మెల్యే టి. రామ్మోహన్‌రెడ్డి, పాలనాధికారి ఒమర్ జలీల్ సహకార సంఘం ఛైర్మన్ కె. శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ ఛైర్మన్ కె. నాగారెడ్డి, కె. మహేష్‌రెడ్డి పలువురు అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విపణి ఛైర్మన్ ఆర్. ఆంజనేయులు మాట్లాడుతూ.. దోమ మండలం దాదాపూర్, కుల్కచర్ల మండల కేంద్రాల్లోనూ రైతుల సౌకర్యం కోసం కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం అందజేశారు.

మంచి ప్రతిభ కనబరచాలి



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న జిల్లా పర్యవేక్షణ అధికారులు

మోత్కూర్(దోమ), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి ప్రగతి సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా పర్యవేక్షణ అధికారులు హరిశ్చందర్, లాల్యా అన్నారు. దోమ మండలం మోత్కూర్ ఉన్నత పాఠశాల, కుల్కచర్ల బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించే అంశాలు చక్కగా విని అవగాహన చేసుకోవాలని అన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరచాలని సూచించారు. సమగ్ర మూల్యాంకన వివరాల నమోదు, ఎస్ఏ-1 పరీక్షల్లో విద్యార్థుల ప్రగతి, త్రీఆర్స్‌లో సాధించిన ప్రగతి ఎలా ఉందనే వివరాల గురించి ఆరాతీశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

పాలనాధికారిని కలిసేందుకు వెళ్లిన కార్యదర్శులు

పూడూరు: ఇటీవల బాధ్యతలు చేపట్టిన జిల్లా పాలనాధికారి ఒమర్ జలీల్‌ను కలిసేందుకు శనివారం పూడూరు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. మండలంలో అమలు అవుతున్న ప్రభుత్వ పథకాల తీరును పాలనాధికారి అడిగి తెలుసుకున్నట్లు వారు చెప్పారు. లబ్ధిదారులకు ప్రతినెలా పింఛన్‌లు సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు వెల్లడించారు. సమయ పాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. కార్యదర్శులు సురేశ్‌గౌడ్ తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ


కంకల్: కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న మల్లేశం


కడ్మూరులో...

కడ్మూరు: మండల పరిధిలోని కడ్మూరులో కల్యాణలక్ష్మీ పథకం ద్వారా మంజూరయిన ఆర్థిక సహాయం చెక్కులను శనివారం స్థానిక సర్పంచి శంకరాచారి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో ఆడపిల్లల పెళ్లిలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సురేశ్ స్థానికులు సలావుద్దీన్, శ్యామ్ తదితరులున్నారు.

కంకల్: మండల పరిధిలోని కంకల్‌లో కల్యాణలక్ష్మీ పథకంలో భాగంగా మంజూరయిన ఆర్థిక సహాయాన్ని తెరాస మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందించారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు అన్వర్ తదితరులు ఉన్నారు.

వివాహిత ఆత్మహత్య

కుల్కచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే: అనుమానాస్పదంగా మహిళ మృతి చెందిన సంఘటన ఇది. అంతారం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. అంతారం గ్రామానికి చెందిన రేణుక (27)కు కర్ణాటకకు చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. నాలుగు సంవత్సరాలుగా భర్తకు దూరంగా ఉంటోంది. ఆమెకు ఒక కూతురు ఉంది. ఆమె ప్రస్తుతం ఐకేపీలో పని చేస్తోంది. శనివారం సాయంత్రం ఇంట్లో ఉరివేసుకుంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని పరిగి సివిల్ ఆసుపత్రికి తరలించారు. మృతికి గత కారణాలు తెలియరాలేదని విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా అయ్యప్ప పూజ


హారతి ఇస్తున్న గురుస్వామి

దోమ, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ఆనందం కల్గుతుందని గురుస్వామి జగదీశ్వర్ అన్నారు. శనివారం దోమ మండలం పాలేపల్లిలో అయ్యప్పస్వామి పూజ ఘనంగా నిర్వహించారు. అనంతరం గురుస్వామి మాట్లాడుతూ.. మాలధారణతో వ్యక్తి ప్రవర్తనలో మార్పువస్తుందన్నారు. కార్యక్రమంలో అయ్యప్పలు, శివ భక్తులు పాల్గొన్నారు. భక్తి పాటలతో అలరించారు.

అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి. ఆర్. అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. తాండూరు ఆర్డీఓ వేణుమాధవరావును శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. జాతీయ పండగలైన జనవరి 26, ఆగస్టు 15న స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలతో పాటు అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని కోరారు. ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లోనూ ఈ నిబంధన అమలు చేయాలన్నారు. ఇందుకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, మాలమహానాడు పెద్దేముల్ అధ్యక్షులు రమాకాంత్, సీఐటీయూ తాండూరు డివిజన్ నాయకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్డీఓకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

7న చలో హైదరాబాద్

పెద్దేముల్, న్యూస్‌టుడే: రజకుల ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఆదివారం సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించే మహాసభకు రజకులు పెద్ద ఎత్తున తరలిరావాలని రజక జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగయ్య, కార్యదర్శి రాములు, కార్యనిర్వహణ కార్యదర్శి పాండు కోరారు. తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల నుంచి రజకులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్నిక

మోమిన్‌పేట: భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా విజయశ్రావణ్‌కుమార్‌ను ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్ తెలిపారు. తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న విజయశ్రావణ్‌కుమార్ సేవలను గుర్తించి రాష్ట్ర సంఘంలో స్థానం లభించిందని వివరించారు. భాషోపాధ్యాయ పదోన్నతులు కేవలం పండిత శిక్షణ చేసిన వారికే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నేడు గజ్వేల్‌లో నిర్వహించే ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పది ఫలితాలపై ప్రత్యేక శ్రద్ధ

ధారూర్, న్యూస్‌టుడే: పది ఫలితాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా పర్యవేక్షణ అధికారులు సూచించారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని నాగారం, తరిగోపుల, కేరెల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెనకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. అనంతరం విద్యార్థుల రాత పుస్తకాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

వికారాబాద్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక ఉల్లాసమని తెరాసవి రాష్ట్ర సమన్వయకర్త శుభప్రద్‌పటేల్ అన్నారు. పట్టణంలోని ఎస్ఏపీ క్రీడా మైదానంలో న్యాయవాదుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో రవి- మహిపాల్ జట్లు తలపడ్డాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని, అప్పుడే జీవితంలో ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తట్టుకునే శక్తి వస్తుందని వివరించారు. క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. వారంలో ఒక రోజు క్రీడలు ఆడడం ద్వారా మనస్సు ఉల్లాసంగా ఉంటుందన్నారు. అనంతరం గెలుపొందిన రవి జట్టుకు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాజశేఖర్, మాధవరెడ్డి, లక్ష్మణ్, వెంకట్ తదితరులు ఉన్నారు.

నేడు రెడ్డి జాగృతి సమావేశం

బషీరాబాద్, న్యూస్‌టుడే: రెడ్డి జాగృతి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి బషీరాబాద్ మండలం నుంచి రెడ్డి సామాజిక వర్గం వారు తరలిరావాలని సంఘం అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మురళీమనోహర్‌రెడ్డి ఒక ప్రకటలో కోరారు. ఆదివారం ఉదయం 11 గంటలకు తాండూరులోని గురుదేవ్ గురుకుల్ విద్యాలయంలో జరిగే సమావేశానికి అన్ని గ్రామాల రెడ్డిలు హాజరవ్వాలన్నారు.

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDITATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURIERS, DRIVING SCHOOLS, TAILORING, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Value Cars: All types of cars Buying, Selling and Exchange park & Sale also available Srinivasa colony, Mahabubnagar Cont: 9985327274, 9440415599.

EDUCATION

B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed (Direct Exams March 2018) L.B.nagar Hyd/ M.nagar Geetha Acadamy Cell: 8106712628, 9441016103, 9701420421

REAL ESTATE

FLAT FOR SALE

2BHK Deluxe Flats Kalamandir Road, Opp: KPHB Jayanagar (1050, 1065, 1190 Sft North/East) Possession in 2 Months Cont: ✆ 9949982727

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

విజయవాడ, పెనమలూరులో గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న ఫుల్లీఫర్నిష్డ్ సూపర్ డీలక్స్ 2 BHK Flats అమ్మకమునకు కలవు. ✆ 70329 00579, 81257 90888.

హైదరాబాద్, కళ్యాణ్‌నగర్ ఫేస్-3, స్వగృహమోతి అపార్ట్‌మెంట్ ఎదురుగా ఉన్న సాయి కళ్యాణ్ రెసిడెన్సీలో 1550 SFT గల 3 BHK Flat No:4 అమ్మబడును. Con: 9399310887, 9247418738

HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర HMDA గేటెడ్ కమ్యునిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధరలు 24 లక్షలు & 30 లక్షలు & ఓపెన్ ప్లాట్లు 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. PMAY, స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd అశోక్ ✆ 95159 79010.

PLOT FOR SALE

చ॥గ॥ 3999/- మాత్రమే ★ 10 లైన్ల ఎక్స్‌ప్రెస్ హైవే ఔటర్‌రింగ్‌రోడ్డు ఆనుకుని, క్యాపిటల్ సిటీకి దగ్గర్లో 100 అ॥ రోడ్డుని ఆనుకుని CRDA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్. ✆ 92904 31340.

JOBS

Wanted Delivery Boys & Girls for Petrol Pump Minimum 10th Pass and Cashier & Manager at Kottur, Shadnagar. Interview on 9/1/18 ✆ 8466807484

A Leading MNC (USA ESTD.) is Looking for Marketing Executives (M/F) and Team Leaders (100 Positions) Recruitment All Over AP & Telangana (All Districts) Qly: PG, UG and Sal: 10K - 15K (Fixed Salary + Excellent Incentives) Contact us at: hr@avadoha.com ✆ 9100666352

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లో పని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్: 9652432483

కాఫీ కాఫీడేగ్లోబల్ Ltd. కాఫీ మిషన్స్ హైదరాబాద్‌లో హస్పిటల్స్ నందు నడుపుటకు ఫ్రెషర్స్/Exp. M/F కావలెను. జీతం: 8K to 10K ✆ 9985082081/ 8919755893.

MARKETING / SALES

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500

ACCOUNTING

Senior Accountant M/F Minimum 5 Yrs Experience in Tally for Petrol Pump at Kottur, Shadnagar Full/Part time. Interview on 9/1/18 ✆ 8466807484



ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, మలబారువేప, తైవాన్‌జామ లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీసు & రీప్లేస్‌మెంట్ ✆ 81850 37777, 97055 99599.

POULTRY

నిన్నటి రోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 398/- చిల్లర ధర రూ॥ 4.60 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 52/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.



ఖమ్మం, సత్యం ఇంజనీరింగ్ కంపెనీ నందు ఫ్లైయాష్ బ్రిక్స్ కొరకు పాన్ మిక్సర్, హైడ్రాలిక్ మిషన్స్ మరియు ఇటుకలు కొరకు సంప్ర॥ 9000064433, 9000074433

VEHICLES FOR SALE

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugunafoods.co.in Ph: 7680901127, 040-30923000

Maruti Omni Cargo Vehicle, 2015 Good Condition for Sale. Contact: 9849897399

VEHICLES WANTED

Wanted Cars for Lease, with Agreement. Monthly Mini: 20,000, Sedan: 25,000, Suv: 27,500. Cont: Varma Travels, Miyapur, Ameenpur ✆ 7780414158, 9642254258

లాంగ్ చాచిస్ (32 అడుగుల బాడీ) గల 10 టైర్ల లారీలు కావలెను. ✆ 99669 37369, 93921 21613.



WANTED DEALERS / AGENTS

Distributors Wanted for Patanjali Products. Respond with Valid Drug License to chak.gadde@otify.in ✆ 040-33462433/ 9294005679.

Wanted Distributors: ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353/ 9849777717.

మనీ ట్రాన్స్‌ఫర్స్, టికెట్ బుకింగ్స్, ఇతర ఆన్‌లైన్ సర్వీసులు, ఇవ్వబడును. తక్కువ పెట్టుబడితో లాభం, జిల్లావారీగా నెట్వర్క్ కలిగిన డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 7286030004/ 7286030005.

BUSINESS OFFER

We Require Investors to Extend the Newly Created Multi Vendor (Shop owner) Sites of impfocus.com ✆ 7331153350.

Are You a B.Com/ M.Com/ MBA Graduate, Want to Earn 50,000+ PM by starting an Accounts Institute in your Area. ✆ 7095888895.

Free Distribution & Dealership Opportunity to Setup Showroom for High Speed Electric 2 & 3Wheeler Vehicles with Caiman Auto Ltd. Avail. 50% Credit on Stock Limited Offer, ✆ 7799992221, 9515171816

Lotusfast Pvt. Ltd. is recruiting Dist. Franchisees to deliver online E-Commerce Products. Interested candidate can contact us. www.lotusfast.store (or) 90300 03900 & Hyd. Region Z.M. Rajesh. 75695 89469.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

పెట్టుబడి లేకుండా మీ లైఫ్‌స్టైల్ మార్చుకునే గొప్ప సదావకాశం Cont: 9948896961, 7396702277

CABINDIANS కు Vendor గా మారి ప్రతినెల అపరిమిత ఆదాయం సంపాదించండి. T & C Apply ఫోన్: 8978857816/ 17.

2 లక్షల పెట్టుబడితో మీ ఆఫీసు/ఇంటివద్దే కోల్డ్ ప్రెస్డ్ టెక్నాలజీ(మెషినరీ) ద్వారా అన్నిరకాల వంటనూనెలు తయారుచేసి మాకు రెగ్యులర్‌గా సప్లైచేయడానికి స్త్రీ/పురుష జాబ్‌వర్క్ కాంట్రాక్టర్లు/బిజినెస్ అసోసియేట్స్ కావలెను. ఫిక్స్‌డ్ జీతం+ మేకింగ్ ఛార్జెస్ ఇవ్వబడును. సంప్ర: 7993981306/ 9885494846/ 9493967959/ 9493966328.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

హైదరాబాద్‌లో తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. ✆ 94914 57236, 94918 55236.

FOR SALE

Play School Recognised by TS Govt. in Madinaguda for Sale With/ Without/ Only Furniture ✆ 7799201203



Avail 30 Yrs. Expert's Advice In Construction, Elevations, Interiors & Vastu. Ask Doubts Free. ✆ 9000933140

BOREWELLS

భూగర్భ జలాన్వేషణలకై 40 సం॥ల అనుభవం గల Ph.D జియాలజిస్టును సంప్రదించండి. Ph: 9866137044 లేక 9347177958



Natures Beauty Salon Golden Offer. Training for Haircuts with Certificate. Fees: Rs. 1000/- (One Thousand Only) at 1. ECIL, Moulali Road 2. Lalbazar, Nagamma Temple 3. Nizampet 4. Yapral Wanted Beauticians. Accomidation Free ✆ 9182691998



కేంద్రప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు 2/3/6 నెలలో నేర్చుకుంటూ, ఉద్యోగం 10th - డిగ్రీ (పాస్/ ఫెయిల్) ✆ 8179389986

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

TUITIONS

Telugu Tutions For 8th To 10th (SSC, ICSE, CBSE) Contact Phone No: 9490792822, 9640787188.

COACHING CENTRES

Jobs/CETs Model Papers Required For An Online Exam Portal. Only Experts/institutes Call - 9611186321

DISTANCE EDUCATION

Exams in March 10th, 10th, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా, B.Tech(All), M.Tech, MBA, M.Phill, Ph.d పూర్తి, for details. Cont:- 9959068816, 9494622053, WGL.



SHARES

Lowest Brokarage in NSE/MCX: Yearly 6000 Brokarage లేదా 20 per trade. 10 days Trading classes. Ramu 720 720 4400.

TAX CONSULTANCY

www.eztax.in For All GST, Income Tax, TDS, Accounting, Services Contact: 7288 900 900, WWW.EZTAX.IN

FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 8977800014, 040-40020011. www.fortunecreditservices.com



HOME FURNISHING

We Do Customized Modular Kitchen, Wardrobes, False Ceiling, Gypsum /Aluminum Partitions, Painting, Tiling, Bathroom Remodel, Renovation Works With Labour And Materials. Best Rates. Ct: 9603683667



త్రాగుడు(ఆల్కహాల్) & సిగరెట్,గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15రోజుల్లో మాన్పించవచ్చు. సైడ్‌ఎఫెక్ట్స్ మొ॥ఉండవు. కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్& క్లినిక్. ✆ 9121331666.

AYURVEDIC

పురుషులకు మాత్రమే! ఆదివాసులు పూర్వకాలము నుండి అద్భుత వనమూలికల దివ్య ఔషధం నరాలకు శక్తి కలిగించి దృఢత్వాన్ని పెంచగలదు. వయస్సు పైబడినవారు సైతం వాడవచ్చును. 9989274075, 9030102200



MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.



OLD AGE HOME

పేయింగ్‌గెస్ట్ హస్టల్/ ఓల్డేజ్‌హోమ్ సింగిల్/ షేరింగ్ ఇంటి భోజనము 4000- 6000/-PM పద్మారావునగర్, సికింద్రాబాద్. ✆ 9177394244, 9440422762

డాక్టర్లతో With మెడిసిన్స్ "శ్రీసాయి అమృత ఓల్డేజ్ హోం & Rehabitation Centre" ఆర్థో, ఫిజియో, సైకో, బైన్ స్ట్రోక్ వారికి 24 గం॥ కేర్, హబ్సిగూడ, తార్నాక సంప్ర: 9949362765



A.P నూతన రాజధాని 29 గ్రామాలలో ల్యాండ్ పూలింగ్ రెసిడెన్సియల్ కమర్షియల్ ప్లాట్స్, అమరావతి టౌన్‌షిప్ శాంతి, VJA-GNT అన్ని ప్లాట్స్ అ॥ద కొ॥ద: 93466 41424.

FLAT FOR SALE

Kokapet E/F High Floor Duplex Furnished Flat, 4BHK/ 4BA, 3650 sft, 2Huge Livrms, Big Sitout, 2 CarPark 1.50Cr NoBrokers. ✆ 9959799492.

Ameerpet Nr.Saradhi Studios Brand New N/E/F 1550, 2270 (Sft) 3BHK Flat, Car Park, Vasthu. Rs. 85 L & 1.25 Cr, ✆ 7661928927/ 9848441439

RTC 'X' Roads 2&3 BHK Flats 1170, 1550 Sft Ready to Occupy 100% Vastu near Devi Theatre ✆ 8466023643/ 9291369426 www.gov.today/tours/ind/sv/sv_signature/index.html

At Suchitra (VASAVI SQUARE) 2BHK 1193 Sft South Face 5th Floor Deluxe Flat For Sale Cont: 9959013590.

Banjara Hills Road-12 Resale E/Facing 1050 (Sft) S/Furnished 2BHK Flat with Car Park/ Vasthu. Price: 59L. ✆ 9177213935.

3BHK/ 2Bath/ 1400 Sft. Ready- to- Move Flats @ Begumpet, Near Rail/ Metro & All Activeties. Contact 8309159863

Nallagandla Aditya Eden Park, Semi Gated W/F 2380 (SFT), Furnished 3 BHK Flat with 2 Car Park, Vastu, Price 1.05 Cr ✆ 9948888808.

HOUSE FOR SALE

Chengicherla, Delux Indp houses 167sqyd, G, G+1st floor E/F, 100%Vastu, Just 2Km from Warangal Hi-way.✆ 9949918333/ 7799113149.

House of Booking 133 Sq. Yds G+1 W/F 1900 Sft. 70 Lack Near Kalyanpuri, Adarsha Nagar Vashistu Group ✆ 9700066693/ 8466006633

North Facing Indp House for Sale at Meerpet, 210 Sq.Yds, 1050 (Sft) 2BHK 500 Mtrs to TKR College, Price: 63 L. ✆ 9912788722

125 స్క్వేర్ యార్డ్స్ డూప్లెక్స్ ఇల్లు దమ్మాయిగూడలో అమ్మకానికి కలదు. కాంటాక్ట్ 9441118284.

LAND FOR SALE

1Acr land @ Vizag near by Atchutapuram Coastal Corridor Kondakarla Aava (Tourism spot) & Baba Atomic Research Centre (BARC). ✆ 9666530999.

70 Gunta Agri Land For Sale, 13km From Ibrahimpattanam, Japala Vill, 25Lc Per Acr Fxd Price. 9885459119

1 ఎకరా ల్యాండ్ ఫర్ సేల్ కొత్తూరులో, 2nd బిట్ ఫ్రం జహీరాబాద్ బీదర్ హైవే, షుగర్ ఫ్యాక్టరీ ముందు, నియర్ రామాలయం. కాంటాక్ట్: ✆ 9177955494.

పటాన్‌చెఱు 1600గజాల ఇండస్ట్రియల్ స్థలము అమ్మకమునకు కలదు. అగర్వాల్ రబ్బర్ ఇండస్ట్రీస్ దగ్గరలో సంప్ర: ✆ 9704405067 / 9704405078

PLOT FOR SALE

334 Sq.Yds BBR Estates - Turka Yamjal- Brahmanapally- 1km From Bachpan A Play School. Buyers Only- ✆ 6281590964

Adibatla: Pre- Launch Price, 100 Feet Road Facing HMDA Layout with Club House & Weekend Home 15KM from Adibatla. Plantation with Club. 1499/- Syd. ✆ 8297653159

HMDA Approved Residential Plots Rameshwarambanda Patancheruvu NIR ORR Cont 9963638569, 8309060384

Rampally, Keesara: HMDA Gated Plots 150, 200, 300 Yds, For Sale At Rs.6500/yd Cont: Soft Green Infra: Ph. 9247204184

Only 1499/- Syd. Open Plots Available with Club House Facility Near TATA AERO Park Eliminedu Ibrahimpatnam- 9246575496

Approved Plots at HYD, Near BDL, Sankarapalli 120 Feet Highway Facing @ 1799/- Per Sq.Yd with 40 Feet Blacktop Roads. Venugopal CEO, Diamond Home Projects. ✆ 98481 94304.

530 Sq.Yd, E/F, Huda Layout, Opp: Heritage Super Market Bandlaguda Jagir, Kismathpur 'X' Rd, Close to Appa Junction - ORR Exit-18. 09346601919

300 Sq.Yds, W/F, HMDA LRS Approved in Gated Community Villa Gouncha Hills, Kokapet. Contact: 09346601919

HMDA Plots Muthangi Villas Tukkuguda, Isnapur, Indresham 150 to 200 Sqyds Bank Loans M/s Sandstone Infra India (P) Ltd. ✆ 9866316499

Ghatkesar Rs: 1,00,000/- Discount in HMDA Plots in Defence Welfare Housing Organisation at Bogaram we arange 75% Bank Loan. LP No: 24/LO/ Plg/ HMDA/ 2017. Free Membership in our Award Winning Resorts. Good Investment. ✆ 8555806120/ 9246373847/ 9949899066

Turkyamjal in Surya Sai Nagar Colony 1200 Sq.Yards Open Plot for Sale. Contact: 9394522999.

నాదర్‌గుల్, అల్మాస్‌గూడ, కొహెడ, బాటసింగారం, ఇబ్రహింపట్నం, జనహర్ష, శ్రీమిత్ర, జనచైతన్య, సుచిరిండియా, N.S.రోడ్, విజయవాడ హైవే రోడ్‌లలో గల ప్లాట్స్ కొనబడును. ✆ 9849041469/ 9346041469

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

బెంగళూరు హైవే షాద్‌నగర్‌లో Jhonson & Jhonson, SEZ మరియు రామలింగేశ్వర స్వామి Temple కి అతి దగ్గరలో DTCP Approved Layout గేటెడ్ కమ్యూనిటిలో అన్ని Dev తో 147, 193 గ॥ల ప్లాట్లు EMI Facility కలదు. సంప్ర: 7036313131.

కేవలం రూ: 2,99,000/- లకే 150 చ॥గ॥ ఇంటిస్థలం శ్రీగంధం, మలబార్, వేప, ఎర్రచందనం ప్లాంటేషన్‌తో (రామోజీఫిల్మ్‌సిటీ) చౌటుప్పల్ టౌన్‌లో 9948078062, 9989832727

విజయవాడ కీసర టోల్‌గేట్ దగ్గర గ॥ 1900/- ★ ఇబ్రహీంపట్నం - ఫెర్రీ దగ్గర CRDA గ॥ 9000/- ఇన్‌స్టాల్‌మెంట్‌లో ★ మంగళగిరి టెక్నోటవర్స్ వెనుక CRDA గ॥ 10,000/- రూ॥ ✆ 95333 45555.

సంగారెడ్డి టు జోగిపేటరోడ్ నేషనల్‌హైవేకి 100 Ft రోడ్‌లో 631 గజాలు కమర్షియల్ ప్లాట్ అమ్మకంనకు కలదు. సంప్ర: ✆ 9705899909

AP నూతన రాజధాని అమరావతికి కేవలం 5 Km దూరం, 500 Feet అవుటర్ రింగ్‌రోడ్‌కి 1/2 Km దూరం, మోగులూరు గ్రామంలో R&B రోడ్ ఫేస్‌తో అద్భుతమైన వెంచర్. చ॥గ॥ 4500. ✆ 95159 75588, 77804 09266.

నూతన రాజధాని దగ్గరలో మంగళగిరి హైవే నూతన సాఫ్ట్‌వేర్ కంపెనీ, 11 అంతస్థుల హైరేజ్ అపార్ట్‌మెంట్ మధ్య తూర్పు ఫేసింగ్ గల 2018 చ॥గ॥ స్థలం అమ్మకం లేదా డెవలప్‌మెంట్‌కు కలదు. ✆ 99899 99057

భూమిమీద పెట్టుబడి ఒక తెలివైన నిర్ణయం, అమరావతిలో CRDA అప్రూవ్డ్ ప్లాట్‌లు, స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యంతో కలవు. చ॥గ॥. 7500/-. వై.వి.రావు ✆ 99089 85109.

తూప్రాన్‌దగ్గర 1000 గజాల ఫాం ప్లాట్లు అమ్మబడును. & అమ్మటానికి బ్రోకర్లు / ఏజెంట్లు కావలెను. Ph: 9542345847


L.B.నగర్, మన్సురాబాద్, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్, తుప్రాన్‌పేట్, మల్కాపూర్, బాటసింగారం ఏరియాలలో ప్లాట్లు కొనబడును. సంప్ర॥ ✆ 9959965789/ 9849358555

WANTED

అర్జెంటుగా భూమి లీజుకు జిల్లా రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్‌లో లాంగ్ లీజ్‌కి 3-30 ఎకరాలు వరకు భూమి, వ్యవసాయ లేక సాధారణ భూమి కావలెను. అతి త్వరగా అవసరం ఉంది మరియు బోర్‌వెల్ వేయుటకు అనువైన మరియు కరెంట్ సంప్రదించండి. ✆ 9490818160

LEASE / SALE

Required SG Iron Casting Unit with Induction Furnace, Sand Plant for Lease or Sale Around Hyderabad - 7036759320



3BHK 1500sft E/F Flat With Chimney, Geyser, Modular Kitchen, Puja, Carpark For Rent In Kushaiguda. ✆ 9384804441

Mehidipatnam/ Gudimalkapur Lic Colony, 2BHK, I Flr, Indp.House, Decent Quiet Res. Area, Veg/ Employees. Rs/- 8500 ✆ 9985819849



Wanted Delivery Boys & Girls for Petrol Pump Minimum 10th Pass and Cashier & Manager at Kottur, Shadnagar. Interview on 9/1/18 ✆ 8466807484

Wanted Office Admin For CA Firm In Khairatabad, HYD. Qualification: BCom, Knowledge Of Tally & MS Office And Min 3 Years Exp. Send Resume To : admin@beldica.com

Wanted Senior Assembly Fitters, Senior Electricians, Factory Manager for Electric Autos Manufacturing Factory in Shamshabad. Experience Must. Room Available for Bachelors. Email: sritech1952@gmail.com, Ph: 9177755525

Wanted Delivery Boys With Two Wheeler Must & Office Boys. Crystal Communications, Beside Bata, Lakdikapool. 9985012340

Reqd. Technicians+ 4 Months Experience. ITI/ Diploma Electronics. Fluent in English/ Hindi/ Telugu with Good PCB soldering skill, Salary @ Rs. 8000/- pm. Contact: M: 9177005272, info@embonics.com.

ప్రయాణ ప్రాంగణాల్లో వసతులు

(మొదటిపేజీ తరువాయి) కూరగాయలను తరలించేందుకు రవాణా(కార్గో) బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. పది పల్లె వెలుగు, నాలుగు ఎక్స్‌ప్రెస్ బస్సులు కేటాయించాలని, ముంబయి బస్సును పునరుద్ధరించాలని మంత్రికి విన్నవించారు. జిల్లా పాలనాధికారి ఒమర్ జలీల్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చన్నారు. తెరాస మండల నాయకుడు కె.మహేష్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు పద్మమ్మ, సర్పంచి విజయమాల మాట్లాడుతూ.. దుకాణ సముదాయాల్లో పేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీఓ విశ్వనాథం, విపణి ఛైర్మన్ ఆర్.ఆంజనేయులు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మీర్‌మహమూద్‌అలీ, మండల ఉపాధ్యక్షుడు రవి, దోమ జడ్పీటీసీ సభ్యురాలు సరోజ, వివిధ పార్టీల నాయకులు కె.నాగారెడ్డి, కె.శ్యాంసుందర్‌రెడ్డి, ఎస్పీ.బాబయ్య, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, లాల్‌క్రిష్ణప్రసాద్, ఆర్టీసీ ఆర్ఎం యాదగిరి, ఓఎస్డీ క్రిష్ణకాంత్, డీవీఎం భవానిప్రసాద్, డీఎం మోహన్‌రావు, వివిధ యూనియన్ల నాయకులు హనుమంతు, మల్లయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మంత్రి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు.

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 5, 2018 విజేతలు

1. ఈ. స్రవంతి, మంచిర్యాల; 2. కల్పన. భూపాలపల్లి; 3. జి. రుచిత, కోతిరాంపూర్, కరీంనగర్; 4. ప్రియాంక, తలమడుగు, ఆదిలాబాద్; 5. టి. అశ్విని, ఛత్రినాక, హైదరాబాద్; 6. పి. సబిత, రామాంతపూర్, హైదరాబాద్, 7. ఎం. భువనేశ్వరి, అంబర్‌పేట్, హైదరాబాద్, 8. జె. దుర్గాభవాని, గోదావరిఖని; 9. టి. వనజాత, నకిరేకల్, నల్గొండ; 10. శారదారాణి, ఖమ్మం. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.

ఉత్తమ ఫలితాలతో బంగారు భవిత

వికారాబాద్, న్యూస్‌టుడే: గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులు పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల అకడమిక్ గైడ్ అధికారి సి.ఎస్.ప్రసాద్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక సంగం లక్ష్మీబాయి బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థినుల వీడ్కోలు, ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థినులకు స్వాగత కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తేనే తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు, ప్రతిష్ఠలు వస్తాయన్నారు. ఉన్నత స్థానాలకు ఎదగడానికి పరీక్షలే గీటురాయి అనేది గుర్తుంచుకోవాలని సూచించారు. పరీక్షలు ముగిసే వరకు ఏకాగ్రతతో చదువుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు అలరించాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ప్రహ్లాదరావు, ఉప ప్రిన్సిపల్ జి.చంద్రకళ, వార్డెన్ అనిత, తల్లిదండ్రుల సంఘం ప్రతినిధులు మహేందర్‌రెడ్డి, నర్సింలు, కళాశాల అధ్యాపకులు సీతారామ్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రసాద్

ఇక కాలుష్య భూతం పరారు

(మొదటిపేజీ తరువాయి) మీదుగానే సిమెంట్ ఉత్పత్తికి అవసరమైన ల్యాటరైట్‌ను తట్టేపల్లి, బంటారం, అడ్కిచర్ల, పాశాపూర్ గ్రామాల నుంచి వందల కొద్ది లారీల ద్వారా రవాణా చేస్తుంటారు. అధిక బరువుతో ఉన్న వాహనాలు ప్రయాణించడంతో రోడ్డు అధ్వానంగా మారింది. ప్రభుత్వం మరమ్మతుల కోసం రూ. కోటి మంజూరు చేసినా గుత్తేదార్లు ముందుకు రాలేదు. ఎన్ని రోజులు ఎదురుచూసినా అసలు స్పందనే లేకపోవడంతో రోడ్లు, భవనాల శాఖ అధికారులే ప్రస్తుతం ఉన్న రోడ్డును పూర్తిగా తొలగించి కొత్తది వేయడానికి రూ.25 కోట్లు కావాలంటూ ప్రతిపాదనలు పంపించారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అడిగినన్ని నిధులు ఇవ్వడానికి అంగీకారం తెలిపింది. టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభం అవుతాయంటూ తాండూరు రోడ్లు, భవనాల శాఖ సహాయ ఇంజినీరు రాజారాం తెలిపారు. పనులను నాణ్యంగా పూర్తి చేయాలని, గడువులోగా ముగించేలా చూడాలని జిన్‌గుర్తి వాసులు కోరుతున్నారు.

సంప్రదాయ పంటలతోనే అధిక దిగుబడి

ధారూర్, న్యూస్‌టుడే: రైతులు సంప్రదాయ పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని జిల్లా పాలనాధికారి సయ్యద్ ఒమర్ జలీల్ పేర్కొన్నారు. మండల పరిధిలోని జైదుపల్లి గ్రామ శివారులో శనివారం గ్రామీణ్ మహల్ ఫౌండేషన్, సికింద్రాబాద్ రోటరీ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన గ్రామోత్సవ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాత కాలం నాటి ధాన్యాలు, నూనె గింజల ఉత్పత్తి తగ్గిపోయిందన్నారు. అందుకు గాను నాలుగు గ్రామాలను ఎంపిక చేసి నూనెగింజల పంటల ఉత్పత్తికి ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి పంటలను సాగు చేయడంతో మంచి దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో మరిన్ని గ్రామాలను ఇలాంటి పంటల సాగు కోసం గ్రామీణ్‌మహల్ ఫౌండేషన్ వారు మరింత కృషి చేయాలని సూచించారు. గోధుమగూడ, జైదుపల్లి, సర్పన్‌పల్లి, తరిగోపుల గ్రామాల్లో నూనెగింజల పంటలను సాగు చేస్తున్న రైతుల కోసం నూనె తీసే యంత్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ధాన్యాలు, నూనెగింజలు ఉత్పత్తి చేసి వివిధ రకాల ఆహార పదార్థాలను మార్కెట్‌లో విక్రయిస్తే ప్రజలకు ఆరోగ్యంతో పాటు రైతులకు కూడా అధిక దిగుబడులు వస్తాయని సూచించారు. రోటరీ క్లబ్ వారు గోధుమగూడ గ్రామానికి రూ.2లక్షలు విలువ చేసే నీటి యంత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రవికుమార్, సంతోష, స్వరూప, ఎంపీటీసీ లక్ష్మమ్మ, ఉపసర్పంచి ప్రవీణ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, శాస్త్రవేత్తలు రవికుమార్, సతీష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి సయ్యద్ ఒమర్ జలీల్

నమోదైతేనే 'శాలసిద్ధి'

(మొదటిపేజీ తరువాయి) నమోదు చేయగా పది పాఠశాలల వారు వివరాలను నమోదు చేస్తున్నారు. మరో 16 బడుల సమాచారం నమోదును ఇంకా ప్రారంభించలేరు.

★ పెద్దేముల్ మండలంలోని 69 పాఠశాలలకు 64 పాఠశాలల్లో నమోదు ప్రక్రియను పూర్తిచేయగా మూడింటికి సంబంధించి ప్రగతిలో ఉండగా రెండు పాఠశాలల సమాచారం నమోదు చేయలేరు. ఇలా జిల్లాలోని 1,301 పాఠశాలల సమాచారం శాలసిద్ధిలో నమోదు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 997 బడుల వివరాలను పూర్తిచేశారు. 182 పాఠశాలల సమాచారం ప్రోగ్రెస్‌లో ఉండగా 122 పాఠశాలల్లో నమోదును ప్రారంభించలేదు. అయితే శాలసిద్ధిలో నమోదు చేసుకున్న పాఠశాలలకే భవిష్యత్తులో ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని అధికారులు అంటున్నా ఉపాధ్యాయులు లేని పాఠశాలలు, ప్రైవేట్ బడులే నమోదులో వెనకబడ్డాయి.

అంతర్జాలంలో పాఠశాల స్వరూపం

గతంలో యూడైస్ ఆధారంగా అంతర్జాలంలో విద్యార్థుల సమాచారాన్ని మాత్రమే నమోదు చేసేవారు. ఇకపై 'శాలసిద్ధి'లో పాఠశాలకు సంబంధించిన పూర్తిస్థాయి స్వరూపాన్ని తెలియజేస్తూ నిక్షిప్తం చేస్తున్నారు. పాఠశాలల స్థితిగతులను ప్రధానోపాధ్యాయులు భౌతికంగా పరిశీలించి తరగతులు, అక్కడున్న గదులు, భవనం తీరు, క్రీడామైదానం ఉందా... ఉంటే ఆటలాడేందుకు అనుకూలంగా ఉందా.., పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్య, వారికి సరిపడా ఫర్నిచర్ మొదలైన సమాచారాన్ని వెబ్‌సైట్‌లో పొందుపర్చాలి. అందులో ప్రధానోపాధ్యాయులు తరగతి గదుల పరిశీలన, ఉపాధ్యాయులు పాఠ్యప్రణాళికల తయారు, అమలుతీరు, ప్రణాళిక ప్రకారం విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన వివరాలను సైతం ఉండాలి. ప్రతి పాఠశాలకు ఒక వెబ్‌సైట్‌ను కేటాయించారు. నిర్దేశిత అంశాలకు సంబంధించిన సమాచారంతో పాటుగా పాఠశాలలో శిథిలావస్థకు చేరిన తరగతి గదులు, వంటగది సదుపాయం లేకుంటే ఆరుబయట చేస్తున్న వంటలు, విద్యార్థులకు ఫర్నిచర్ లేకుంటే అందుకు సంబంధించిన ఫోటోలను అప్‌లోడ్ చేయాలి. శిక్షణ పొందిన ప్రధానోపాధ్యాయులు పాఠశాల పూర్తిస్థాయి సమాచారం, ఫోటోలతో 'డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. శాలసిద్ధి. ఎన్‌యూఈపీఏ. ఓఆర్‌జీ' వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి. సమాచారాన్ని పొందుపర్చిన తర్వాత మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు వాటిని సందర్శించి ప్రధానోపాధ్యాయులు పొందుపర్చిన సమాచారం సరైనదేనా.. కాదా అనేది పరిశీలన చేస్తారు.

నమోదైతేనే భవిష్యత్తులో గుర్తింపు

–రాంరెడ్డి, బొంరాస్‌పేట ఎంఈఓ

శాలసిద్ధిలో ప్రతి పాఠశాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రధానోపాధ్యాయులు పొందుపర్చాలి. ఇకపై ఇందులో నమోదైన వివరాల ఆధారంగానే నిధులొచ్చే అవకాశాలు ఉండటంతో సద్వినియోగం చేసుకోవాలి. గడువు ముగిసినా ప్రభుత్వం మరోసారి ఈనెల 10 వరకు అవకాశం కల్పించటంతో పాఠశాలలో ప్రస్తుతమున్న సదుపాయాలు, ఇబ్బందులు, తదితర అంశాలను నమోదు చేసుకోవాలి. లేదంటే జాతీయస్థాయిలో పాఠశాలకు గుర్తింపు రాకపోగా నిధులకు ఇబ్బందులు ఎదురవుతాయి.



7 నెలలు వ తేదీ కొండలు

ప్రత్యేకతను చాటుకుంటున్న వికారాబాద్ భక్తులు

న్యూస్‌టుడే, పూడూరు

మానసిక ప్రశాంతత కోసం ఆలయానికి వెళ్లడం పరిపాటి. అయితే తిరుపతి వెంకన్న స్వామిని దర్శించుకోవడంలో ఆ భక్తులు మాత్రం తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. కొంత కాలం నుంచి కొత్త పద్ధతికి శ్రీకారం చుట్టారు. అదేమిటంటే...నెలలో ఏడో తేదీ వస్తుందంటే చాలు ఎన్ని పనులున్నా పక్కన పెట్టాల్సిందే. ఆ రోజున తిరుపతి వెంకన్న దర్శనం చేసుకోవాల్సిందే... వికారాబాద్ ప్రాంతానికి చెందిన కొందరు ఇలా క్రమం తప్పకుండా శ్రీవారిని దర్శించుకుంటున్నారు.

నెల రోజుల ముందే టికెట్లు..

తిరుపతికి రైలులో వెళ్లే ఈ భక్తులు నెల రోజుల ముందుగానే రిజర్వేషన్ చేయించుకుంటున్నారు. తిరుగు ప్రయాణం, స్వామి వారి దర్శనానికి కావలసిన టికెట్లు ముందుగానే బుక్ చేసుకుంటున్నారు. వరుసగా ఏడు నెలల పాటు తిరుపతికి రావటమే కాకుండా క్రమం తప్పకుండా ఏడో తేదీనే స్వామి వారిని దర్శించుకోవాలనే సంకల్పాన్ని పాటిస్తున్నారు. దాదాపు 1000 మంది భక్తులు ఇలా తిరుమల వెళ్తున్నారు. వీరిలో వికారాబాద్ జిల్లాలోని వివిధ మండలాలతో పాటు రంగారెడ్డి జిల్లా పరిధిలోని చేవెళ్ల, శంకర్‌పల్లి మండలాలు, షాద్‌నగర్ వంటి ప్రాంతాల నుంచీ ఉన్నారు.

● ప్రతి నెలా ఆరో తేదీన ఉదయం తమ సొంతూళ్ల నుంచి ప్రత్యేక వాహనాలు, రైలు, ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల్లో తిరుపతికి బయలుదేరుతారు. 7వ తేదీ ఉదయం తిరుమలకు చేరుకుంటారు. అనంతరం శ్రీవారిని దర్శించుకుంటారు. ఇలా చేయడం వల్ల తమకు ఎంతో ప్రశాంతత లభిస్తుందని పేర్కొంటున్నారు. వీరిలో పలువురు రాజకీయ నాయకులతో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు, వ్యాపారులు సైతం ఉంటున్నారు. ప్రతి నెలా ఆరో తేదీ వచ్చిందంటే చాలు రిజర్వేషన్లు దొరకని వారు సాధారణ బోగీల్లోనూ ప్రయాణం చేసి ఏడు కొండల స్వామిని దర్శించుకుంటున్నారు.

ఏడు వారాలు పూర్తయింది



– రాఘవేందర్, ఎమ్మెల్యే సహాయకులు, పరిగి

వెంకటేశ్వరుడి సన్నిధికి వరుసగా ఏడు వారాలు వెళ్లాం. ప్రతిసారి ప్రశాంతంగా స్వామి వారిని దర్శించుకున్నాం. అక్కడి వెళ్లిరావటంతో ఎంతో మానసిక ప్రశాంతత కలిగిస్తుంది. నాలో ఎంతో మార్పు వచ్చింది.

ముందుగానే ప్రణాళిక వేసుకుంటాం



– శ్రీనివాస్‌రెడ్డి, భక్తుడు, మంచన్‌పల్లి

నేను తిరుపతి వెళ్లడం స్వామిని దర్శించుకోవటం ఇది ఏడోసారి.. క్రమం తప్పకుండా స్వామి వారిని దర్శించుకోవటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాం. మా ప్రయాణం దర్శనం టిక్కెట్లు ముందుగానే తీసుకుంటాం.

రైలు కిక్కిరిసి పోతోంది: మ్యాడం, రఘు వ్యాపారి, పరిగి



ప్రతినెలా 7వ తేదీన తిరుమల స్వామిని దర్శించుకునేందుకు ఎంతో మంది వస్తుండటంతో వికారాబాద్‌లో రైలు, బస్సులు భక్తులతో కిక్కిరిసి కనిపిస్తున్నాయి. దర్శనం అయిన తరువాత ముందస్తుగా బుకింగ్ చేసుకున్న టికెట్లు కావటంతో వెంటనే ప్రయాణం అవుతున్నాం. దీంతో సమయం వృథా కావటం లేదు. పోవటానికి రావటానికి రెండు రాత్రులు దర్శనానికి ఒక పగలు మాత్రమే పడుతుంది.

యాప్‌ల యుగం... అతివలకు అభయం!



న్యూస్‌టుడే, నారాయణఖేడ్ రూరల్, పరిగి

చరవాణుల్లో ప్రత్యేకమైన మహిళల యాప్‌లు

ఉపయోగకరంగా ఉండడంతో విరివిగా వాడకం..

సమాజం అధునాతనవైపు అడుగులు వేస్తోంది. అందులో సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు. వృత్తిరీత్యా, చదువులు, ఉన్నత ఉద్యోగాలు ఇలా అన్ని రంగాల్లో వారి పాత్ర కీలకంగా ఉంటోంది. సమాజంలో సగభాగమైన వారికి భద్రత ప్రస్తుతం పరిస్థితుల్లో క్లిష్టంగా మారుతోంది. వారి భద్రతను వారే చూసుకునేలా సరికొత్త ఆలోచనలు కొంగొత్త యాప్‌లు అందుబాటులో ఉంటున్నాయి. దీని కోసం ఏదైనా కొత్తగా చేయాలనే తపనతో ప్రభుత్వాలు, ప్రైవేటు వ్యక్తులు వినూత్నమైన ఆలోచన సరళితో సరికొత్త యాప్‌లను రూపొందించి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. మహిళల భద్రతతోపాటు వారి ఆరోగ్యం, అందం, వస్త్రధారణ, ఇంటి అలంకరణ తదితరాలు అంతర్జాలంలోని వెబ్‌సైట్లలో అందుబాటులో ఉండగా ప్రస్తుతం చరవాణుల్లోకి యాప్‌ల రూపంలో వచ్చి చేరుతున్నాయి. మహిళల కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉన్న వివిధ యాప్‌లను తెలియజేస్తూ...వాటి ద్వారా ఉపయోగాలను వివరిస్తూ 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనం..

రక్షణ కోసం యాప్‌లు..



ఆపద సమయాల్లో, రాత్రుల్లో మహిళలు, యువతులు వెళ్లే పరిస్థితి ఉంటే కచ్చితంగా రక్షణకు సంబంధించిన యాప్‌లు అందుబాటులో ఉంచుకోవాలి. వెళ్లే సమయంలో ఆపద, విపత్కర పరిస్థితులు ఉంటే ఆ యాప్‌లను ఆన్‌చేసి ఉపయోగిస్తే చాలు వారు ఎక్కడ ఉన్నారు. ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారనే విషయాలను ఇతరులకు(పోలీసులకు) తెలియజేసేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీంతో వారిని చేరుకోవడానికి పోలీసులకు, ఇతరులకు సులువుగా తెలియజేయవచ్చు..

మహిళల భద్రతకు సంబంధించిన నిర్భయ, రక్ష, ఉమెన్ సేఫ్టీ తదితర రకాల యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. వాటిని అండ్రాయిడ్ చరవాణుల్లో డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. యాప్‌లో ఇచ్చిన సూచనల ఆధారంగా వివరాలు నమోదు చేసుకోవాలి. అనంతరం యాప్‌ను ఉపయోగిస్తే ఒంటరిగా వెళ్లే సమయంలో ఎలాంటి ఆందోళన ఉండదు. దీంతోపాటుగా మహిళలపై ఏ ప్రాంతంలో అధికంగా దాడులు జరుగుతున్నాయో గుర్తించేందుకు వీలు కలగడంతోపాటు ఆ ప్రాంతంలో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసే అవకాశం పోలీసులకు ఉంటుంది.

ఆరోగ్య భద్రత కోసం..

ప్రస్తుతం బిజీ జీవితంలో ఆరోగ్య సమస్యలు తీవ్రతరమవుతున్నాయి. చేసే పని, అందులో ఉండే ఒత్తిడులను తట్టుకొని విధి నిర్వహణలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న అతివలు అధికంగా ఉంటున్నారు. దీంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేకమైన యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ యాప్‌లు ఉపయోగించి ఆరోగ్యం కాపాడుకోవడానికి కావాల్సిన సూచనలు, సలహాలు తీసుకొని వాటిని పాటిస్తే ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ఉమెన్ హెల్త్ డైరీ పేరుతో యాప్ అందుబాటులో ఉంది. మానసిక రుగ్మతలు, ఇతర అనారోగ్య సమస్యలు, పని ఒత్తిడిలు, ఇలా అన్ని సమస్యలకు ఈ యాప్‌లో పరిష్కారం లభిస్తుంది..

శిరోజాల రక్షణ..



అందుకోసం కేశ సంరక్షణ కోసం ప్రత్యేకమైన సమయం కేటాయిస్తుంటారు మహిళలు. దీనికోసం ప్రత్యేక శ్యాంపులు, సబ్బులు ఉపయోగిస్తూ కాపాడుకుంటున్నారు. కేశ సంరక్షణ కోసం న్యూహేయిర్ 'స్టైల్ యాప్' అందుబాటులో ఉంది. ఇందులో కేశ సంరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, వివిధ రూపాల్లో శిరోజాలను ఏ విధంగా అమర్చుకునే టిప్స్, విపణిలో వచ్చే మార్పులను గుర్తించి దానికి అనుగుణంగా వాడుకునే అవకాశం ఉంటుంది.

ఇంటి అలంకరణకు...

ఇంటి అలంకరణలో మహిళల పాత్ర ఎంత కీలకమో ఇంటిని అందంగా తీర్చిదిద్దడంలో వారికి వారే సాటి.. సరికొత్త ఆలోచనలతో ఎప్పటికప్పుడు జరుగుతున్న మార్పులకు అనుగుణంగా సరికొత్తగా ఇంటిని అలంకరణ చేస్తుంటారు. ప్రస్తుత తరుణంలో ఇంటిని అలంకరించడం మరింత సులువయింది. ఇంటి అలంకరణ కోసం వేరుగా ఆలోచన చేయాల్సి పని లేకుండా పోయింది. ఇంటి అలంకరణ కోసం ప్రత్యేకమైన ఇంటీరియల్ డిజైల్ యాప్ అందుబాటులో ఉంది. ఏ గదిని ఏ విధంగా అలంకరించాలి. విదేశాలు, రిసాట్స్ వంటి స్థలాల్లో ఉన్న భవంతుల్లో ఏ విధమైన అలంకరణ ఉంది వంటి శైలిని ఈ యాప్ కళ్లకు కట్టినట్లు చూపుతోంది.

వేడుకల కోసం...



వేడుకల్లో ప్రత్యేకంగా కనిపించేందుకు అతివలు మేకప్ అవుతారు. ఇందులో ముఖ్యంగా వివాహాలు చేసుకునే వారైతే మరీ గంటల తరబడి మేకప్ వేసుకుంటుంటారు. ఈ కష్టాలన్నింటికి చెక్ పెట్టేందుకు సరికొత్త మేకప్ యాప్ అందుబాటులో ఉంది. ఆ యాప్ ద్వారా అధునాతన అలంకరణకు పెద్ద పీట వేసుకోవచ్చు.

అలంకరణ కు సూచనలు...



అతివల సౌందర్యానికి బ్యూటీ టిప్స్ అనే యాప్ అందుబాటులో ఉంది. ప్రస్తుత బిజీ జీవనంలో కారణంగా అందం పాడవుతోందని అనేక మంది అతివలు బాధపడిపోతున్నారు. వీరి బాధను దూరం చేసేందుకోసం ప్రత్యేకమైన యాప్ బ్యూటీ టిప్ అందుబాటు ఉంది. అందం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలుకువలను వివరిస్తూ, చక్కటి సూచనలు, సలహాలు తెలుసుకునే అవకాశం ఈ యాప్ ద్వారా ఏర్పడుతోంది.

అట్టహాసంగా యువజన క్రీడలు

తాండూరు, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని తాండూరులో అఖిల భారత విద్యార్థి పరిషత్, పటేల్ రవిశంకర్ స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో యువజన క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు నిర్వహించే ఈ పోటీలు శనివారం అట్టహాసంగా శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన పోటీల్లో తాండూరు నియోజకవర్గంలోని తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల నుంచి వచ్చిన యువతీ యువకులు పాల్గొన్నారు. వాలీబాల్ పోటీల్లో దాదాపు 40 జట్లు పాల్గొన్నాయి. మొదటి రోజు యువతీ యువకులకు వేర్వేరుగా నిర్వహించిన అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని విజేతలుగా ప్రకటించారు. పరుగు పందెం, లాంగ్ జంప్ తదితర విభాగాల్లో పోటీలు జరిగాయి. పోటీలను తిలకించడానికి యువకులు భారీగా తరలివచ్చారు. పోటీల్లో భాగంగా యువకులు క్రీడా జ్యోతితో 5కే రన్ నిర్వహించారు. మైదానంలో పటేల్ రవిశంకర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పటేల్ రవిశంకర్ క్రీడాపతాకాన్ని ఆవిష్కరించారు.

క్రీడలతో మానసికోల్లాసం

క్రీడల ద్వారా మానసికోల్లాసం కలుగుతుందని అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నకృష్ణారెడ్డి అన్నారు. తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం నిర్వహించిన యువజన క్రీడాపోటీలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. ముఖ్య వక్తగా హాజరైన కూరజయదేవ్ మాట్లాడుతూ దేశంలో 130 కోట్ల మంది జనాభా ఉన్నా ఒలింపిక్స్‌లో మాత్రం అరకొర బహుమతులే వస్తున్నాయన్నారు. నేటి యువకులు హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పటేల్ రవిశంకర్ ఛారిటబుల్ ఛైర్మన్ పటేల్ రవిశంకర్ మాట్లాడుతూ యువకులు స్వామి వివేకానందుడి స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాండూరు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు శంకర్‌నాయక్, రాజేందర్‌రెడ్డి, జయశ్రీ పటేల్, అఖిల భారత విద్యార్థి పరిషత్ జిల్లా ప్రముఖ్ కమల్‌రెడ్డి, బాగ్ ప్రముఖ్ లక్ష్మికాంత్ రెడ్డి, తాండూరు నగర శాఖ అధ్యక్షులు నరహరిరెడ్డి, జిల్లా భాజపా అధికార ప్రతినిధి పటేల్ విజయ్‌కుమార్, జిల్లా యువమోర్చ కార్యదర్శి గాజుల వివేక్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణముదిరాజ్, బాలేశ్వర్‌గుప్త, గాజుల శాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పరుగు పందెంలో యువకులు



వాలీబాల్ పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న పటేల్ రవిశంకర్

యువతుల విభాగంలో విజేతలు వీరే..

100 మీటర్ల పరుగులో యాలాల మండలం అగ్గనూరు గ్రామానికి చెందిన భువనేశ్వరి, ప్రశాంత, అరుణశ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. 800 మీటర్ల పరుగు పందెంలో యాలాల మండలం అగ్గనూరు గ్రామానికి చెందిన ప్రశాంత, మౌనిక ప్రథమ, ద్వితీయ స్థానాలు దక్కించుకున్నారు. తాండూరు పట్టణానికి చెందిన సావిత్రి, యాలాల గ్రామానికి చెందిన అనిత, మంగ్లీబాయి వరుసగా మూడు, నాలుగు, అయిదు స్థానాల్లో నిలిచారు. లాంగ్‌జంప్‌లో పగిడ్యాలకు చెందిన మనీష, యాలాలకు చెందిన సీత, తాండూరుకు చెందిన కె.భవానీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. షాట్‌పుట్‌లో బషీరాబాద్‌కు చెందిన శిరీష, తాండూరుకు చెందిన అంజలి, పగిడ్యాలకు చెందిన సంధ్య ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. డిస్కస్‌త్రోలో పగిడ్యాలకు చెందిన సంధ్య, కె. మనీష, రాధ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

యువకుల విభాగంలో..

యువకుల విభాగంలో 800 మీటర్ల పరుగులో తాండూరు చెందిన శ్రీనివాస్, మంబాపూర్‌కు చెందిన విజయ్‌కుమార్, యాలాలకు చెందిన మహిపాల్, అగ్గనూరు గ్రామానికి చెందిన సాయికుమార్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. 5 కిలోమీటర్ల పరుగులో మంబాపూర్‌కు చెందిన శ్రీనివాస్, యాలాలకు చెందిన కిషన్, రమేష్ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. షాట్‌పుట్‌లో అగ్గనూరు గ్రామానికి చెందిన మోహన్‌కుమార్, గఫార్, అక్రమ్, డిస్కస్‌త్రోలో యాలాల గ్రామానికి చెందిన రాజురాథోడ్, విశాల్, తాండూరు చెందిన శివరాం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారని పోటీల నిర్వాహకులు తెలిపారు.



- వేతనంతో కూడిన సెలవు మంజూరు
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై హర్షం
- రాష్ట్ర ప్రభుత్వమూ స్పందిస్తే మరింత మేలు

రక్తదానం.. ఉద్యోగులకు ప్రోత్సాహం

న్యూస్‌టుడే, వికారాబాద్

☛ ధారూర్ మండలం అల్లీపూర్‌కు చెందిన లక్ష్మి పురిటి నొప్పులతో వికారాబాద్ ఆస్పత్రికి వచ్చింది. పరీక్షించిన వైద్యులు సహజ ప్రసవానికి ఆస్కారం లేకపోవడంతో సిజేరియన్ శస్త్ర చికిత్స నిర్వహించాలని నిర్ణయించి పలు పరీక్షలు చేశారు. ఆమెకు రక్తం అవసరమని గుర్తించారు. రక్తనిధి కేంద్రంలో రక్తం లేకపోవడంతో హైదరాబాద్ నీలోఫర్ ఆస్పత్రికి వెళ్లాలని సిఫారసు చేశారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చింది.

☛ నవాబుపేట మండలానికి చెందిన సురేష్ ద్విచక్ర వాహనంపై వికారాబాద్‌కు పనిమీద వచ్చి తిరిగి వెళ్లసాగారు. కొత్తగడి సమీపంలో రహదారి ప్రమాదానికి గురై తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావం జరిగింది. వికారాబాద్ ప్రాంతీయ ఆస్పత్రిలో చేర్పించగా, చికిత్స నిర్వహించేందుకు రక్తం అవసరమైంది. అందుబాటులో రక్తం లేకపోవడంతో హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి వెళ్లాలని వైద్యులు సిఫార్సు చేశారు. ఉస్మానియాకు వెళ్లే సమయం లేక పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రి నిర్వాహకులు ఓ దాతకు ఫోన్ చేశారు. అతను వెంటనే వచ్చి రక్తదానం చేయడంతో విషమ పరిస్థితి నుంచి సురేష్ సురక్షితంగా బయట పడ్డారు.

– రక్తం అవసరమయ్యే సందర్భాలు, రక్తదానం అవసరం, దాతల చేయూతకు ఇవి చిన్న ఉదాహరణలు మాత్రమే. ఇది అందుబాటులో ఉంటే అధికశాతం ప్రాణాపాయ స్థితి నుంచి బయట పడవచ్చు.

జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఇలా..

- ☛ వికారాబాద్ జంక్షన్‌తో కలిపి 13 రైల్వే స్టేషన్లు ఉన్నాయి.
- ☛ 12 విభాగాలకు చెందిన 600 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.
- ☛ తపాలశాఖలో 15 తపాల ఉపకేంద్రాలు, 173 శాఖలు పని చేస్తున్నాయి
- ☛ వీటిలో 400 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు.

రక్తదానం చేస్తే.. వేతనంతో కూడిన సెలవు..

ఆయుష్షు నిలబెడుతుంది.. ఆరోగ్యంగా ఉంచుతుంది.. అంతటి అత్యున్నతమైనది రక్తం..! దాని విలువను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఉద్యోగుల్లో రక్తదానాన్ని ప్రోత్సహించే దిశగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రక్తదానం చేసిన ఉద్యోగికి వేతనంతో కూడిన సెలవును మంజూరు చేస్తూ తాజాగా కేంద్ర మంత్రిత్వశాఖ కార్యదర్శి సందీప్ సక్సేనా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో రక్తదానం చేసే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రోత్సాహం లభించినట్లయ్యింది. జిల్లాలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో 7,300 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరిలో కూడా రక్తదానం ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తే బాగుంటుందని పలువురు ఉద్యోగులు అభిప్రాయపడ్డారు.

పేరుకే రక్తనిధి కేంద్రాలు

ఆపత్కాలంలో బాధితులకు అండగా నిలిచి ప్రాణాలను నిలపాల్సిన రక్తనిధి కేంద్రాల్లోనే రక్తం నిండుకుంటోంది. ఈ పరిస్థితి దాదాపుగా అన్నిచోట్లా కనిపిస్తోంది. వికారాబాద్ జిల్లా కొస్తే... అసలు రక్తనిధి కేంద్రమే చాలా కాలం లేదు. గత ఏడాదే ఏర్పాటుచేశారు. అన్ని గ్రూపుల రక్తాన్ని అందుబాటులో ఉంచాల్సిన ఆస్పత్రి నిర్వాహకులు తగిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అత్యవసర సమయంలో రక్తం అవసరమైతే హైదరాబాద్‌కు వెళ్లాలని చీటీ రాసి వైద్యులు చేతులు దులుపేసుకుంటున్నారు.

● వికారాబాద్ రక్తనిధి కేంద్రం కొత్తది కావడంతో ఇంకా రక్తం నిల్వ చేసిన దాఖలాలు కనిపించడంలేదు. దాదాపు రెండు మాసాలుగా ఇదే పరిస్థితి నెలకొంది. తాండూర్ జిల్లా ఆస్పత్రిలో మాత్రం 34 యూనిట్ల రక్త నిల్వలు మాత్రమే ఉన్నాయి.

● వికారాబాద్ కేంద్రంలో 300 యూనిట్లు, తాండూర్‌లో 600 యూనిట్ల రక్తం నిల్వలు ఉండాలి. ఇందుకు భిన్నంగా జరుగుతుండటంతో రక్తం అవసరమైన వారికి ఇబ్బందులు తప్పడం లేదు.

కొరత నివారించాలి..

అత్యవసర తరుణంలో జిల్లా వాసులకు రక్తం కావాలంటే రాజధాని నగరానికి పరుగు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. అక్కడ యూనిట్ రక్తానికి రూ. 3 వేలకు పైగా వసూలు చేస్తున్నారు. ఆసుపత్రుల్లో జనాభాలో ఒక శాతం రక్త నిల్వలు ఉండాలి. రక్తదాన శిబిరాల నిర్వహణతోనే ఈ పరిస్థితిని నివారించవచ్చు. ఇందుకు ప్రభుత్వాసుపత్రుల వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేసీఆర్ కిట్లులతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగాయి. ఈ నేపథ్యంలో శస్త్ర చికిత్సల నిర్వహణకు అవసరమైన రక్తం కోసం తల్లడిల్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమయానికి రక్తం అందక ప్రాణాలు పోయిన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. అందుబాటులో రక్త నిల్వలను ఉంచడానికి అవసరమైన మార్గాలను అన్వేషించాలి.

ఈ పరిస్థితి ఎందుకంటే..

రెడ్‌క్రాస్ సంస్థ 2006లో అప్పటి రాష్ట్ర గవర్నర్ రామేశ్వర్‌ఠాకూర్ దృష్టికి రక్తనిధి, రక్తనిల్వల కేంద్రాల ఏర్పాటు ఆవశ్యకతను తీసుకెళ్లింది. స్పందించిన గవర్నర్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో 81 రక్త నిల్వలు, 16 రక్తనిధి కేంద్రాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా వికారాబాద్‌లో రక్తనిధి కేంద్రం, పరిగిలో రక్తనిల్వ కేంద్రం ఏర్పాటు చేశారు.

● 2010 జనవరి 19న అప్పటి ఎమ్మెల్యే ప్రసాద్‌కుమార్ రక్తనిధి కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రక్తనిధి కేంద్రాల నిర్వహణ బాధ్యతలను రెడ్‌క్రాస్ సంస్థ స్వీకరించింది. ఇందుకు జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పంద కాల పరిమితి 2017 జూన్ 30తో ముగిసింది. అయితే రక్తనిధి కేంద్రాల బాధ్యతలను ఆయా ప్రభుత్వ ఆస్పత్రులే నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచే రక్తానికి కరువొచ్చింది.

● రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు పలు ప్రత్యేక సందర్భాల్లో రక్తదాన శిబిరాలను నిర్వహించి రక్తాన్ని సేకరించి నిల్వలు పెంచేవారు. ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రుల పర్యవేక్షక వైద్యులకు రక్తదాన శిబిరాలు నిర్వహించే ఓపిక, తీరిక లేకపోవడంతోనే ప్రస్తుత దుస్థితికి కారణంగా చెప్పవచ్చు.

ఆపత్కాలంలో ఆదుకోవచ్చనే..

– ఎం.డి.సిద్ధిఖీ, రైల్వే టీటీఈ, వికారాబాద్



కేంద్ర ప్రభుత్వ నిర్ణయం బాగుంది. 2001లో రైల్వే ఉద్యోగంలో చేరిన అనంతరం ఇప్పటి వరకు తొమ్మిది సార్లు రక్తదానం చేశాను. ఒకరి రక్తదానంతో ముగ్గురిని ఆపత్కాలంలో ఆదుకోవచ్చన్న తపనే రక్తదానం చేయడానికి పురికొల్పింది. ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయంతో ఇకపై ఏడాదిలో కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలని నిర్ణయించుకున్నా.

ప్రోత్సహిం..

– శివకుమార్, ప్రధాన తపాల అధికారి, వికారాబాద్



ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా రక్తదానం చేసే సిబ్బందిని ప్రోత్సహిస్తా. ఇందుకు ప్రత్యేక సందర్భాల్లో ఉద్యోగులు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చేలా అవగాహన కల్పిస్తా. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేయాలి..

– నాంచేరి రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, సల్బత్రాపూర్, బంట్వారం



కేంద్ర ప్రభుత్వం మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉద్యోగులు రక్తదానం చేసేలా ప్రోత్సహించడానికి ఒకరోజు వేతనంతో కూడిన సెలవును మంజూరీ చేసేలా ఉత్తర్వులు జారీ చేయాలి. రక్తదానం చేసే సేవా గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలి. రానున్న రోజుల్లో రక్తం అందక మృతి చెందారన్న సమాచారం వినిపించకూడదు.



సుక్కేసినోళ్లకు...

చుక్కలు కనిపించాయ్!

- కట్టుదిట్టంగా వ్యవహరించిన ట్రాఫిక్ పోలీసులు
- మత్తు...చిత్తు నియంత్రణకు ప్రత్యేక వ్యూహం
- 2017లో 23 శాతం తగ్గిన ప్రమాదాలు

ఈనాడు, హైదరాబాద్

మితిమీరి మద్యం తాగి వాహనాలు నడిపితే... మీరు ఎక్కడున్నా మేం పట్టుకుంటాం.. అంటూ కొత్త సంవత్సరం ముందు రోజు మందుబాబులను హెచ్చరించిన ట్రాఫిక్ పోలీసులు అన్నంతపనీ చేశారు. మద్యం మత్తులో వేగంగా దూసుకెళ్లే వారికి చుక్కలు చూపించారు.

డిసెంబరు 31, 2017 నుంచి జనవరి 1, 2018 ఉదయం ఐదు గంటల వరకూ నగరంలో అన్ని రహదారులపై మోహరించారు. బైకు.. స్కూటర్.. ఆటో.. కారు.. ఇలా 22,500 వాహనాలను నిలిపారు. వాహన చోదకులకు శ్వాస పరీక్షలు నిర్వహించారు. మోతాదుకు మించి మద్యం తాగినట్టు నిర్ధరణ అయితే చాలు... వారూ.. వీరూ.. అన్న తేడాలేకుండా వెంటనే వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలోనే టీవీ యాంకర్ ప్రదీప్ చిక్కాడు. కొత్త సంవత్సరం వేళ రహదారులు రక్తసిక్తం కాకూడదన్న భావనతో పోలీస్ ఉన్నతాధికారులు ఇలా చేశారు. వీరి వ్యూహం ఫలించి కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా ఒక్క ప్రమాదమూ నమోదు కాలేదు.

సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం...

మద్యంతాగి వాహనాలు నడిపితే ఎలాంటి దుష్ఫలితాలొస్తాయన్న అంశాలను ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా రోజూ పోస్టింగ్‌లు ఉంచారు. సంయుక్త కమిషనర్(ట్రాఫిక్) డాక్టర్ వి.రవీందర్ స్వయంగా ట్విట్టర్‌లో డ్రంకెన్ డ్రైవ్ వద్దంటూ పలు సందేశాలను ట్వీట్ చేశారు. ఇక నగరం, శివారు ప్రాంతాల్లో మద్యంమత్తులో ఉన్న చోదకులు నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు చేస్తున్నారు. రాత్రివేళల్లో మలుపులు కనిపించపోవడం, వీధి దీపాలు లేకపోవడంతో మందుబాబులు రహదారులపైకి దూసుకెళ్తున్నారు. వీరు వెళ్తున్న ప్రాంతాల్లో రోడ్లు సరిగ్గాలేక గుంతల్లో పడుతున్నారు. వేగంగా వెళ్లే క్రమంలో ఇతరులను ఢీకొంటున్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లో మద్యం తాగి కారు నడిపిన డ్రైవర్ మెట్రో పిల్లర్‌ను ఢీకొనడంతో ఒకరు చనిపోగా... ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. నెల వ్యవధిలో మద్యంతాగి వాహనాలు నడిపిన చోదకుల కారణంగా ఐదుగురు చనిపోయారు. వీటన్నింటినీ ఫేస్‌బుక్, ట్విట్టర్‌లో ప్రస్తావిస్తూ.. మద్యంతాగి వాహనాలు నడపకూడదంటూ పోలీస్ అధికారులు సూచనలు చేశారు. అంతేకాదు.. వారి సూచనలకు స్పందించిన వారిని అభినందించారు.



క్రమంగా తగ్గుతున్నాయ్!

ఏడాది	ప్రమాదాలు	మృతులు
2013	2,409	447
2014	2,585	358
2015	2,485	380
2016	2,271	371
2017	2,034	302

'ఆధార్'తో అనుసంధానించి...

మందుబాబులను పట్టుకునేందుకు ట్రాఫిక్ పోలీసులు కొత్త పద్ధతులను కనిపెడుతుంటే... నిందితులేమో పోలీస్ వేటనుంచి తప్పించుకునేందుకు పలు ప్రయత్నాలు చేస్తున్నారు. పదేపదే మద్యంతాగి వాహనాలు నడుపుతున్నవారు ప్రమాదాలు ఎక్కువగా చేస్తున్నారని గుర్తించిన ఉన్నతాధికారులు వారి ఆధార్ నంబర్లు తీసుకుంటున్నారు. డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నప్పుడు ట్యాబ్‌తో ఫొటో తీసేప్పుడు వారి ఆధార్ నంబరును నమోదు చేస్తున్నారు. వీటిని వెంటనే కంట్రోల్‌రూంకు పంపుతున్నారు. కంట్రోల్ రూంలో మోతాదుకు మించి మద్యం తాగి వాహనాలు నడిపిన ప్రతి వ్యక్తి వివరాలు ఫొటో సహా ఉన్నాయి. ఇలా 36 వేల మంది ఫొటోలు, వివరాలు ప్రస్తుతం ట్రాఫిక్ పోలీస్ అధికారుల దగ్గర ఉన్నాయి. కేసుల భయంతో పేర్లు తప్పు చెప్పినా.. ఆధార్ నంబరు సక్రమంగా తెలపకపోయినా వెంటనే ట్యాబ్ పట్టేసుకుంది. ఒకటి అంతకుమించిన సందర్భాల్లో దొరికిన వారి వివరాల ఆధారంగా న్యాయస్థానంలో వారిపై నివేదికను ఇవ్వడం ద్వారా జైలు శిక్ష విధించేందుకు అర్హులంటూ అందులో నివేదించనున్నారు. ఇటీవలే ట్యాబ్‌ను మరింత ఆధునికీకరించారు. గతంలో రహదారి ఉల్లంఘనకు పాల్పడినా, ఈవ్‌టీజింగ్ చేసినా... ట్యాబ్ చెప్పేస్తుంది. ఉల్లంఘనల వివరాలు, పోలీసుల తాఖీదులూ ట్యాబ్ తెరపై ప్రత్యక్షమవుతాయి. వీటన్నింటి ద్వారా కొత్త సంవత్సరం మందుబాబుల దూకుడుకు అడ్డుకట్ట వేశారు. కొత్తఏడాది ప్రారంభంలోనే కాదు... ఏడాది ఆసాంతం పోలీసుల కట్టుదిట్టమైన చర్యల కారణంగా 2016తో పోలిస్తే 2017లో మొత్తం 23 శాతం ప్రమాదాలు తగ్గాయి.



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

బొట్టు పెట్టి చెబుతున్నాం..

'చెత్త' వేయొద్దని!

ఇంటింటికి తిరుగుతోన్న డ్వాక్రా మహిళలు

ఈనాడు, హైదరాబాద్

గ్రేటర్‌లో వ్యర్థాల ఉత్పత్తి పెరుగుతోంది. గతంతో పోల్చితే రోజుకు 500 టన్నులు అదనంగా వస్తున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దీనివల్ల చెత్త నిల్వ కేంద్రాల చుట్టూ జనాలు నివసించలేకున్నారు. జవహర్‌నగర్ చుట్టుపక్కలున్న గ్రామాల్ని వాతావరణ కాలుష్యం ఠారెత్తిస్తోంది. ఇదే 'వ్యర్థ' సంస్కృతి కొనసాగితే నగర వాతావరణం తీవ్రంగా దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈనేపథ్యంలోనే జీహెచ్‌ఎంసీ వ్యర్థాల నిర్వహణపై దృష్టి సారించింది. డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇచ్చి ఇంటింటి ప్రచారం చేపడుతోంది. ఇల్లాలికి బొట్టు పెట్టి.. చెత్తను తడి, పొడిగా వేరుచేయాలని కోరుతోంది.

పెరుగుతోన్న ఘన వ్యర్థాల సమస్య జీహెచ్‌ఎంసీకి వణుకు పుట్టిస్తోంది. రోజురోజుకు వ్యర్థాల ఉత్పత్తి పెరుగుతోందని, వాటిని ఎక్కడ వేయాలో తెలియక తల పట్టుకుంటున్నామని పారిశుద్ధ్య విభాగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. 'గతంలో రోజుకు 4 వేల టన్నుల మేర మున్సిపల్ వ్యర్థాలు వచ్చేవి. అవి కాస్తా 4,500 టన్నులకు పెరిగాయి. ఇప్పుడు ఆ పరిమాణం 5 వేల టన్నులకు చేరువైంది. ఏడాదిలో ఈ స్థాయిలో వ్యర్థాలు పెరగడం నగరానికి మంచిది కాదు. వాతావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. అలాగని అన్ని ప్రాంతాలపై ఈ ప్రభావం కనిపించదు. వ్యర్థాల నిల్వ జరుగుతోన్న ప్రాంతాల నుంచి ప్రమాదం విస్తరిస్తుంది. అది క్రమంగా నగరం మొత్తానికి పాకుతుంది. దుర్వాసనతో శ్వాస పీల్చుకోలేం. గాలులు వీస్తే చెత్త వీధుల్లోకి వస్తుంది. ఆయా ప్రాంతాల్లో నివసించలేని దుస్థితి ఏర్పడుతుంద'ని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దాన్ని అధిగమించేందుకు వ్యర్థాల నిర్వహణే దిక్కంటున్నారు. ముంబయి, పుణె వ్యర్థాలతో తీవ్రంగా నష్టపోయాయి. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు తలెత్తకూడదని ఇంటిస్థాయిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మహిళల్లో అవగాహన తెస్తున్నామని ముషీరాబాద్ ఉపకమిషనర్ కృష్ణశేఖర్ తెలిపారు.

ఎరువుల సంస్థలు కొంటున్నాయి.. ఇంటి నుంచి సేకరించే వ్యర్థాలను కొంతమేరకు దగ్గర్లోని డీఆర్‌సీ (డ్రై రిసోర్స్ సెంటర్)కి తరలిస్తోంది. అక్కడున్న కార్మికులు చెత్తలోని వేర్వేరు రకాల వస్తువుల్ని విభజిస్తున్నారు. కాగితం, ప్లాస్టిక్, ఇనుము, ఇతర లోహాలను మార్కెట్లో విక్రయించి స్వయం ఉపాధి పొందుతున్నారు. తడి చెత్తకు ప్రభుత్వ తాజా నిబంధన ఉత్తమ పరిష్కారం చూపింది. ఆ నిబంధనల ప్రకారం ఎరువుల కంపెనీలు రసాయన ఎరువులతోపాటు, సేంద్రియ ఎరువులను రైతులకు విక్రయించాలి. దాంతో అన్ని సంస్థలూ సేంద్రియ ఎరువును కొంటున్నాయి. అందులో భాగంగా జీహెచ్‌ఎంసీ డీఆర్‌సీ కేంద్రాల్లో తడి చెత్తతో తయారవుతున్న సేంద్రియ ఎరువుకు కొత్త మార్కెట్ ఏర్పడినట్లయింది. డీఆర్‌సీ కేంద్రాలతో చెత్త పరిమాణాన్ని కొంతవరకు తగ్గిస్తున్నామని, ప్రజలు ఇదే విధానాన్ని ఇంట్లో అవలంబిస్తే మరిన్ని ఫలితాలొస్తాయని కమిషనర్ జనార్దన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

వినూత్న ప్రచారంలో డ్వాక్రా మహిళలు..

వ్యర్థాలను వేరు చేయాలనే సందేశాన్ని చాటేందుకు జీహెచ్‌ఎంసీ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. డ్వాక్రా మహిళల్ని సీఆర్‌పీ (కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్)గా నియమించి ఇంటింటికి తిప్పుతోంది. తడి, పొడి వ్యర్థాలంటే ఏమిటి, వాటిని వేరు చేస్తే నగరానికి కలిగే ప్రయోజనం వంటి అంశాలపై సీఆర్‌పీలకు ముందుగా శిక్షణ ఇస్తున్నామని, అనంతరం వారితో ప్రచార కార్యక్రమం చేపడుతున్నామని అధికారులు తెలిపారు. ఇప్పటికే పంపిణీ చేసిన రెండు చెత్త డబ్బాలకు స్టిక్కర్లు అతికించి, గృహిణికి బొట్టు పెట్టి చెత్తను వేరు చేయాలని చెప్తున్నట్లు కమిషనర్ డాక్టర్.బి.జనార్దన్ రెడ్డి వివరించారు.



ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో గృహిణికి బొట్టుపెట్టి అభ్యర్థిస్తున్న సిబ్బంది

గీతలు లేకున్నా వాతలేనా?

- జరిమానాల మోత మోగించిన ట్రాఫిక్ పోలీసులు
- గ్రేటర్ పరిధిలో రూ.154.12 కోట్లు
- తీరు మార్చుకోవాలంటున్న వాహనచోదకులు



ఈనాడు, హైదరాబాద్

రహదారులపై తెల్లగీతలు లేకున్నా గీత దాటారంటూ చలానాలు... శిరస్త్రాణం లేకుండా వెళ్తుంటే వెనుక నుంచి టపటపమంటూ కెమెరాలతో ఫొటోలు.. ఒక్క నిమిషం రోడ్డుపై వాహనం నిలిపితే చాలు.. రాంగ్ పార్కింగ్ అంటూ జరిమానాలు.. ఇలా ట్రాఫిక్ పోలీసులు నగరంలో రహదారి నిబంధనలు ఉల్లంఘించారంటూ లక్షల్లో కేసులు నమోదు చేశారు. ఏడాది వ్యవధిలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లో రూ.154.12 కోట్లు జరిమానాల రూపంలో రాబట్టారు. ఇందులో సింహభాగం చలానాలు సైబరాబాద్ పోలీసులే జారీచేశారు.

రద్దీ మార్గాల్లో పర్యవేక్షణ అంతంతమాత్రమే

గ్రేటర్ పరిధిలో వాహనాల రాకపోకలు సాఫీగా సాగేలా మూడు కమిషనరేట్ల ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపడుతున్నారు. ఇక్కడి రోడ్లపై రోజుకు సగటున 35 లక్షల వాహనాలు తిరుగుతున్నాయి. జాతీయ రహదారులతో పాటు ఔటర్ రింగ్‌రోడ్డు, ప్రధాన నగరంలో వాహన రద్దీని నియంత్రించేందుకు.. 310 కూడళ్లు, టోల్‌ప్లాజాలున్నాయి. కూకట్‌పల్లి- ఎల్బీనగర్, సికింద్రాబాద్- హైటెక్ సిటీ ఈ రెండు ప్రధాన మార్గాల్లో సెలవు రోజులు, పండుగలప్పుడు మినహా నిత్యం ట్రాఫిక్ జామ్‌లే. సికింద్రాబాద్ నుంచి బేగంపేట ఫ్లైఓవర్ వరకు, బంజారాహిల్స్ రోడ్ నంబరు 2/3 నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు... ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నా పోలీసుల పర్యవేక్షణ అంతంతమాత్రమే. మెహిదీపట్నం నుంచి టోలిచౌకీ మీదుగా గచ్చిబౌలి వరకు సాయంత్రం, రాత్రివేళల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. కొందరు పోలీసులు స్పందిస్తున్నా.. మరికొందరు పోలీసులు, హోంగార్డులు మాత్రం చలానాలపైనే దృష్టి పెడుతున్నారు. ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో ట్రాఫిక్ జామ్‌లు నిత్యకృత్యం కావడంతో గంటకు వాహనాల సగటు వేగం 12 నుంచి 14 కిలోమీటర్లు మాత్రమే.



చలానాలు (2017)

కమిషనరేట్	కేసులు (లక్షల్లో)	జరిమానాలు (రూ.కోట్లలో)
హైదరాబాద్	32.63	31.30
సైబరాబాద్	20.16	96.32
రాచకొండ	7.37	26.50
మొత్తం	60.16	154.12

ప్రమాదాలను తగ్గించేందుకే..

ట్రాఫిక్ ఉల్లంఘనలతో జరిగే ప్రమాదాలను తగ్గించడానికే తాము కేసులు నమోదు చేస్తున్నామని పోలీస్ అధికారులు చెబుతున్నారు. కేసులు రాయడం తమకు ద్వితీయ ప్రాధాన్యమని, సాఫీ ప్రయాణమే అసలు లక్ష్యమని చెబుతున్నారు. ఇదే సమయంలో సర్వీస్ రోడ్లపై వాహనాలు నిలిపినా, నో-పార్కింగ్ బోర్డులు లేని చోట్ల ఆపినా సరే.. పోలీసులు చలానాలు పంపుతున్నారని పలువురు వాపోతున్నారు. హైదరాబాద్, సైబరాబాద్ పరిధుల్లో కూడళ్ల వద్ద తెల్లగీతలు కనిపించకపోయినా.. సీసీ కెమెరాలు అక్కడున్న వాహన చోదకుల ఫొటోలు తీసి కమాండ్ కంట్రోల్‌కు పంపుతుండగా.. అక్కడ నుంచి వాహన చోదకుల చిరునామాలకు ఈ-చలానాలు వెళ్తున్నాయి. కొత్త సంవత్సరం ప్రారంభం నుంచైనా పోలీసులు ఈ వైఖరి మార్చుకోవాలని వాహనదారులు విన్నవిస్తున్నారు.

మనుషులం.. కాస్త స్పందిద్దాం!

ఏది జరిగినా ప్రేక్షక పాత్రేనా..?



జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే

ఒక చిన్న కోతి పిల్ల రైల్వే విద్యుత్తు తీగ తగిలి కుప్పకూలింది. గమనించిన మరో కోతి వెంటనే దాన్ని అక్కున చేర్చుకుంది. కాపాడేందుకు శతవిధాల ప్రయత్నించింది. పక్కనే ఉన్న నీటిలో వేసింది. కిందకు పైకి లేపింది. గుండెల మీద బాదింది. ఆ కోతి పిల్లకు పునర్జన్మ ప్రసాదించింది..

– ఈ వీడియోను సామాజిక మాధ్యమంలో లక్షల మంది చూశారు. ఎంతో మంది లైక్‌లు కొట్టారు. ఇలాంటి ఘటనే తోటివారికి జరిగితే.. ఎంత మంది ముందుకొస్తున్నారు.? ధైర్యం చేసి సాయపడుతున్నారు.? చాలా తక్కువే అని చెప్పొచ్చు.

బుధవారం జూబ్లీహిల్స్‌లో జరిగిన బైక్ దోపిడీ ఘటనే ఇందుకు నిదర్శనం. రద్దీ మార్గంలో ముగ్గురు యువకులు ఒక వ్యక్తిపై కత్తులతో దాడి చేసి దోపిడీ చేస్తున్నా అక్కడున్న వాహనదారులల్లో ఒక్కరంటే ఒక్కరు స్పందించలేదు. బాధిత యువకుడు దుండగులను ఎదురిస్తున్నా.. అతనికి తోడుగా వెళ్లలేకపోయారు. సామాజిక మాధ్యమాలలో ఎవరో సాహసం చేస్తే చేసి వారికి సలామ్ అని మనసులో అనుకుంటున్నాం. మనవరకు వచ్చే సరికి ప్రేక్షకపాత్ర వహిస్తున్నాం. మనకెందుకులే అని భావిస్తున్నాం. మానవత్వాన్ని చంపుకొంటున్నాం.

ఇరుకైన మనసు!

ఇలాంటి సంఘటనలు ఇటీవలి కాలంలో చాలా జరుగుతున్నాయి. ఒక మహిళను వివస్త్రను చేసినా, ప్రేమ సాకుతో యువతీయువకులను కర్రలతో కొట్టి చంపేస్తున్నా.. సాంకేతికతతో అమానవీయాన్ని చరవాణులలో ప్రచారం చేస్తున్నా మనసు పెద్దదిగా చేసుకొని ఒక్క అడుగు ముందుకు వేయలేకపోతున్నాం.

- రెండు నెలల క్రితం జూబ్లీహిల్స్ రోడ్డు నం: 45 లోనూ జరిగింది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తన వాహనంపై వెళ్తుంటే అనుకోని ప్రమాదం చోటుచేసుకొంది. రోడ్డు పక్కన రక్తం కారుతూ పడి ఉన్న అతన్ని చాలా మంది చూస్తూ, దాటుతూ వెళ్లారే తప్ప ఒక్కరూ పట్టించుకోలేదు. చివరికి అటువైపుగా వెళుతున్న ఓ ఎక్సైజ్ అధికారి గమనించి తన వాహనంలో అపోలో ఆసుపత్రికి తరలించారు.
- గతేడాది ఆగస్టులో బెంగళూరులో బీజేపీ ఎమ్మెల్సీ జగ్గేష్ కుమారుడిని కొందరు వ్యక్తులు ఉదయం 9 గంటల ప్రాంతంలో కత్తులతో పొడిచారు. చుట్టూ ఉన్న వారు కాపాడేందుకు ప్రయత్నించకుండా తమ చరవాణులలో ఆ దృశ్యాలను బంధించేందుకు ప్రయత్నించారు.

ప్రమాదకర సాంకేతికత

సాంకేతికత అనేది ప్రజలకు ఉపయోగపడేదిలా ఉండాలి. కాని కొందరు సాయం చేయాల్సింది పోయి సాంకేతికతను ఉపయోగించి మెప్పు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. తాము తీసే దృశ్యాలను సామాజిక మాధ్యమంలో అప్‌లోడ్ చేసి అనుసరించే వారు చెప్పే మాటలతో తృప్తి చెందుతున్నారు. ఎంత మంది లైక్ కొట్టారో చూసుకుని అనుభూతి చెందుతున్నారు. గతి తప్పుతున్న ఈ హృదయ స్పందనపై ఇప్పటికే పలు దేశాల్లో చాలా సంస్థలు అధ్యయనాలు చేశాయి. ఇందులో అలాంటి కఠోర నిజాలు వెలుగుచూస్తున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు చుట్టుపక్కల ఉండే వారు కాపాడటానికి కన్నా ఎక్కువగా వీడియోలు, ఫొటోలు, సెల్ఫీలు తీసుకోవడానికి ఇష్టపడుతున్నారని ఆయా అధ్యయనాలు చెబుతున్నాయి.

కావాలి.. యాదగిరి ధైర్యం..

బైక్ దోపిడీ ఘటనలో యాదగిరి నుంచి కొంతం నేర్చుకోవాలి. దుండగులు కత్తుల చూపినా భయపడలేదు.. కసిగా వారితో పోరాడేందుకు ప్రయత్నించాడు. కిందకు తోసేసినా లేచి పోరాడారు. తన వాహనాన్ని దక్కించుకొనేందుకు చివరి వరకు రాజబోయిన యాదగిరి చేసిన ప్రయత్నం చాలా మందికి కనువిప్పులాంటిది. బుధవారం ఉదయం 11.35 నిమిషాలకు ప్రధాన రహదారిపై ముగ్గురు ఆగంతుకుల్లో ఇద్దరు కత్తులతో బెదిరించారు. అడ్డుకోబోతే పొడిచేందుకు వచ్చారు. శిరస్త్రాణమే ఆయుధంగా వారిని ఎదురించారు. వారి వద్దమారణాయుధాలున్నా వెరవక పెనుగులాడారు. తోసేసి బైక్‌తో ఉడాయించగా వారిపై హెల్మెట్ విసిరాడు. ఇక్కడ యాదగిరి ఒక్కడే.. కాని ఆయన చూపిన ధైర్యం, తెగువ ఇప్పుడు ప్రశంసనీయం 'నేను వారిని ఎదిరించేటప్పుడు చుట్టూ చూస్తున్న వారిలో ఒకరిద్దరు సాయం చేసినా వారిని పట్టుకొనేవాడినని యాదగిరి పోలీసుల విచారణలో తెలిపాడు.

మనకేంటి అనే ధోరణే.. – డాక్టర్ కళ్యాణచక్రవర్తి, మానసిక వైద్య నిపుణులు



ఏదైనా సంఘటన జరిగినప్పుడు చాలా మంది మాకెందుకులే అని అనుకుంటారు.. సాయం చేస్తే అది తమకే చుట్టుకుంటుందని భయపడుతుంటారు. పోలీసులు, కేసులు, కోర్టులు ఇవన్నీ అవసరమా అనే భావనలో ఉంటారు. మనిషి తనకుతాను గిరి గీసుకుని బయటికి రావడం లేదు. మనం అనే భావనకు దూరంగా ఉంటున్నారు. ఒకవేళ ఉన్నా..ఆ 'మనం' అనేదాంట్లో భార్య, పిల్లలను మాత్రమే చేర్చుకుంటున్నారు. అందుకే అపార్టుమెంట్లో పదుల కుటుంబాలు ఉన్నా.. పక్కింటి వారితో పరిచయం ఉండటం లేదు. అవరాలు తీరుతున్నాయి.. పక్కవారితో ఏం పని అని ఆలోచిస్తున్నారు. అందుకే సామూహికంగా జరిగే వేడుకలు పెరగాలి. అందులో నా భాగస్వామ్యం కావాలి.

ప్రగతి 'చక్రం'... ముంచుకొస్తున్న ప్రమాదం...!

- హడలెత్తిస్తున్న సిటీ బస్సులు
- సామర్థ్యం, నిర్వహణా లోపమే అంటున్న డ్రైవర్లు



కేపీహెచ్‌బీ కాలనీ ప్రధాన మార్గంలో చక్రం ఊడిపోవడంతో ఆగిన బస్సు

ఈనాడు, హైదరాబాద్

ఆర్టీసీ బస్సు వస్తోంది. పక్కకు తప్పుకోండి అనేలా నగరంలో సిటీ బస్సుల పరిస్థితి నెలకొంది. కాలం చెల్లిన ఆర్డినరీ బస్సులు.. సామర్థ్యం లేని మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు రహదారుల్లో తిరుగుతూ బెంబేలెత్తిస్తున్నాయి. నిర్వహణా లోపం, సామర్థ్యం లేని బస్సులు రోడ్డెక్కి ప్రయాణికులను, వాహనదారులను హడలెత్తిస్తున్నాయి. బస్సు చక్రాలు ఊడటం, గేరు మారక పోవడం, బ్రేకులు పడని బస్సులు పెను ప్రమాదాలకు సంకేతాలుగా మారుతున్నాయి. అదృష్టం కొద్ది ప్రాణ నష్టం జరగక పోయినా బస్సులోని ప్రయాణికులు గాయాల బారిన పడుతున్నారు. సీట్ల కింద ఉన్న అల్యూమినియం రేకులు ధ్వంసమై కూర్చున్న వ్యక్తి ఏక్షణంలోనైనా బస్సు చక్రాల మధ్య పడిపోయేంతటి ప్రమాదకర పరిస్థితుల్లో బస్సులున్నాయి. నడిరోడ్డు మీద బస్సులు ఆగిపోయిన పరిస్థితి నుంచి ప్రమాదాలకు కారణమయ్యేలా సిటీ బస్సుల పనితీరు మారింది. వరస సంఘటనలే ఇందుకు నిదర్శనం.

మరమ్మతులకు గురైన బస్సులు మచ్చుకు కొన్ని...

- హయత్‌నగర్ డిపో2కు చెందిన ఆర్డినరీ బస్సు మధ్యాహ్నం 3 గంటల సమయంలో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ప్రధాన మార్గంలో పరుగులు పెడుతోంది. అకస్మాత్తుగా బస్సుకు కుడివైపు ఉన్న రెండు టైర్లు ఊడిపోయి బయటకు వచ్చేశాయి. అనుభవం ఉన్న డ్రైవర్ అవడం వల్ల బస్సు కదలికలో తేడా రావడంతో బస్సు అద్దంలో చూసే సరికి టైర్లు పక్కకు జరిగి కనిపించాయి. దీంతో చాకచక్యంగా బస్సును ఎడమవైపు తీసుకుని ఆపేశారు. ఫలితంగా పెను ప్రమాదం తప్పింది.
- ముషీరాబాద్ డిపో2కు చెందిన మెట్రో ఎక్స్‌ప్రెస్ బుధవారం అమీర్‌పేటలో ముందువెళ్తున్న బస్సును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో ఉన్న ప్రయాణికులు నలుగురికి బస్సులోని ఇనుప రాడ్లు గట్టిగా తగలడంతో ముక్కు, మొఖాలు దెబ్బతిని గాయాలపాలయ్యారు. వీరిని ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. ఉదయం సమయంలో ఈ ప్రమాదం సంభవించగా బస్సుకు.. బస్సుకూ మధ్యన ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ సమయంలో ఎదురుగా బస్సు లేకుంటే ఇతర వాహనదారులు ప్రమాదం బారిన పడేవారు.
- బర్కత్‌పురా డిపోకు చెందిన ఆర్డినరీ బస్సు బుధవారం రాత్రి 11 గంటలకు కొండాపూర్ నుంచి కోఠి వెళ్తుండగా.. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు దాటిన తర్వాత సినీ నటుడు బాలకృష్ణ ఇంటికి ఎదురుగా ఉన్న రోడ్డు మధ్యన బస్సు చక్రాలకు ఉండే ఇరుసు విరిగిపోవడంతో ఆగిపోయింది. చీకటిలో కనిపించక వేగంగా వెళ్తున్న వాహనదారులు ఎక్కడ వెనుక నుంచి బస్సును ఢీకొంటారో అనే భయంతో అర్ధరాత్రి సమయంలో డ్రైవరు, కండక్టరు బస్సు వెనుకనే నిల్చొని వాహనాలను పక్కకు మళ్లించారు.
- ఓ ప్రయాణికుడు సికింద్రాబాద్‌లో మెహిదీపట్నం వెళ్లేందుకు బస్సు ఎక్కాడు. కొంతదూరం ప్రయాణించాక బస్సు కుదుపునకు గురై బస్సు కిందకు సీటు జారినట్టయ్యిందేంటా అని కంగారుగా చూశాడు. ఆందోళనకు గురైన ప్రయాణికుడు వెంటనే బస్సును ఆపి దిగిపోయాడు.

సామర్థ్యం లేనివి..

నగరంలో 29 ఆర్టీసీ డిపోల్లో 3840 వరకు బస్సులున్నాయి. వీటిల్లో సగానికి పైగా సామర్థ్యం లేనివే ఉన్నాయి. ఏసీ బస్సులు 100, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు 960, ఆర్డినరీ బస్సులు 2300 వరకు ఉన్నాయి. మెట్రో బస్సుల్లో 40 బస్సులను మూలన పడేశారు. మరికొన్నిటికి రూ.6 లక్షలు ఖర్చుచేసి మరమ్మతులు చేయిస్తున్నారు. ఆర్డినరీ బస్సులను మాత్రం అలాగే వదిలేయడంతో అవి శిథిలావస్థకు చేరుతున్నాయి.

పదుల సంఖ్యలో ఆగుతున్న బస్సులు..

గతంలో గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో ఎక్కడో ఒక చోట ఒకటి, రెండు బస్సులు ఆగేవి. ఆర్టీసీ బస్సు ఆగిపోతే దానిని తీవ్రంగా పరిగణించేవారు. ఇప్పుడు పదుల సంఖ్యలో ఆర్డినరీ బస్సులు ఆగిపోతున్నాయి. ఇప్పటికిప్పుడు ఏకంగా 400 బస్సులను తొలగించాల్సి ఉన్నా వాటినే నడుపుతూ ప్రయాణికులకు నరకం చూపిస్తున్నారు. మార్చి నాటికి 150 బస్సులను తొలగించాల్సిన పరిస్థితి ఉంది. ఇలా ఏటా 150 నుంచి 200 బస్సుల వరకూ తగ్గిపోతున్నా.. ఉన్నవాటినే నడుపుతూ ప్రయాణికులను అవస్థల పాలు చేస్తున్నారు. ఈ సంవత్సరం 185 కొత్త బస్సులు సమకూరుతాయనుకుంటున్నారు. అవి ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. అద్దె బస్సులతో ఆర్టీసీ నిండిపోయే ప్రమాదం ఏర్పడుతుందని సంస్థ సిబ్బంది వాపోతున్నారు.

నిఘానేత్రాల ఏర్పాటులో భేష్

న్యూస్‌టుడే, సికింద్రాబాద్

నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడం.. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ.. అసాంఘిక కార్యకలాపాలను అదుపులో ఉంచడం.. ఇలా వివిధ కారణాల కోసం అవసరమైన ప్రాంతాల్లో సీసీకెమెరాలను ఏర్పాటుచేసి, తద్వారా మంచి ఫలితాలు రాబడుతున్న విషయంలో ఉత్తరమండలం పరిధిలోని చిలకలగూడ ఠాణా భేష్‌గా నిలిచింది. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంలో నగరంలోనే ఆదర్శంగా ఈ ఠాణా పరిగణనలోకి రావడంతో అక్కడ ఎలాంటి కార్యచరణ అమలుపరుస్తున్నారో అధ్యయనం చేసేందుకు సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధికి చెందిన వెంకట్‌రెడ్డి, శ్రీనివాసరావుల నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైల బృందం చిలకలగూడ ఠాణాకు వచ్చింది. మొదటగా ఠాణాలోని కంట్రోల్‌రూం పరిశీలించారు. అనంతరం పద్మారావునగర్, బ్రూక్‌బాండ్‌కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఠాణా పరిధిలో నేరాల సంఖ్య అదుపులోకి వచ్చిన తీరు, నిఘానేత్రాల సాయంతో సాయంతో ఛేధించిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీసీకెమెరాల ఏర్పాటు కోసం చేసిన ప్రయత్నాలు, ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధుల చొరవ తదితర వివరాలను గోపాలపురం ఏసీపీ శ్రీనివాసరావు, ఠాణా అదనపు ఇన్‌స్పెక్టర్ కావేటి శ్రీనివాసులు వివరించారు.

ఠాణా పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు సరళి

చిలకలగూడ ఠాణా విస్తీర్ణం	11చ.కి.మీ
జనాభా	4లక్షలకుపైగా
గుర్తించిన భవంతులు	8391
ప్రతిపాదించిన సీసీకెమెరాలు	22,905
ఇప్పటివరకు ఏర్పాటుచేసినవి	3,240
మంత్రుల నిధులతో	85
కమ్యూనిటీ కెమెరాలు	75
మొత్తం ఏర్పాటుచేసిన కెమెరాలు	3,400

మిత్రపోలీసింగ్‌తో ఏర్పాటు..: మిత్రపోలీసింగ్ అమల్లోకి వచ్చాక ఠాణా పరిధిలో సీసీకెమెరాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కాలనీలు, బస్తీలు, అపార్టుమెంట్లు, వ్యాపారసముదాయాల యజమానులతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకోవడంతో కలిగే లాభాలను వివరించారు. అవగాహన పెంచుకున్న ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలీసులకు సహకరించారు. మంత్రులు పద్మారావు రూ.50లక్షలు, తలసాని శ్రీనివాస యాదవ్ రూ.15లక్షలను కేటాయించడం విశేషం. ఠాణా పరిధిలో ఉన్న ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్లు, ఆలయాలు, చర్చిలు, మసీదులు, ఇతర ప్రధాన కాలనీల్లో సీసీకెమెరాలను ఏర్పాటు చేశారు. ఏడాదిన్నర కాలంలో ఠాణా పరిధిలో జరిగిన చోరీలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి చాలా కేసులు సీసీ పుటేజీల ఆధారంగా పరిష్కరించగలిగారు. పీఎస్ పరిధిలో ఇరవై కాలనీలు, యాభైవరకు బస్తీలు ఉండగా ఇప్పటివరకు పదిహేను కాలనీలు, చాలావరకు బస్తీల ప్రజలు ముందుకువచ్చి సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు.

పద్మారావునగర్‌ను సేఫ్టీజోన్‌గా...: చిలకలగూడ ఠాణా పరిధిలోని పద్మారావునగర్ ప్రాంతాన్ని సేఫ్టీజోన్‌గా రూపొందించాలని పోలీసులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అందుకనుగుణంగా అక్కడి ప్రజలతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. అక్కడి ప్రజలు ముందుకువచ్చి వందకుపైగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు. చిలకలగూడ అదనపు ఇన్‌స్పెక్టర్ స్వంత నిధులతో నిఘానేత్రాల ఏర్పాటుతో కలిగే లాభాలను వివరిస్తూ ఓ పాట రూపొందించి ప్రజలకు చేరవేశారు. కాలనీలవారిగా యువతను ఐక్యం చేస్తూ వారితో ఇంటింటికి ప్రచారం చేయిస్తున్నారు. ఆదర్శ ఠాణాగా గుర్తింపు రావడంపై కావేటి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన కెమెరాలు నేరాల నియంత్రణకు ఎంతగానో దోహదం చేస్తున్నాయని తెలిపారు. సీసీ కెమెరాలను అందరూ ఏర్పాటు చేసుకునేలా సమావేశాల ద్వారా ప్రజల్లో చైతన్యం వచ్చేలా కృషిచేస్తామన్నారు.



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్టంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్ పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహనీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూదన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్

5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలిసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్ఠాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

కరెంట్ అఫైర్స్

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ

8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)



ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93% బి) 12.93%
సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్పిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు ఐదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిణామాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్‌హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి బి) బెంగళూరు
సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73% బి) 16.73%
సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1-డి	6-డి	11-సి	16-ఎ
2-బి	7-డి	12-బి	17-సి
3-ఎ	8-డి	13-సి	18-డి
4-బి	9-బి	14-బి	19-డి
5-బి	10-ఎ	15-సి	20-బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్రప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్సీలకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.

All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH

ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.



'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, but he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of no more than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer


- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

బింబూ & బబ్లూ — అండమాన్‌లో సాహసాలు 4



హాయ్ బుజ్జీ!

బాబోయ్... బాంబ్ సైక్లోన్!



అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలో మీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్న మాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే

– సిసిరో

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు ఏమిటి ఎలా



ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

– పి.గోవిందరెడ్డి, ఇంటర్, బద్వేల్, కడపజిల్లా

జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, ధృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శా వైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

– ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

చూడండి చెయ్యండి

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!



చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!



కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు







1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.

2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.

3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.



పాలేపల్లి నుంచి వెళ్తున్న ఐనాపూర్ గ్రామస్థులు

రోడ్డు బాగున్నా బస్సు రాదన్నా..!!

దోమ, న్యూస్‌టుడే: ప్రతి రోజు పరిగి నుంచి దోమ మీదుగా పాలేపల్లి, ఐనాపూర్ వైపు వెళ్లే మహబూబ్‌నగర్ బస్సు శనివారం పాలేపల్లి నుంచే వెళ్లిపోయింది. దీంతో ఐనాపూర్ గ్రామస్థులకు నడక ఇబ్బందులు తప్పలేదు. ఐనాపూర్ నుంచి వెళ్లాలంటే చెట్లు అడ్డుగా ఉన్నాయని ఇటీవల బస్సును రద్దు చేశారు. దీంతో ఐనాపూర్ గ్రామస్థులు శ్రమదానంతో రహదారికి అడ్డుగా ఉన్న పొదలు, చెట్లకొమ్మలను తొలగించారు. బస్సు ప్రయాణానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేశారు. స్పందించిన ఆర్టీసీ డీఎం డిసెంబరు 21 నుంచి బస్సును పునరుద్ధరించారు. గ్రామస్థులు సంతోష పడ్డారు. శనివారం ఉదయం, సాయంత్రం రెండు ట్రిప్పులు ఐనాపూర్ మీదుగా కాకుండా పాలేపల్లి నుంచి మోత్కూర్ మీదుగా వెళ్లిపోవడంతో ఐనాపూర్ వాసులు ఇబ్బంది పడ్డారు. శనివారం పరిగిలో సంత కావడంతో ఐనాపూర్‌కు చెందిన పలువురు బస్సులో వచ్చి పాలేపల్లిలో దిగి కాలినడక గ్రామానికి చేరుకోవాల్సి వచ్చింది. దారి బాగున్నా చోదకుడు గ్రామం వైపు రాలేదని పలువురు గ్రామస్థులు వాపోయారు. డీఎం స్పందించి ప్రతి రోజు బస్సు నడపాలని కోరుతున్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం	
11:00	పోవే..పోరా రిపీట్
12:00	ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00	ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00	పటాస్ పంచెస్ రిపీట్
03:00	కిర్రాక్ కిడ్స్ రిపీట్
సాయంత్రం	
04:00	పటాస్ రిపీట్
05:00	సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'
రాత్రి	
07:30	పటాస్ పంచెస్ రిపీట్
08:30	ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30	నా షో నా ఇష్టం రిపీట్
10:30	సినిమా చూపిస్త మావ రిపీట్
11:30	పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
- ★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 01:30, సా. 06:30, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవీ (ఉ. 09:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పెదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: **శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ, 09-30 యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, **శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ, 09-30 యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

జెమిని: **ఉదయం:** 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10-30 సినిమా: మురారి.

HBO: ఉదయం: 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, మధ్యాహ్నం: 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, సాయంత్రం: 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నాచ్: ది గ్రేటర్ గుడ్.

STAR MOVIES: **ఉదయం:** 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హజల్, 11-08 ప్రెడేటర్.

PIX: ఉదయం: 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. పూత, పిందె దశల్లో కందిలో చేపట్టాల్సిన సస్యరక్షణ
2. నువ్వులో ఎరువులు, నీటి యాజమాన్యం
3. జీరోటిల్లేజ్ విధానంలో మొక్కజొన్న సాగు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

రైతేరాజు

నీలి ఆకుపచ్చ నాచు వాడటం వల్ల లాభాలు: 30 శాతం వరకు నత్రజని రసాయన ఎరువును ఆదా చేసుకోవచ్చు. నత్రజనిని పొలం లోనే సులభంగా ఉత్పత్తి చేసుకోవచ్చు. నేల స్వభావాన్ని అభివృద్ధి పరుస్తుంది. ఎండలో ఆరబెట్టి చాలా కాలం వరకు నిల్వ ఉంచుకోవచ్చు. తక్కువ ఖర్చుతో వాడదగిన ఎరువు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

టమాటాలో సస్యరక్షణ

ఇటీవల టమాటా తోటలను పలు తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నాయని కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రంగారెడ్డి తెలిపారు.

నారుకుళ్లు: ఇది ఆశిస్తే నారు మొక్క మొదలు మెత్తబడి గుంపులుగా కుళ్లి చనిపోతాయి. మురుగునీటి వసతి సరిగా లేనపుడు నారు ఒత్తుగా ఉన్నపుడు ఈ తెగులు కన్పిస్తుంది. దీని నివారణకు నారుమడుల తయారీ లోనే జాగ్రత్తలు పాటించాలి. ఇసుక నేలలు, తేలిక నేలల్లోనే నారు పెంచాలి. భూమి నుంచి 6 అంగుళాల ఎత్తయిన మళ్లను తయారుచేసుకుని వరుసకు వరుసకు 10 సెం.మీ. ఎడంతో 1.5 సెం.మీ. లోతులో విత్తనాలను విత్తుకోవాలి. నారుమడిని విత్తనం వేయక ముందు వరిగడ్డితో చెత్తాచెదారంతో కాల్చివేయాలి. ఇలా చేయడం వలన తెగులు కలిగించే శిలీంధ్ర బీజాలు నశిస్తాయి. నారు పోసిన వారం తర్వాత లీటరు నీటికి బ్లైటాక్స్ 3 గ్రాములు కలిపి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చెయ్యాలి.



ఆకుమచ్చ తెగులు సోకిన ఆకు

బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు తాకిడికి ముందుగా ఆకుల మీద చిన్న మచ్చలు ఏర్పడి క్రమంగా గోధుమరంగుకు మారతాయి. ఈ మచ్చలు పెద్దవై నల్లబడతాయి. తెగులు సోకిన ఆకులు ఎండి రాలిపోతాయి. కాడలపై, కొమ్మలపై, కాయలపై మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు విత్తనం ద్వారా వ్యాపిస్తుంది. కనుక విత్తనాలను లీటరు నీటికి స్ట్రెప్టోసైక్లిన్ 200 మి.గ్రా. కలిపిన ద్రావణంలో అరగంట పాటు నానబెట్టి విత్తుకోవాలి. పైరుపై తెగులు కనిపించిన వెంటనే 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్‌ఆక్సీక్లోరైడ్ + ఒక గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ కలిపి తెగులు ఉధృతిని బట్టి పిచికారి చేసుకోవాలి.

ఆకుమాడు తెగులు: నాటిన చేలలో ఆకులపై కాండంపై నల్లటి మచ్చలు ఏర్పడతాయి. తెగులు సోకిన కాండం విరిగిపోతుంది. ఆకులు ఎండిపోతాయి. కాయల మీద మచ్చలు ఏర్పడి కుళ్లిపోతాయి. నివారణకు లీటరు నీటికి కార్బండిజమ్ + మాంకోజెబ్ 2 గ్రాముల చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.

కాయకుళ్లు తెగులు: ఈ తెగులు భూమిలోని శిలీంధ్రం వలన ఆశిస్తుంది. మొదట కాయలపై నీటి మచ్చలు ఏర్పడి ఆ తర్వాత గోధుమ రంగు లోకి మారి కాయలు మెత్తబడతాయి. నివారణకు కాయలు నేలకు తాకకుండా ఊతం ఏర్పరచాలి. తెగులు సోకిన పైరుపై ఒక శాతం బోర్డో మిశ్రమం లేదా లీటరు నీటికి కాపర్‌ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలి.

–న్యూస్‌టుడే, గరిడేపల్లి.

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
ఎ) అల్లూవియల్ సమూహం బి) లాటరైట్ సమూహం సి) చెర్నోజెమ్ సమూహం డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి

2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
ఎ) అరటి బి) కనకాంబరం సి) ద్రాక్ష - కార్నేషన్ డి) మామిడి, పనస, సపోట

3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు

4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు డి) ఏప్రిల్ మాసం

5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా – గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటిపక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి

6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి సి) ప్రక్క కొమ్మలు వస్తాయి డి) ఆకులు తెల్లగా మారిపోతాయి

7. ఖరీఫ్ సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) మే-జూన్ మొదటి వారము బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు

8. కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి–4444, జెఆర్‌సి–321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్‌ఓ–632) అనునవి ఏ పంట రకాలు?
ఎ) సంకర వరి బి) సంకర పత్తి సి) గోగు డి) జనుము

సమాధానాలు

1) సి 2) సి 3) ఎ 4) డి
5) ఎ 6) ఎ 7) సి 8) డి

నిర్ణయం సరే..

- బిర్యానీ చేయాలంటే నాణ్యమైన బియ్యం అవసరం
- ప్రస్తుతం ఇస్తున్న నిధులు సరిపోవని ఆందోళన
- పక్కా పర్యవేక్షణతోనే విద్యార్థులకు పోషకాహారం

అమలు సాధ్యమేనా!

న్యూస్‌టుడే, కుల్కచర్ల

- కుల్కచర్ల ఉన్నత పాఠశాలలో 500 మంది విద్యార్థులున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేదని విద్యార్థులు రెండు నెలల క్రితం రోడ్డెక్కారు.
- భోజనం బాగా తయారు చేయడం లేదని విద్యార్థుల తలిదండ్రుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వారికి ఎలాగోలా సర్దిచెబుతున్నారు.
- వారానికి మూడుసార్లు గుడ్డు ఇవ్వాల్సి ఉండగా జిల్లా వ్యాప్తంగా ఎక్కడా అమలు కావడం లేదు.

జిల్లా పరిధిలోని 18 మండలాల పరిధిలో మొత్తం 1075 పాఠశాలలు ఉన్నాయి. ఆయా బడుల్లో త్వరలో విద్యార్థులకు వెజ్ బిర్యానీ వడ్డించాలనే నిర్ణయంపై ఒకవైపు హర్షం వ్యక్తం అవుతున్నా మరోవైపు ఇది ఎంత వరకు సాధ్యమన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. క్షేత్రస్థాయి ఇబ్బందులను పరిష్కరించకుండా మోనూ మారిస్తే ఇబ్బందులు తప్పవని పలువురు పేర్కొంటున్నారు. ముఖ్యంగా నిధులు ఏమాత్రం సరిపోవని చెబుతున్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి ఒకొక్కరికి రూ. 4.13, ఉన్నత పాఠశాలలో చదువుతున్న వారైతే రూ. 6.8 చొప్పున వంట చేసే వారికి ప్రభుత్వం చెల్లిస్తోంది. అంతేకాకుండా ఒక్కో గుడ్డుకు రూ. 4 చొప్పున అందజేస్తోంది. వంద మంది విద్యార్థులకు ఇద్దరు వంట పని చేస్తున్నారు. వారికి రూ. 1000 చొప్పున చెల్లిస్తున్నారు. వంద మంది కంటే ఎక్కువ ఉంటే.. ప్రతి వంద మంది విద్యార్థులకు అదనంగా ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున ఇస్తున్నారు. ఇదంతా బాగానే ఉన్నా నిలకడలేని ధరలతో వెజ్ బిర్యానీ ఎలా సాధ్యమని ఏజెన్సీ మహిళలు వాపోతున్నారు.

ఆదేశాలు ఇలా..

ప్రభుత్వ పాఠశాలలు అన్నింటిలో ప్రతి శనివారం కూరగాయాలతో చేసిన బిర్యాని వడ్డించాలి. అదీ ప్రతి వారం ఒకే కాకుండా వివిధ రుచుల్లో చేయాలని సూచించింది. బఠాని పలావ్, కూరగాయాలతో కుర్మ, కాబూలి శనగలు, కూరగాయలు, మీల్‌మేకర్ వినియోగించాలని పేర్కొంది. అంతేకాకుండా మునక్కాయ ఆకులు, పెసర పప్పుతో కిచిడి, అన్నం - పెసర పప్పు, సోయచిక్కుడు కూర ఇలా విభిన్న రకాలు రుచికంగా తయారు చేసి విద్యార్థులకు అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించింది.



మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

పోషకాహారం సరిగ్గా అందడం లేదని అభిప్రాయపడింది. భోజనం తీరులో మార్పులు చేయాల్సిన అవసరం గురించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేసింది. ఈ మేరకు సర్కారు బిర్యానీ వడ్డించాలనే ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయాన్ని పాఠశాలల్లో గోడపై మోనూలో రాయాలని సూచించింది.

అమలైతే భేష్..

ఉదయం వేళ చాలా మంది విద్యార్థులు ఎలాంటి అల్పాహారం తీసుకోకుండా పాఠశాలకు వెళ్తున్నారు. మధ్యాహ్నం పాఠశాలలో పెట్టే భోజనంపై ఆధారపడుతున్నారు. దూర ప్రాంతం విద్యార్థులు ఇంటికీ రాత్రి 7 గంటల తర్వాత చేరుకుంటున్నారు. ఇంటికి వెళ్లే వరకు మళ్లీ ఏమీ తినడం లేదు. కొందరు పేదరికం కారణంగా రాత్రి భోజనం అంతంతమాత్రంగా ముగిస్తున్నారు. ఇది విద్యార్థుల ఎదుగుదలపై ప్రభావం చూపుతోంది. కొన్ని పాఠశాలల్లో మధాహ్న భోజనం సైతం అర కొరగానే ఉంటోంది. మోనూ చాలా పాఠశాలల్లో పాటించడం లేదు. ముఖ్యంగా గుడ్డు స్థానంలో అరటి పండుతో సరిపెడుతన్నారు. గుడ్డు ధర ఎక్కువగా ఉండటం వల్ల ఇలా చేస్తున్నామని ఏజెన్సీ మహిళలు పేర్కొంటున్నారు. పప్పుల ధరల్లో హెచ్చు తగ్గులతో ఒక్కోసారి నీళ్ల చారుతో సరిపెడుతున్నారు. కొన్ని బడుల్లో కట్టెల పొయ్యిలపై వంట వల్ల ఉడికీ ఉడకని భోజనం వడ్డిస్తున్నారు. దీంతో విద్యార్థుల్లో పోషకారహార లోపాలు వెలుగుచూస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో శనివారం కూరగాయలతో చేసిన బిర్యానీ వడ్డించడం వల్ల విద్యార్థులకు పోషకాలు అందుతాయని అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

పర్యవేక్షణ ఉంటేనే...

మారిన మెనూ ప్రకారం ప్రతి శనివారం మధ్యాహ్న భోజనంలో కూరగాయలతో బిర్యానీ అందించాలి. ఇందుకు ప్రస్తుతం ప్రభుత్వం చెల్లిస్తున్న నిధుల్లోంచే సర్దుబాటు చేసుకోవాలి. ఈ క్రమంలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి వారం పర్యవేక్షిస్తేనే అమలు అయ్యే అవకాశ ఉంది. లేకుంటే ఎప్పటి మాదిరిగానే చారు అన్నంతో సరిపెడతారని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా గిరిజన తండలు, అనుబంధ గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 30-80 మధ్య ఉంటోంది. ఇలాంటి చోట్ల వంట చేసే ఏజెన్సీలు తమకు గిట్టుబాటు కావడం లేదని చాలా సంవత్సరాలుగా వాపోతున్నారు. ఈ నేపథ్యంలో వారు బిర్యానీ వడ్డిస్తారా అంటూ తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యమైన బియ్యం అవసరం

– మహేష్, ఉపాధ్యాయులు



బిర్యానీ తయారు చేయాలంటే నాణ్యమైన సన్న బియ్యం అవసరం. ప్రస్తుతం ఇస్తున్న బియ్యంతో అంత రుచికరంగా రాదు. బిర్యానీ బియ్యం కొనుగోలు చేయాలంటే కొంత ఖర్చు పెరుగుతుంది. విద్యార్థులు తక్కువ సంఖ్య ఉన్న చోట్ల బిర్యానీ వడ్డించాలంటే వంట చేసే వారికి ఇబ్బందే. ప్రభుత్వం మోనూ మార్చే ముందు క్షేత్రస్థాయి సమస్యలను పరిగణలోకి తీసుకోవాలి.

ధరలను పెంచాలి

– హబీబ్, విద్యాధికారి, కుల్కచర్ల



కూరగాయలతో ప్రతి శనివారం బిర్యానీ వడ్డించాలనే నిర్ణయం బాగుంది. అయితే క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలి. బిర్యానీ కోసం ప్రత్యేకం బియ్యం, సరకులు ఇవ్వాలి. అంతేకాకుండా పథకం అమలపై పర్యవేక్షణ పెరిగాలి.



తాండూరులోని కందుల కొనుగోలు కేంద్రం

జోరుగా కందుల కొనుగోలు

- రూ.4.62 కోట్ల లావాదేవీలు నమోదు

న్యూస్‌టుడే, తాండూరు



తాండూరు విపణిలో తూకాలు

తాండూరు వ్యవసాయ విపణిలో కందుల విక్రయాల సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి శనివారం వరకు రైతులు రూ. 4.62 కోట్ల విలువ చేసే 11000 క్వింటాళ్ల కందులను విక్రయించారు. క్వింటాలు కందులకు వ్యాపారులు గరిష్ఠంగా రూ. 4,600 కనిష్ఠంగా రూ. 3,900 చెల్లించారు. సగటు ధర రూ. 4,200 దక్కింది. వానాకాలం సీజన్‌లో సాగు చేసిన కందుల దిగుబడులు నవంబరు నెలాఖరు నుంచే చేతికి అందాయి. డిసెంబరు 4వ తేదీ నుంచి రైతులు ఉత్పత్తులను విక్రయానికి తీసుకురావడం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం క్వింటాలు కందులకు రూ. 5,450 మద్దతు ధర ప్రకటిస్తే విపణిలో మాత్రం వ్యాపారులు తక్కువ ధరకే కొనుగోలు చేశారు. విపణిలో విక్రయాలు ప్రారంభమవుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వ పరిధిలోని నాఫెడ్ తాండూరులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించింది. విపణిలో తక్కువ ధరకు విక్రయించి నష్టపోవడం కంటే కొనుగోలు కేంద్రంలో మద్దతు ధరకు విక్రయించాలనే ఉద్దేశంతో రైతులు చేతికి అందిన దిగుబడులను ఇళ్లలో నిల్వ చేశారు. శనివారం నుంచి కొనుగోలు కేంద్రంలో సిబ్బంది కందులను కొనుగోలు చేయడం ప్రారంభించారు. 30 మంది రైతులు 362 క్వింటాళ్ల కందులను విక్రయించారు. ఇక్కడ కందులు విక్రయించిన రైతులకు అధికారులు వారం-పది రోజుల వ్యవధిలో డబ్బులను బ్యాంకు ఖాతాలో జమచేయనున్నారు. డబ్బులు అత్యవసరం ఉన్న రైతులు అప్పటి వరకు ఆగే పరిస్థితి లేకపోవడంతో శనివారం ఒకే రోజు రూ. 1772 క్వింటాళ్ల కందులను విక్రయించారు. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు తక్కువ ధర చెల్లించారు. క్వింటాలు కందులకు గరిష్ఠంగా రూ. 4,605 కనిష్ఠంగా రూ. 3,780 చెల్లించారు. సగటు ధర రూ. 4,285 చొప్పున చెల్లించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన కందులను వ్యాపారులు ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, జగ్గయ్యపేట, నరసరావుపేట, గుంటూరు తదితర ప్రాంతాలకు ఎగుమతి చేశారు.

సోమవారం నుంచి భారీగా..

తాండూరులోని కొనుగోలు కేంద్రానికి సోమవారం నుంచి కందులు అధికంగా రానున్నాయని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పేర్కొంటున్నారు. గడచిన డిసెంబరు నెల 25న కొనుగోలు కేంద్రం ప్రారంభమైనా సిబ్బంది కొనుగోలు ప్రారంభించలేదు. శనివారం విక్రయానికి తెచ్చి వాటిలో తేమ శాతం ఎక్కువగా ఉన్న కందులను తిరస్కరించారు.



లారీలో కందుల బస్తాలు నింపుతూ..

అర్హులు అందరికీ బోధనా రుసుం చెల్లించాలి: ఆర్.కృష్ణయ్య

మెహిదీపట్నం: బీసీల్లోని కొన్నిగ్రూపుల వారికి అన్ని పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం, మిగతా వారి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, శాసన సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆరోపించారు. బీసీ-ఇ (ముస్లింలు) బీసీ-సి(క్రిస్టియన్లు) బీసీ-బీ గ్రూపుల్లోని దూదేకుల, లద్దాఫ్, నూర్‌బాషా, జైన్, జొరాస్టియన్ కులాలకు చెందిన విద్యార్థులకు పూర్తిఫీజు చెల్లిస్తున్న ప్రభుత్వం మిగతా కులాల వారి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహిస్తుందని పేర్కొన్నారు. బీసీల్లోని అన్నిగ్రూపుల వారికి పూర్తి ఫీజులు చెల్లించాలనే డిమాండ్‌తో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు మాసాబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవన్‌ను శనివారం ముట్టడించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్. కృష్ణయ్య ప్రసంగించారు. ఇంజినీరింగ్, మెడిసిన్, ఎంబీఏ, ఎంసీఏ, డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరానికి సంబంధించి బీసీ విద్యార్థులకు రూ. 1600 కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాల్సి ఉండగా, ఇంత వరకు విడుదల చేయలేదని విమర్శించారు.

తాండూరు

7న చలో హైదరాబాద్

పెద్దేముల్, న్యూస్‌టుడే: రజకుల ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఆదివారం సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించే మహాసభకు రజకులు పెద్ద ఎత్తున తరలిరావాలని రజక జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగయ్య, కార్యదర్శి రాములు, కార్యనిర్వహణ కార్యదర్శి పాండు కోరారు. తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల నుంచి రజకులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

గ్రంథాలయ భవనానికి మోక్షం

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: తాండూరులోని గ్రంథాలయ అదనపు భవన నిర్మాణాన్ని పదేళ్ల క్రితం మొదలు పెట్టారు. నేటికీ అసంపూర్తిగానే ఉంది. దీని నిర్మాణం పూర్తి చేయడానికి గ్రంథాలయ సంస్థ జిల్లా కమిటీ సభ్యురాలు శోభారాణి కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఆమె శనివారం భవనాన్ని పరిశీలించారు. ఇంజినీరింగ్ అధికారులతో చర్చించారు. భవన నిర్మాణం పూర్తి చేయడానికి కావాల్సిన నిధులు తదితర అంశాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. దీంతో పదేళ్లుగా నిరుపయోగంగా ఉన్న భవనానికి మోక్షం లభించిందని పుస్తక ప్రేమికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పదేళ్ల క్రితం రూ.9లక్షలు

పాఠకుల సంఖ్యకు అనుగుణంగా గ్రంథాలయ స్థాయిని పెంచడానికి గ్రంథాలయ శాఖ పదేళ్ల కిత్రం



ఆవరణలో నాటిన మొక్కలు



పదేళ్లయినా అసంపూర్తిగా..

రూ. 9లక్షలు మంజూరు చేసింది. వీటితో అదనపు గది నిర్మాణం చేపట్టారు. గుత్తేదారు నిర్మాణ పనులు మొదలు పెట్టారు. సంవత్సరాలు గడిచినా పనులు పూర్తికాలేదు. దీంతో భవన నిర్మాణం అసంపూర్తిగానే ఉండిపోయింది. పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు పెరగడంతో భవన పరిసరాలు చిట్టడవిని తలపించాయి. ప్రస్తుతం జిల్లా గ్రంథాలయ కమిటీ సభ్యురాలి చొరవతో భవన నిర్మాణంలో కదలికొచ్చింది. పనులు ప్రారంభించడానికి పరిసరాలను శుభ్రం చేశారు. ప్రహరీ పక్కన మొక్కలు నాటారు. కమిటీ సభ్యురాలి కృషిని పాఠకులు అభినందిస్తున్నారు.

పరిస్థితి ఇదీ

పట్టణ జనాభాతో పాటు మండలాలు, గ్రామాలకు చెందిన వారితో కలిపి ప్రతిరోజూ దాదాపు 400 మంది ఇక్కడ పత్రికలు, పుస్తకాలు చదువుతారు. వీరితో పాటు మరో 3వేల మందికి పైగా సభ్యులు ఉంటారు. వీరంతా రోజు ఉదయం, సాయంత్రం గ్రంథాలయానికి వస్తారు. వీళ్లతోపాటు విద్యార్థులు, యువకులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారు గ్రంథాలయాన్ని ఆశ్రయిస్తారు. గ్రంథాలయంలో 30వేలకు పైగా వివిధ రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. గ్రూప్-1, గ్రూప్-2, బీఎడ్, డీఎడ్, ఎంబీఏ, ఎంసీఏ తదితర కోర్సులకు సంబంధించిన పుస్తకాలు ఉన్నాయి. ప్రాజెక్టు వర్క్ చేసుకోవడానికి విద్యార్థులకు అవసరమయ్యే సమాచారం ఇక్కడ లభిస్తుంది. ప్రస్తుత భవనం పాతబడిపోయింది. కూర్చోవడానికి సరిపోయేంత స్థలం అందుబాటులో లేకపోవడంతో పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. అదనపు భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తే ఇబ్బందులు తొలగుతాయని పాఠకులు పేర్కొంటున్నారు.



పరిసరాల్లో ముళ్ల పొదలు

తాండూరు పట్టణం, తాండూరు, యాలాల, పెద్దేముల్, బషీరాబాద్, న్యూస్‌టుడే:

సమస్య: తాండూరు పట్టణంలోని రహ్మత్‌నగర్ కాలనీలో మురుగు కాల్వలు పూర్తి స్థాయిలో లేకపోవడంతో మురుగు మడుగు కడుతోంది. దీంతో దోమలు పెరుగుతున్నాయి. అధికారులు స్పందించి మురుగు కాల్వలు పూర్తి స్థాయిలో నిర్మించాలి.
– సత్తార్, తాండూరు

సమాధానం: రహ్మత్‌నగర్ కాలనీలో మురుగు కాల్వలు పూర్తి స్థాయిలో నిర్మించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. **– భోగేశ్వర్లు, పురపాలక సంఘం కమిషనరు, తాండూరు**

సమస్య: తాండూరు పురపాలక సంఘంలోని వాల్మీకినగర్‌లో రాత్రి వేళ వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.
– శ్రీనివాస్, తాండూరు

సమాధానం: వాల్మీకినగర్ ప్రాంతంలో రాత్రి సమయంలో విద్యుత్ దీపాలు పూర్తి స్థాయిలో వెలగడానికి చర్యలు తీసుకుని సమస్య పరిష్కరిస్తాం.
– శ్రీనివాస్, ఏఈ, పురపాలక సంఘం తాండూరు

సమస్య: పగిడిపల్లి - రుద్రారం రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.
–ప్రకాష్‌గౌడ్, పగిడిపల్లి, యాలాల

సమాధానం: ప్రస్తుతం రోడ్డు నిర్మాణానికి నిధులు లేవు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయిస్తాం.
–గోపినాథ్, పంచాయతీ రాజ్‌శాఖ డీఈఈ,తాండూరు

సమస్య: గ్రామంలో మురుగు కాల్వలను శుభ్రం చేయడం లేదు. దీంతో మురుగు ముందుకు వెళ్లడం లేదు. **–బిచ్చప్ప, మన్‌సాన్‌పల్లి**

సమాధానం: రెండు రోజుల్లో గ్రామంలోని మురుగు కాల్వలన్నింటినీ శుభ్రం చేయిస్తాం.
– రవి, సర్పంచి, మన్‌సాన్‌పల్లి

సమస్య: మిషన్ భగీరథ పనుల్లో భాగంగా తీసిన గుంతల కారణంగా బషీరాబాద్ టాకీతండా నుంచి జయంతికాలనీ వరకు రోడ్డుపై మట్టి పడింది. వాహనాల రాకపోకలతో దుమ్ము లేచి ఇబ్బందులు పడుతున్నాం. మట్టిని తొలగించి సమస్యను పరిష్కరించాలి.
– మోహన్, బషీరాబాద్

సమాధానం: రోడ్డుపై పడిన మట్టిని తొలగించాలని మిషన్ భగీరథ సిబ్బందికి తెలియజేశాం. స్పందించలేదు. మరోసారి వివరించి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తాం. **– ఉమాదేవి, ఎంపీడీఓ బషీరాబాద్**

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



ఇందిరానగర్‌లో అవగాహన కల్పిస్తున్న నాయకులు

తాండూరు,న్యూస్‌టుడే: తాండూరు పట్టణంలోని ఇందిరానగర్, హమాలీబస్తీలో భాజపా స్థానిక నాయకులు, కార్యకర్తలు కేంద్రప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా ప్రతిఇంటికీ శౌచాలయం ఉండాలని, ఇందుకు నిధులు మంజూరు చేస్తోందని వివరించారు. ప్రజలు నిధులను సద్వినియోగం చేసుకుని శౌచాలయాలను నిర్మించుకోవాలని సూచించారు. నాలుగేళ్లుగా పట్టణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బంటారం భద్రేశ్వర్, బాలరాజు, భాస్కర్, సంగమేశ్వర్, నాయకులు బీరప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి. ఆర్. అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. తాండూరు ఆర్డీఓ వేణుమాధవరావును శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. జాతీయ పండగలైన జనవరి 26, ఆగస్టు 15న స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలతో పాటు అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని కోరారు. ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లోనూ ఈ నిబంధన అమలు చేయాలన్నారు. ఇందుకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, మాలమహానాడు పెద్దేముల్ అధ్యక్షులు రమాకాంత్, సీఐటీయూ తాండూరు డివిజన్ నాయకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీఓకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు



నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎం.రమేష్

ఎస్సీ విభాగం అధ్యక్షులుగా భాస్కర్

తాండూరు, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ తాండూరు మండల ఎస్సీ విభాగం అధ్యక్షులుగా జిన్‌గుర్తి గ్రామానికి చెందిన భాస్కర్ నియమితులయ్యారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎం. రమేష్ శనివారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ, ఎస్సీ విభాగాల అధ్యక్షులు ఉత్తమ్‌చంద్, సుధాకర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహులు, మాజీ కౌన్సిలరు వెంకట్‌రాములు తదితరులు పాల్గొన్నారు.

10న సర్వసభ్య సమావేశం

పెద్దేముల్,న్యూస్‌టుడే: మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 10వ తేదీన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీపీ వాణిశ్రీ, ఎంపీడీవో రామప్రసన్నలు తెలిపారు. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని వారు కోరారు.

తెరపై ఈనాడు

శాంత్‌మహల్	:	హలో
చంద్ర	:	ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయ్)
లక్ష్మీమహల్	:	జ్యూమంజి(వెల్‌కమ్ టు జంగల్)
శ్రీనివాస	:	2 కంట్రీస్

– న్యూస్‌టుడే, తాండూరు పట్టణం

భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్నిక

మోమిన్‌పేట: భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా విజయశ్రావణ్‌కుమార్‌ను ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్ తెలిపారు. తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న విజయశ్రావణ్‌కుమార్ సేవలను గుర్తించి రాష్ట్ర సంఘంలో స్థానం లభించిందని వివరించారు. భాషోపాధ్యాయ పదోన్నతులు కేవలం పండిత శిక్షణ చేసిన వారికే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నేడు గజ్వేల్‌లో నిర్వహించే ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కాలనీ కబుర్లు

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: తాండూరు పట్టణంలోని సాయిపూర్ కాలనీ వీధుల్లో చెత్త తొలగించడం లేదు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి వీధుల్లో చెత్తను పారిశుద్ధ్య కార్మికులు తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తాండూరు

జీవన్గీ వంతెనను పరిశీలించనున్న మంత్రి

బషీరాబాద్, న్యూస్‌టుడే: బషీరాబాద్ మండలం జీవన్గీ వంతెనను ఈ నెల 7వ తేదీన మంత్రి మహేందర్‌రెడ్డి పరిశీలించనున్నట్లు ఎంపీపీ కరుణ తెలిపారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తెరాస నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆమె కోరారు.

లీకేజీలతో తాగునీరు వృథా..!

- అపరిశుభ్రంగా మారుతున్న దారులు
- పట్టించుకోని అధికారులు

న్యూస్‌టుడే, బషీరాబాద్: తాగునీటి పైపులు లీకేజీలు అవుతుండడంతో నీరంతా వృథా అవుతోంది. దీంతో రహదారులు బురదమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా స్పందించడం లేదని అంటున్నారు. బషీరాబాద్ మండలం జీవన్గీ బర్కాల, జీవన్గీ ఎస్సీ కాలనీ, గొట్టిగకలాన్ ప్రధాన వీధిలోని పైపులైన్లు కొన్ని రోజులుగా లీకవుతున్నాయి. కొన్ని చోట్ల మురుగునీటి కాల్వల వద్ద పైపులు ఉండడంతో నీరు కలుషితమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందర్‌చేడ్ ఎస్సీ కాలనీ, దామర్‌చేడ్, కాశింపూరు శివారు వద్ద పైపులకు లీకేజీలు ఉన్నాయి. కలుషితమైన నీటిని తాగడంతో రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి పైపులైన్ లీకేజీలకు మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


అపరిశుభ్రంగా మారిన దారి..

వెంటనే మరమ్మతులు చేయిస్తాం..

–ఉమాదేవి, ఎంపీడీఓ, బషీరాబాద్

మండలంలో తాగునీటి పైపులు ఎక్కడెక్కడ లీకేజీలు ఉన్నాయో గుర్తించి వెంటనే మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచిస్తాం. కుళాయి గుంతల్లో నీరు కలుషితంగా వస్తున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. పక్షం రోజులకోసారి తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలని, శుభ్రమైన నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తాం.


జీవన్గీలో...


గొట్టిగకలాన్‌లో లీకవుతున్న పైపులైన్


వృథాగా పోతున్న నీరు

క్రీడలతో మానసిక ఉల్లాసం


గెలుపొందిన జట్టు

వికారాబాద్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక ఉల్లాసమని తెరాసవి రాష్ట్ర సమన్వయకర్త శుభప్రద్‌పటేల్ అన్నారు. పట్టణంలోని ఎస్ఏపీ క్రీడా మైదానంలో న్యాయవాదుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో రవి- మహిపాల్ జట్లు తలపడ్డాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని, అప్పుడే జీవితంలో ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తట్టుకునే శక్తి వస్తుందని వివరించారు. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. వారంలో ఒక రోజు క్రీడలు ఆడడం ద్వారా మనస్సు ఉల్లాసంగా ఉంటుందన్నారు. అనంతరం గెలుపొందిన రవి జట్టుకు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాజశేఖర్, మాధవరెడ్డి, లక్ష్మణ్, వెంకట్ తదితరులు ఉన్నారు.

నేడు రెడ్డి జాగృతి సమావేశం

బషీరాబాద్, న్యూస్‌టుడే: రెడ్డి జాగృతి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి బషీరాబాద్ మండలం నుంచి రెడ్డి సామాజిక వర్గం వారు తరలిరావాలని సంఘం అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మురళీమనోహర్‌రెడ్డి ఒక ప్రకటలో కోరారు. ఆదివారం ఉదయం 11 గంటలకు తాండూరులోని గురుదేవ్ గురుకుల్ విద్యాలయంలో జరిగే సమావేశానికి అన్ని గ్రామాల రెడ్డిలు హాజరవ్వాలన్నారు. గ్రామ, మండల స్థాయి కమిటీల నియామకంపై చర్చించనున్నట్లు తెలిపారు.

నేడు భాజపా విస్తృతస్థాయి సమావేశం

పెద్దేముల్,న్యూస్‌టుడే: భాజపా మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక శంభులింగేశ్వర ఆలయం ఎదుట నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు సర్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ప్రహ్లాద్‌రావు, ప్రధాన కార్యదర్శి ఉప్పరి రమేష్‌కుమార్‌లు హాజరవుతారని వివరించారు. కార్యకర్తలు సకాలంలో సమావేశానికి పాల్గొనాలని ఆయన కోరారు.

ఓబీసీ మోర్చా సమావేశం

తాండూరు, న్యూస్‌టుడే: వికారాబాద్‌లోని గుప్తా గార్డెన్‌లో ఆదివారం ఉదయం 11 గంటలకు ఓబీసీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహిస్తారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కాటం నర్సింహయాదవ్, జిల్లా భాజపా అధ్యక్షులు కరణం ప్రహ్లాదరావు హాజరవుతారని జిల్లా మోర్చా అధ్యక్షులు బొప్పి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి జిల్లా కార్యవర్గ ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

రోడ్డు మధ్యలో నిలిచిన బస్సు

వాహనదారులకు ఇక్కట్లు

పెద్దేముల్, న్యూస్‌టుడే: మండల కేంద్రం పెద్దేముల్‌లో ఆర్టీసీ బస్సు సాంకేతిక లోపంతో రోడ్డు మధ్యలో నిలిచిపోయింది. దీంతో మధ్యాహ్నం వరకు రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయాయి. శనివారం ఉదయం నాగులపల్లి నుంచి తాండూరు వెళ్లే ఆర్టీసీ బస్సు పెద్దేముల్‌కు ఉదయం 8 గంటలకు చేరుకుంది. కళాశాల, పాఠశాల విద్యార్థులు, ప్రయాణికులు కొంత మంది దిగారు. తాండూరు వెళ్లడానికి బస్సులో మరో 40 మంది వరకు ప్రయాణికులు ఉన్నారు. బస్సును డ్రైవర్ ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో బస్సు కదల్లేదు. దీంతో విద్యార్థులు, ప్రయాణికులు మరో బస్సులో గమ్యస్థానాలకు వెళ్లిపోయారు. బస్సు రోడ్డు మధ్యలో ఆగిపోవడం వల్ల వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మధ్యాహ్నం 12 గంటల తర్వాత మోకానిక్‌లు వచ్చి మరమ్మతు చేశారు. దీంతో సమస్య తీరింది.


ఘటనా స్థలంలో బస్సు

పది ఫలితాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ధారూర్, న్యూస్‌టుడే: పది ఫలితాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా పర్యవేక్షణ అధికారులు సూచించారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని నాగారం, తరిగోపుల, కేరెల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెనకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. అనంతరం విద్యార్థుల రాత పుస్తకాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ బృందం సభ్యులు చంద్రప్ప, రవికుమార్, అశోక్, మండల విద్యాధికారి బాబుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌పై కళాజాత

పెద్దేముల్, న్యూస్‌టుడే: పెద్దేముల్‌లోని గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం ఉదయం స్వచ్ఛభారత్‌పై కళాకారులు ప్రదర్శన నిర్వహించారు. ఆటపాటల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


పాటలు పాడుతున్న కళాకారులు

అందరి సహకారంతో మండలాభివృద్ధి


పాలనాధికారికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీడీఓ శైలజారెడ్డి

మోమిన్‌పేట, న్యూస్‌టుడే: మండలాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మోమిన్‌పేట ఎంపీడీఓ శైలజారెడ్డి పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా పాలనాధికారిగా బాధ్యతలు స్వీకరించిన సయ్యద్ ఒమర్ జలీల్‌ను ఎంపీడీఓ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మోమిన్‌పేట మండలాభివృద్ధికి పాలనాధికారి సూచనల మేరకు పని చేస్తామని ఆమె తెలిపారు. మండలాన్ని అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని వివరించారు. ఆమె వెంట మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కూరగాయల ధరలు

తాండూరు పట్టణం: తాండూరు పట్టణంలోని చిల్లర విపణిలో శనివారం పలికిన కూరగాయల ధరలు కిలోకు రూ.లలో టమాటా రూ.10, బెండకాయలు 40, పచ్చిమిర్చి 30, వంకాయలు 20, బంగాళాదుంపలు 20, క్యారెట్ 60, బీరకాయలు 60, ఉల్లిగడ్డలు 40, దొండకాయలు 40, బీన్స్ 60, క్యాప్సికం 40, క్యాబేజీ 40, క్యాలీఫ్లవర్ 40, చిక్కుడు రూ.40.

వికారాబాద్

కాలసూచిక ఆవిష్కరణ

వికారాబాద్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆల్ ఉర్దూ ఉపాధ్యాయుల అసోసియేషన్ 2018 కాలసూచికను జిల్లా పాలనాధికారి సయ్యద్ ఒమర్ జలీల్, ఇన్‌ఛార్జి సంయుక్త పాలనాధికారి సంధ్యారాణి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూటీఏ జిల్లా అధ్యక్షుడు సలీం, జిల్లా కార్యదర్శి హరీఫ్, ఉపాధ్యక్షుడు నసిరోద్దీన్, నైమత్, యూనస్ తదితరులు ఉన్నారు.

స్వచ్ఛత సాధిస్తాం.. నిధులు రాబడతాం..!

- పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి
- కేంద్ర అవార్డు దక్కించుకోవడమే లక్ష్యం



దస్త్రాలను పరిశీలిస్తున్న దిల్లీ బృందం



శుభ్రం చేసిన తర్వాత ముగ్గు వేస్తున్న కూలీలు



అవగాహన కల్పిస్తున్న పురపాలక సిబ్బంది

వికారాబాద్ మున్సిపాలిటీ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం పురపాలక సంఘాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందుకు గాను రాష్ట్రంలోని 41 పట్టణాలను ఎంపిక చేసింది. ఇందులో వికారాబాద్ పట్టణం ఒకటి. మార్కుల ఆధారంగా పట్టణానికి నిధులు విడుదల చేయనుండడంతో పురపాలక సంఘం అధికారులు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఎక్కువ మార్కులు సాధించి అవార్డును సొంతం చేసుకోవాలని పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ప్రతి రోజు పురపాలక సిబ్బంది రెండు వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పించి, పట్టణాన్ని చెత్త రహితంగా మార్చడానికి ప్రజలు సహకరించాలని కోరుతున్నారు. వార్డుల్లో మురుగు కాల్వల్లో పేరుకుపోయిన మురుగు, చెత్తను పారిశుద్ధ్య సిబ్బంది తొలగిస్తున్నారు. సిద్దార్థ కళాశాల విద్యార్థులకు కళాశాలలో సమావేశాన్ని ఏర్పాటు చేసి స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. వికారాబాద్ పురపాలక సంఘంలో నిధుల కొరత విపరీతంగా ఉంది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అధిక మార్కులు సాధిస్తే పట్టణం మరింత అభివృద్ధిని సాధించవచ్చని స్థానికులు, పురపాలక సంఘం అధికారులు భావిస్తున్నారు.

దిల్లీ బృందం పరిశీలన..

గురు, శుక్రవారాల్లో దిల్లీ నుంచి వచ్చిన పర్యవేక్షణ బృందం ప్రతినిధులు పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి పనులను పరిశీలించారు. పట్టణ ప్రజల అభిప్రాయాన్ని సేకరించారు. ఈ బృందం ఎక్కువగా పట్టణంలో మౌలిక వసతులు.. వివిధ వార్డుల్లో పారిశుద్ధ్యం తదితర అంశాలను పరిశీలించారు. ఘన వ్యర్థాల నిర్వహణ, వీధుల శుభ్రం, ఇంటింటి నుంచి చెత్త సేకరణ ఏ విధంగా చేస్తున్నారు. బహిరంగ రహిత మల విసర్జన, పార్కుల నిర్వహణ, తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం, కంపోస్టు తయారీ, నీటి సరఫరా, స్వచ్ఛ భారత్‌తో సహా 37 అంశాలను ప్రాతిపదికగా తీసుకుని మార్కులు వేశారు.



బృందం ప్రతినిధులు

జాతీయ స్థాయిలో మంచి మార్కులు సాధిస్తాం...

– కమిషనర్ బి.సత్యనారాయణరెడ్డి

వికారాబాద్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్-2018 కార్యక్రమాన్ని దిల్లీ బృందం అధ్యయనం చేసింది. జాతీయ స్థాయిలో వికారాబాద్ పట్టణం మంచి మార్కులు సాధిస్తుందన్న నమ్మకం ఉంది. ఈ బృందం అధ్యయనం చేసిన వాటిలో అన్ని అంశాలు వికారాబాద్ పట్టణంలో అమలు చేస్తున్నాం.

మర్పల్లి, బంట్వారం, మోమిన్‌పేట, న్యూస్‌టుడే:

సమస్య: గ్రామంలోని ట్యాంకు శిథిలావస్థకు చేరింది. దీంతో ఆందోళనకు గురవుతున్నాం.

– రాములు, కోటమర్పల్లి

సమాధానం: విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మరోసారి సమస్యను వివరించి పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

– స్వప్న, పంచాయతీ కార్యదర్శి

సమస్య: గ్రామంలో అంతర్గత రహదారులు సక్రమంగా లేవు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

– అరుణ్, నర్సాపూర్ తండా

సమాధానం: సిమెంటు రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కావాల్సి ఉంది.

– అనిల్‌కుమార్, సర్పంచి, నర్సాపూర్

సమస్య: మండల పరిధిలోని ఎన్నారం గ్రామంలోని బీసీ కాలనీలో విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా మారింది. వెంటనే కంచె ఏర్పాటు చేయించాలి.

– బాలేష్, గ్రామస్థుడు

సమాధానం: సంబంధిత అధికారులతో మాట్లాడి నియంత్రిక చుట్టూ కంచె ఏర్పాటు చేసి త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం.

– శ్రీనివాస్, సర్పంచి

సమస్య: జిన్నారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురుగు కాల్వలు నిండిపోయాయి. దీంతో దుర్వాసన వస్తోంది.

– బందెయ్య, జిన్నారం

సమాధానం: త్వరలో మురుగు కాల్వలను శుభ్రం చేసి సమస్యను పరిష్కరిస్తాం.

–మల్లేశం, సర్పంచి

సమస్య: గ్రామంలోని బీసీ కాలనీలో మురుగు కాల్వలు లేకపోవడంతో మురుగంతా రోడ్డుపై పారుతోంది.

–శ్రీనివాస్, కొల్కుంద

సమాధానం: మురుగు కాల్వల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే కాల్వలను నిర్మిస్తాం.

–కర్ణం రాములమ్మ, సర్పంచి కొల్కుంద

సమస్య: గ్రామంలోని వ్యవసాయ పొలాల్లో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. వెంటనే సరిచేయించాలి.

–నర్సిములు, అంరాదికుర్దు

సమాధానం: సంబంధిత లైన్‌మన్‌కు చెప్పి త్వరలోనే వేలాడుతున్న విద్యుత్తు తీగలను సరిచేయిస్తాం.

–రవికుమార్, విద్యుత్తు ఏఈ, మోమిన్‌పేట

ఘనంగా అయ్యప్ప పడిపూజ



పూజలో పాల్గొన్న భక్తులు

బంట్వారం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని తొర్మామిడి గ్రామంలోని వేంకటేశ్వర ఆలయంలో అయ్యప్ప మహాపడిపూజను ఘనంగా నిర్వహించారు. 18 మెట్లను పూలతో అలంకరించి స్వామి వారికి అభిషేకం, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తి పాటలతో భజనలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మొగులయ్య, సుధాకర్‌గౌడ్, శ్రీనివాస్ చారి, అశోక్, శ్రీనివాస్, శేఖర్, అనీల్, పురుషోత్తంగౌడ్, మహిపాల్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, రాఘవేందర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ధారూర్, న్యూస్‌టుడే: పది ఫలితాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా పర్యవేక్షణ అధికారులు సూచించారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని నాగారం, తరిగోపుల, కేరెల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెనకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. అనంతరం విద్యార్థుల రాత పుస్తకాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ బృందం సభ్యులు చంద్రప్ప, రవికుమార్, అశోక్, మండల విద్యాధికారి బాబుసింగ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పర్యవేక్షణ అధికారి

క్రీడలతో మానసిక ఉల్లాసం



గెలుపొందిన జట్టు

వికారాబాద్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక ఉల్లాసమని తెరాసవి రాష్ట్ర సమన్వయకర్త శుభప్రద్‌పటేల్ అన్నారు. పట్టణంలోని ఎస్‌ఏపీ క్రీడా మైదానంలో న్యాయవాదుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో రవి- మహిపాల్ జట్లు తలపడ్డాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని, అప్పుడే జీవితంలో ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తట్టుకునే శక్తి వస్తుందని వివరించారు. క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. వారంలో ఒక రోజు క్రీడలు ఆడడం ద్వారా మనస్సు ఉల్లాసంగా ఉంటుందన్నారు. అనంతరం గెలుపొందిన రవి జట్టుకు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాజశేఖర్, మాధవరెడ్డి, లక్ష్మణ్, వెంకట్ తదితరులు ఉన్నారు.

భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్నిక

మోమిన్‌పేట, న్యూస్‌టుడే: భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా విజయశ్రావణ్‌కుమార్‌ను ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్ తెలిపారు. తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న విజయశ్రావణ్‌కుమార్ సేవలను గుర్తించి రాష్ట్ర సంఘంలో స్థానం లభించిందని వివరించారు. భాషోపాధ్యాయ పదోన్నతులు కేవలం పండిత శిక్షణ చేసిన వారికే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నేడు గజ్వేల్‌లో నిర్వహించే ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అందరి సహకారంతో మండలాభివృద్ధి



పాలనాధికారికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీడీఓ

మోమిన్‌పేట, న్యూస్‌టుడే: మండలాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మోమిన్‌పేట ఎంపీడీఓ శైలజారెడ్డి పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా పాలనాధికారిగా బాధ్యతలు స్వీకరించిన సయ్యద్ ఒమర్ జలీల్‌ను ఎంపీడీఓ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మోమిన్‌పేట మండలాభివృద్ధికి పాలనాధికారి సూచనల మేరకు పని చేస్తామని ఆమె తెలిపారు. మండలాన్ని అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని వివరించారు. ఆమె వెంట మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వికారాబాద్

8న ప్రజావాణి

వికారాబాద్ టౌన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం వికారాబాద్‌లోని ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి సంయుక్త పాలనాధికారిణి సంధ్యారాణి తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా పాలనాధికారి సయ్యద్ ఒమర్ జలీల్ హాజరవుతారని, జిల్లా అధికారులు సకాలంలో రావాలని ఆమె సూచించారు.

ఎరుపెక్కిన పొలం.. దిగుబడిపై ప్రభావం

ఇబ్బందుల్లో రైతులు

న్యూస్‌టుడే, మోమిన్‌పేట: ఆరుగాలం శ్రమించి పండిస్తున్న పంటలను ఎర్రమట్టి దుమ్ము కప్పేస్తోంది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నవాబుపేట మండలం మీనేపల్లి గ్రామ శివారులో ఎర్ర మట్టి తవ్వకాల కోసం కొందరు అనుమతులు తీసుకున్నారు. దీంతో మట్టిని వందల సంఖ్యల లారీల్లో మోమిన్‌పేట మండలం ఎన్కతల గ్రామంలోని వ్యవసాయ పొలాలకు ఉన్న దారిలోంచి తరలిస్తున్నారు. దుమ్ము మొత్తం కంది, పత్తి పంటలపై పారుతోంది. పంటలు పూర్తిస్థాయిలో ఎదగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటను కోద్దామన్న మట్టే కప్పేస్తోందని వాపోయారు. పత్తిపంటపై దుమ్ము పడడంతో తెల్లగా ఉండాల్సిన పంట ఎర్రబారి పోతోందని, వ్యాపారులు కొనుగోలు చేయడం లేదన్నారు. పొలాలపై మట్టి పడుతోందని, ఇక్కడి నుంచి మట్టిని తరలించవద్దని పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పొలాల మధ్య నుంచి మట్టిని తరలించకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.


కంది పంటపై ఉన్న దుమ్మును చూపిస్తున్న మహిళా రైతు


మట్టిమయంగా మారిన రోడ్డు


పత్తి పంటపై ఇలా...

స్వచ్ఛభారత్‌లో యువత ముందుండాలి


తొగాపూర్ గ్రామంలో పనులు చేస్తున్న నాయకులు

కోస్గి: గ్రామాలను పరిశుభ్రతకు యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గందెవెంకటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్‌నర్సిములు పేర్కొన్నారు. మండల పరిధిలోని తొగాపూర్ గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన దారితో పాటు పలు కాలనీలలోని మురుగు కాలువలను శుభ్రం చేశారు. రోడ్లపై చెత్తను ఊడ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో మురుగు కాలువలు, రోడ్లు, తాగునీరు, విద్యుత్తు వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. అధికారులు గ్రామాలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, స్వచ్ఛభారత్ దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఇంటికీ రాయితీపై గ్యాస్ సిలిండర్‌ను ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకం కింద అందిస్తున్నారన్నారు. పేదల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ఫసల్ బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, ముద్ర వంటి పలు పథకాలు అమలు చేస్తున్నారని, ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, నిరంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమం కొనసాగించాలని గ్రామ సర్పంచి రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు కిరణ్‌కుమార్, గుండుమాల్ భాస్కర్, కుంద్రు విజయ్‌కుమార్, రమేష్, వెంకట్‌రెడ్డి, హన్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన


ఇందిరానగర్‌లో అవగాహన కల్పిస్తున్న నాయకులు

తాండూరు: తాండూరు పట్టణంలోని ఇందిరానగర్, హమాలీబస్తీలో భాజపా స్థానిక నాయకులు, కార్యకర్తలు కేంద్రప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా ప్రతిఇంటికీ శౌచాలయం ఉండాలని, ఇందుకు నిధులు మంజూరు చేస్తోందని వివరించారు. ప్రజలు నిధులను సద్వినియోగం చేసుకుని శౌచాలయాలను నిర్మించుకోవాలని సూచించారు. గత నాల్గేళ్లుగా పట్టణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బంటారం భద్రేశ్వర్, బాలరాజు, భాస్కర్, సంగమేశ్వర్, నాయకులు బీరప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి

తాండూరు పట్టణం: ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి. ఆర్. అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. తాండూరు ఆర్డీఓ వేణుమాధవరావును శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. జాతీయ పండగలైన జనవరి 26, ఆగస్టు 15న స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలతో పాటు అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని కోరారు. ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లోనూ ఈ నిబంధన అమలు చేయాలన్నారు. ఇందుకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, మాలమహానాడు పెద్దేముల్ అధ్యక్షులు రమాకాంత్, సీఐటీయూ తాండూరు డివిజన్ నాయకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్డీఓకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఎస్సీ విభాగం అధ్యక్షులుగా భాస్కర్


నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎం.రమేష్

తాండూరు, న్యూస్‌టుడే: తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులుగా జినగుర్తి గ్రామానికి చెందిన భాస్కర్ నియమితులయ్యారు. తాండూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎం. రమేష్ శనివారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ, ఎస్సీ విభాగాల అధ్యక్షులు ఉత్తమ్‌చంద్, సుధాకర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహులు, మాజీ కౌన్సిలరు వెంకట్‌రాములు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో రాణించడం అభినందనీయం

గుండుమాల్, కోస్గి, న్యూస్‌టుడే: రామానుజన్ గణిత ప్రతిభా పరీక్షలో జిల్లా స్థాయి ద్వితీయ బహుమతిని ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని స్వాతి సాధించడం అభినందనీయమని ప్రిన్సిపల్ బ్యూలా అన్నారు. ఈ మేరకు పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థినికి జ్ఞాపికను అందించి అభినందనలు తెలిపారు. విద్యార్థిని గత నెల 22న నారాయణపేటలో తెలంగాణ మ్యాథ్స్ ఫోరం నిర్వహించిన పోటీలో చక్కని ప్రతిభ చూపిందని ఆమె వివరించారు. అదేవిధంగా విద్యార్థినికి జిల్లా విద్యాధికారి సోమిరెడ్డి ప్రతిభా పత్రం, జ్ఞాపిక అందించారు. పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

నేడు ఓబీసీ జిల్లా కార్యవర్గ సమావేశం

వికారాబాద్ టౌన్, న్యూస్‌టుడే: వికారాబాద్ పట్టణంలోని గుప్తాగార్డెన్‌లో ఆదివారం భాజపా ఓబీసీ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బొప్పి సురేష్‌యాదవ్ తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి పార్టీ ఓబీసీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

రైతుకు నష్టం

మోమిన్‌పేట్ న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో వడ్ల మోనచారి అనే రైతుకు చెందిన ఎద్దు విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. గతేడాది పొలం పనుల కోసం రెండు ఎద్దులను కొనుగోలు చేశారు. శనివారం ఎద్దులను పొలం వద్ద కట్టేసి పనుల్లో నిమగ్నమవ్వగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఒక ఎద్దు మృతి చెందింది. తనను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

తెరాస నాయకుని పరామర్శించిన మంత్రి

తాండూరు, న్యూస్‌టుడే: తాండూరు మండలం మిట్టబాస్పల్లి గ్రామ కమిటీ తెరాస అధ్యక్షులు పట్లోళ్ల రాజేందర్‌రెడ్డి కుటుంబాన్ని శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి పరామర్శించారు. రాజేందర్‌రెడ్డి తండ్రి జనార్దన్‌రెడ్డి గుండెపోటుతో మృతి చెందిన నేపథ్యంలో మంత్రి రాజేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. తాండూరు మండల తెరాస అధ్యక్షులు గుర్రం రాందాసు, వడ్డె శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రాంలింగారెడ్డి, తాండూరు విపణి మాజీ డైరెక్టర్ మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగా సర్వసభ్య సమావేశం


మాట్లాడుతున్న ఎంపీపీ


పాల్గొన్న సభ్యులు, అధికారులు

నవాబ్‌పేట, న్యూస్‌టుడే: అధికారుల గైర్హాజరుతో సర్వసభ్య సమావేశం నామ మాత్రంగా సాగింది. అభివృద్ధి ఇతర అంశాలను చర్చించేందుకు అధికారులు గైర్హాజరు కావడంతో సభ్యులు మండిపడ్డారు. నవాబుపేట మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ పాండురంగారెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. కొన్ని నెలలుగా సర్వసభ్య సమావేశాల్లో ప్రధాన శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో వారిపై చర్యలు తీసుకోవాలంటూ సభ తీర్మానించినా.. ఎలాంటి చర్యలు తీసుకోలేదని సభ్యులు భీంరెడ్డి, జంగయ్య, ఇతరులు మండిపడ్డారు. మండలంలో కల్తీకల్లు విక్రయాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.. రోడ్డు సౌకర్యం ఉన్న గ్రామాలకు బస్సులు నడవడం లేదు.. ఇందుకు సంబంధించిన అధికారులు సభలో లేకపోవడంతో వాటిపై చర్చించిన ప్రయోజనం ఏముంటుందని సభ్యులు నిలదీశారు. చెరువుల పూడికతీత, అంగన్‌వాడీ కేంద్రాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి.. మూడు నెలలైనా ఉపాధి హామీల బిల్లులు రాకపోవడంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారంటూ సభ్యులు ఆగ్రహించారు. మండలంలో ఇన్‌ఛార్జి పాలన కొనసాగుతోందని, ఇలాగైతే అభివృద్ధి, ప్రజా సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని మండిపడ్డారు. సభకు హాజరైన అధికారులు వారి వారి శాఖల సమాచారాన్ని వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు పోలీస్ రాంరెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీడీఓ సత్తయ్య, తహసీల్దార్ అప్పలనాయుడు, వైస్‌ఎంపీపీ సుజాత, తదితరులు పాల్గొన్నారు.